తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
హైదరాబాద్
: fb.com/vaartha
12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102
పేజీలు: 10+4 వెల: 8.00
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

**అంతా రేవంత్తై..**
లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో విరామమెరుగక తిరిగిన సిఎం రేవంత్ రెడ్డి 3లో

# 6 గ్యారంటీలు విఫలం



## రూ.2లక్షల రుణమాఫీ ఎప్పుడో?
## బిఆర్ఎస్‌లా కాంగ్రెస్ అప్పులబాట
## పదేళ్లలో తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చాం
## మీడియాతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**హైదరాబాద్,మే 11 ప్రభాతవార్త:** తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం ఇప్పుడు అప్పుల పాలైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ అప్పులు చేసినట్లే కాంగ్రెస్ కూడా చేస్తోందని ఆరోపించారు. శనివవారంనాడు ఒక హోటల్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జూన్ 4 ఫలితాల్లో దక్షిణ భారతదేశంలో కర్నాటక, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలో ఎక్కువ సీట్లు గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. తెలంగాణలో తాము 10 స్థానాలకుపైగా సీట్లు గెలవబోతున్నామని, 13సీట్లలో పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉందన్నారు. ఓవైపు ఇండి కూటమీ, రెండవవైపు ఎన్‌డిఏ కూటమి, ఓవైపు 12 లక్షల కోట్లు అవినీతికి కూటమి, మరోవైపు 25పైసల అవినీతి కూడా లేని మోడి కూటమి అన్నారు. ఓవైపు 12లక్షల కోట్ల అవినీతికి కూటమి, మరోవైపు 25పైసల అవినీతి కూడా లేని కూటమి అన్నారు. అధికార అహంకారం తలకెక్కి ఇండికూటమి, 23 ఏళ్లుగా సెలువుల ఏకుండా దీపావళి కూడా సైనికుల మధ్య జరుపుకునే మోడి కూటమి అన్నారు. ఈ పదేళ్లలో మేం దేశ అత్యంత భద్రత ఆర్థిక వ్యవస్థ మౌలికవసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, స్టార్టప్ వంటి వాటిలో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. 20 సార్లు లాంచ్ చేసినా, రాహుల్ లాంచింగ్‌ను కాంగ్రెస్ విజయవంతంగా చేపట్టలేకపోతుందన్నారు. 21వ సారి కూడా అదే విఫలప్రయత్నం దిశగా వారు పనిచేస్తున్నారన్నారు. 2014లో తెలంగాణలో రెవెన్యూ సర్‌ప్లస్ ఉండిందన్నారు. కానీ ఈ పదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిదన్నారు. అవిభాజ్య ఏపిలో రూ.15వేల కోట్లు >>2




# అంతా గప్‌చుప్

## 14 రోజుల్లో 12 సభల్లో పాల్గొన్న మోడీ
## 27 రోజుల్లో సిఎం రేవంత్ 57 సభలు, కార్నర్ మీటింగ్‌లు
## బరిలో 50 మంది మహిళలు సహా 625 మంది అభ్యర్థులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే11:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకులన్నీ బంద్ అయి మూగపోయాయి. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే ప్రచారం ముగిసింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్,చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని,భూపాలపల్లి, ములుగు, భద్రాచలం,పినపాక, ఇల్లందు. ఆశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మైకులు మూగ >>2


శనివారం తాండూరు సభలో మాట్లాడుతున్న ప్రియాంక. చిత్రంలో సిఎం రేవంత్ తదితరులు

# రాజ్యాంగం మార్చాలని బిజెపి మరో కుట్ర

## దేవుడి పేరుతో ఓట్లు అడుక్కోవడం సిగ్గుచేటు
## తాండూరు సభలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ

**తాండూరు, మే11, ప్రభాతవార్త:** దేశంలో పదేళ్ల బిజెపి పాలన అంతా అవినీతిమయంగా ఉందని ఏఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజల సోత్తును కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేసిందని విమర్శించారు. శనివారం తాండూరు పట్టణంలోని విలియమూన్ మైదానంలో ఎమ్మెల్యేమనోహార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభను నిర్వహించారు. ఈ >>2

**ప్రజల మధ్య చిచ్చుకు బిజెపి యత్నం**
మత విద్వేషాలు రెచ్చగొడుతున్న పార్టీని తరిమికొట్టండి: సిఎం రేవంత్ 7లో

# 14 ఇచ్చారంటే పిఎం రేసులో ఉంటా

## బిజెపికి 200 సీట్లు దాటవు
## కాంగ్రెస్ తన కాళ్లను తానే విరగ్గొట్టుకుంటోంది: కెసిఆర్


శనివారం తెలంగాణభవన్‌లో మీడియాతో కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే11:** కేంద్ర రాజకీయాలపై బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను 14 సీట్లలో గెలిపిస్తే దేశంలో తెలంగాణ తడాఖా చూపిస్తానని అన్నారు. శనివారంనాడు తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాలపై... బిజెపి,కాంగ్రెస్ విధానాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ దేశాన్ని శాసించే స్థాయిలో ఉండాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలని రాష్ట్రప్రజలను కోరారు. భవిష్యత్తులో దేశాన్ని పాలించేది ప్రాంతీయ పార్టీల శక్తే,ద్రావిడ పార్టీలను మనం ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు. జాతీయ రాజకీయాల ప్రస్థానాన్ని తాను కొనసాగిస్తానని, ఎన్నికల తర్వాత కూటమి కోసం ప్రయత్నం చేస్తామని కెసిఆర్ చెప్పారు. జాతీయ పార్టీలు తమకు మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితిని తీసుకువస్తానన్నారు. మహారాష్ట్రలో పోటీ చేయాలని అక్కడి ప్రజలు తనను కోరుతున్నారని, ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో సన్‌ఫ్లవర్ గ్యాంగ్(అధికారం ఏ పార్టీదైతే ఆ పార్టీలో చేరేవారు) ఎక్కువైందని విమర్శించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన వారంతా స్వార్థం కోసం వెళుతున్నారని కెసిఆర్ విమర్శించారు. లక్ష మంది రేవంత్‌రెడ్డిలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీని ఏమీ చేయలేరన్నారు. ఇదే సమయంలో బిఆర్ఎస్ పేరును మళ్లీ టిఆర్ఎస్‌గా మారుస్తారా? అనే విషయంపై కెసిఆర్ క్లారిటీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ.. బిఆర్ఎస్‌గానే ఉంటుందన్నారు. అవకాశం వస్తే తానూ పిఎం రేసులో ఉంటానని కెసిఆర్ స్పష్టం చేశారు. తమ పార్లమెంటరీ పార్టీ నేతగా కెఆర్ సురేష్ రెడ్డిని నియమిస్తామన్నారు. గోబెల్స్ బతికి ఉంటే బిజెపిని చూసి చచ్చిపోతుండే అని కెసిఆర్ >>2

# అమల్లోకి 144 సెక్షన్



## 160 కేంద్ర బలగాలు, 72 వేల పోలీసులతో బందోబస్తు
## ఇప్పటి వరకు రూ.320 కోట్లు అక్రమ సొమ్ము స్వాధీనం
## ఎన్నికలకు సర్వం సిద్ధం: సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే11:** మే 13వ తేదీన అన్ని కంపెనీల వారు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలతని,నిబంధనలు పాటించని సంస్థలపై చర్యలు తీసుకుంటూమని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ హెచ్చరించారు. జూ1వ తేదీ సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిగ్ పోల్స్‌పై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలింగ్ దగ్గర పడినందున నిఘా మరింత >>2

దేశహితం కోసం ప్రధాని
నరేంద్ర మోదీ తపోదీక్ష
» 500 సంవత్సరాల భారతీయుల స్వప్నాన్ని అకుంఠిత దీక్షతో సాకారం చేసిన సాధకుడు
» దురాక్రమణదారులు దోచుకెళ్లిన మన వందలాది విగ్రహాలను తిరిగి స్వదేశానికి తీసుకొచ్చిన కృషీవలుడు
» భారతీయ ధర్మాన్ని, నాగరిక వారసత్వాన్ని పునరుద్ధరించేందుకు అద్భుతమైన చర్యలను తీసుకుంటున్న ధర్మ స్వరూపుడు
» మోక్ష భూమిగా ప్రసిద్ధి చెందిన క్షేత్రాన్ని భూతల స్వర్గంగా తీర్చిదిద్దిన తపోధనుడు
» సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని చాటి చెప్పే సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ, మానవాళి శ్రేయస్సుకై నడుం బిగించిన భరతమాత ముద్దుబిడ్డ
మరోసారి
మన మోదీ సర్కార్



కమలం గుర్తుకు ఓటేద్దాం – బిజెపిని గెలిపిద్దాం
మోదీజీని మరొక్కసారి గెలిపిద్దాం – విశ్వశక్తిగా భారతదేశాన్ని మారుద్దాం



శనివారం తాండూరు సభలో ప్రియాంక, సిఎం రేవంత్, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్

# రాజ్యాంగం మార్చాలని బిజెపి మరో కుట్ర

>> కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు ముఖ్య అథితులుగా హాజరయ్యారు. సందర్బంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. కేంద్రంలో గత పదేళ్ల బిజెపి పాలన అంతా అవినీతి మయంగా మారిందని విమర్శించారు. దేశ సంపదను కార్పోరేట్‌కు దోచిపెట్టిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్నే మార్చాలని మరో కుట్ర ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పతకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టిందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో పేదలను ఆదుకునే పథకాలు ఉండవన్నారు. రైతులకు, నిరుపేదలకు, మహిళల కోసం బిజెపి ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. ఉత్తరప్రదేశ్‌లో గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 ఉందని, అదే తెలంగాణ రాష్ట్రంలో రూ.500లకే సిలిండర్ ఇస్తున్నామని గుర్తు చేశారు. బిజెపి పాలనలో కార్పోరేట్ సంస్థలు కట్టాల్సిన పన్నులను తగ్గిస్తూ వస్తుందని.. అదే నిరుపేదలపై వేసే పన్ను నిరంతరం పెరుగుతుందని అన్నారు. పేద రైతులకు రూ.50వేలు, రూ.1లక్ష రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారికి రుణ మాఫీ చేసేందకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు. కానీ కార్పోరేట్ సంస్థలకు, బడా వ్యాపారులకు మాత్రం రూ.16లక్షల కోట్లు మాఫీ చేసిందని తెలిపారు. ప్రజల మద్య మతం చిచ్చు పెట్టి ఓట్లు వేయించకుంటారని అన్నారు. అదేవిదంగా రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మోదీ రాజ్యాంగాన్ని రాయలేదని, మన పూర్వీకులు ఎంతో కృషి చేసి భావితరాల కోసం రూపొందించారని తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి తీరుపై మండిపడ్డారు. మతాల ఆధారంగా ఎవరి నమ్మకాలు వారికి ఉంటాయని, దేవుడు గుడిలో ఉండాలని .. దేవునిపై ఉన్న భక్తి ప్రజల గుండెల్లో ఉండాలని తెలిపారు. దేవుళ్లని ప్రతి ఒక్కరు ఆరాధిస్తారని.. కానీ దేవుడి పేరు చెప్పుకుంటూ ఓట్లు అడుక్కోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిసిసి అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, చెవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిరంజిత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం రేసులో ఉంటా

>> వ్యాఖ్యానించారు,. బిజెపి మళ్లీ వస్తే పెట్రోల్,డీజిల్ ధర రూ.400లకు పెరుగుతుందన్నారు. దళితులు,గిరిజనులు మాటనే బిజెపి నోట రాదని తప్పుపట్టారు. మోడీ దుర్మార్గ ప్రధాన మంత్రి అని, మోడీవి అన్నీ జూటా మాటలు అని దుయ్యబట్టారు. మేక్ ఇన్ ఇండియా,డిజిటల్ ఇండియా అన్ని జూటా మాటలని విమర్శించారు. మోడీ మాటలు అన్ని వట్టి గ్యాస్... ట్రాష్ అన్నారు. మోడీ కాలంలో నిరుద్యోగం మాత్రం బాగా పెరిగిందని, విద్వేషపు చర్యలు తప్ప దేశానికి ఆయన చేసింది ఏమీ లేదన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి 200 సీట్లు దాటవని, అందుకే మోగీ చొక్కాలు,కమీజ్‌లు చింపుకుంటున్నారని విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ పరిస్థితి దిగజారిందని, ప్రాంతీయ పార్టీల కూటమి దేశాన్ని పాలించే స్థాయికి ఎదుగుతుందన్నారు. బిజెపికి తెలంగాణలో వన్ ఆర్ నన్ సీట్స్ వస్తాయని. సౌత్ ఇండియాలో బిజెపికి 10 సీట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలలో 9 స్థానాల్లో మూడో స్థానంలో ఉందన్నారు. తెలంగాణకు ఎండపెట్టి గోదావరి నీళ్లను ఎవరికో ఇస్తామని అంటున్నారని, ఈ కాంగ్రెస్ దద్దమ్మల పాలనలో నాగార్జునసాగర్ మీదకు మనం వెళ్లలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. 26 నుంచి 33 మంది ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోకి రావడానికి సిద్దంగా ఉన్నారని కెసిఆర్ చెప్పారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించబోతోందని, ఆ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ వస్తే, సరూర్‌నగర్ స్టేడియంలో అభాసుపాలయ్యారన్నారు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి జరిగిన సభకు కనీసం మూడు వేల మంది కూడా రాలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉన్న చొరవ ఇప్పుడు కనిపించడం లేదని, రాష్ట్రం దివాలా తీసిందనే వ్యాఖ్యలు ఏ ముఖ్యమంత్రి చేయరు. అది రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను దెబ్బతీస్తుందన్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పరిధిలోకి ఆదనంగా ఇంకొన్ని జబ్బులు చేర్చి, మేము అలాగే కొనసాగించాం,అందుకు కావాల్సిన నిధులను విడుదల చేశాం, అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అవకతవకలు ఉన్నాయని తెలిసినా ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని కొనసాగించామన్నారు. రాజశేఖర్‌రెడ్డి తెలంగాణ వ్యతిరేకి అయినా ఆయన ప్రారంభించిన పథకాలు మంచివి, అందుకే మేమూ వాటిని కొనసాగించాం. ఎప్పుడూ వాటిని రద్దు చేస్తామని చెప్పలేదు. అవి చక్కటి ఫలితాలు ఇచ్చాయన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన కాళ్లను తానే విరగొట్టుకుందని వ్యాఖ్యానించారు. ఇటీవల హైదరాబాద్‌లో వర్షం పడితే చాలా చోట్ల పది గంటలపైనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేదని అన్నారు. లండన్,న్యూయార్క్‌లో కరెంట్ పోయినా హైదరాబాద్‌లో పోదు అన్న పరిస్థితి తీసుకొచ్చా... కానీ ఇప్పుడు ఆ ఇమేజ్‌ను కాంగ్రెస్ పార్టీ డ్యామేజ్ చేస్తోందన్నారు. చాలా పంటలు ఎండిపోయాయి,మోటార్లు కాలిపోయాయి. పలువురు రైతులు కూడా చనిపోయారు. కాంగ్రెస్ పార్టీ అతి ప్రవర్తనే ఇందుకు కారణం, ఇప్పుడు చాలా పరిశ్రమలు తెలంగాణ నుంచి తరలిపోతున్నాయన్నారు. మిషన్ భగీరథ పనులు ఒక ఛాలెంజ్‌గా తీసుకుని చేశాం,నిరుపేద,గ్రామీణ ప్రజలకు రూపాయి కూడా తీసుకోకుండా కుళాయి కనెక్షన్ ఇచ్చాం. ఇప్పుడు బిందెలతో నీళ్లు పట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పుడు ఆగస్టు 15వ తేదీ అంటున్నారు. అది ఏ ఆగస్టు 15వ తేదీనో చెప్పడం లేదు. ఆ ప్రభుత్వం రావడం శాపమని రైతులు భావిస్తున్నారన్నారు. రైతు బంధు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. నేను మహత్తరమైన తప్పు చేసినట్లు నాపై 48 గంటల నిషేధం విధించారు. చేనేత కార్మికుల తరఫున మాట్లాడటం తప్పా? అని ప్రశ్నించారు. దళితబందు కింద మేము విడుదల చేసిన నిధులను కూడా కలెక్టర్లను బెదిరించి ఫ్రీజ్ చేశారు. కొన్నింటికి వెనక్కి రప్పించారు. కెసిఆర్ ఆనవాళ్లను చెరిపివేసే ప్రయత్నంలో భాగంగా ఇదంతా చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# అంతా గప్‌చుప్

>> పోయాయి. మిగిలిన 106 నియోజకవర్గాలలో సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది.రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నికకు ఏర్పాటు జరిగాయి. కాగా, నాలుగో విడతలో భాగంగా జరిగే పోలింగ్‌లో 17 లోక్‌సభ స్థానాల్లో 50 మంది మహిళలతో సహా 625 మంది మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. సికంద్రాబాద్ నుంచి అత్యధికంగా 45 మంది బరిలో ఉన్నారు. ఆ తర్వాత మెదక్ నుంచి 44 మంది.చేవెళ్ల నుంచి 43 మంది బరిలో ఉన్నారు. పెద్దపల్లి నుంచి 42,కరీంనగర్ నుంచి 28, నిజామాబాద్ నుంచి 29, మహబూబ్‌నగర్ నుంచి 31, నాగర్‌కర్నూల్ నుంచి 19, నల్లగొండ నుంచి 22, భువనగిరి నుంచి 39, వరంగల్ నుంచి 40,మహబూబాబాద్ నుంచి 23 మంది ఖమ్మం నుంచి 35 మంది, హైదరాబాద్ లోక్‌సభ సీటు నుంచి 30,మల్కాజ్‌గిరి నుంచి 22 మంది, జహీరాబాద్ నుంచి 19, ఆదిలాబాద్ నుంచి అతితక్కువగా 12 మంది బరిలో ఉనత్నారు. 17 లోక్‌సభ సీట్లలో ఆదిలాబాద్,మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాలు, కాగా,అన్ని స్థానాల్లో స్వంత్రులతో పాటు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం ఒక్క హైదరాదాద్‌లోనే పోటీలో ఉంది. ఈనెల 13న పోలింగ్ జరగనుండగా, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా మహామహులంతా తెలంగాణకు వచ్చి ఆయా పార్టీల తరఫున ప్రచారం చేశారు. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. సాయంత్రం ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొని ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. 14 రోజుల్లో మోడీ ఏకంగా 12 సభల్లో పాల్గొనడం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సును ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించుకున్నారు. కెసిఆర్ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మిడియా సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రచారాల సందర్భంగా వాడిన భాషలపై అటు కేసిఆర్‌కు,ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీ నోటీసులు ఇచ్చింది.

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేశారు. శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్,కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. సాయంత్రం 3.30 గంటలకు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్యటన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజెపి,బిఆర్ఎస్‌లకు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. మొత్తం 27 రోజుల్లో 57 సభలు,కార్నర్ మీటింగ్‌లు,రోడ్‌షోలలో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. మధ్యలో సమయం దొరికినప్పుడల్లా మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. రాష్ట్రంలో మొత్తం 3,32,32,318 ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 1,65,28,366, మహిళలు 1,67,01,192 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,760 మంది ఉన్నారు. మొత్తంగా ఓటర్లలో పరుషుల కన్నా మహిళలు 1,72,826 మంది ఎక్కువగా ఉన్నారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచార పర్వం ముగియడంతో ప్రధాన పార్టీలు పంపకాలను ప్రారంభించాయి. రాత్రికే ముహూర్తం ఫిక్స్ చేసుకుని నగదు,మద్యం పంపిణీ విస్తృతం చేయడం ప్రారంభించాయి.



శనివారం నాగర్‌కర్నూలు సభకు హాజరైన ప్రజలు. సభలో అభివాదం చేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్ షా

## వారం - వర్జ్యం

తేది : 12-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.2.04, ఆరుద్ర ఉ.10.26
వర్జ్యం రా.10.54-12.34
దు.సా.4.51-5.43
శుభసమయం ఉ.4.09-4.53,
మ.2.13-3.04
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానం అవసరం. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మిథునం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి వ్యాపారాలు లభిస్తాయి

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మకరం :**ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన వస్తులాభం పొందుతారు.

**కుంభం :** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 6 గ్యారంటీలు విఫలం

>> లభిస్తే, ఇవాళ ఒక్క తెలంగాణకే రూ.60వేల కోట్లు గ్రాంట్ ఇన్ ఏయిడ్ లభిస్తోందన్నారు. మౌలిక వసతులు, విమానప్రయాలు, జాతీయ రహదారుల కోసం, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు వచ్చిన నిధుల కంటే ఈ పదేళ్లలో రెట్టింపు నిధులు మోడి ఇచ్చారన్నారు. అవినీతి, అక్రమాలు, కుటుంబ రాజకీయాలతో తెలంగాణ రాజకీయాలు భ్రష్టుపట్టించారన్నారు. ఈ పరిస్థితి అర్థం చేసుకున్న ప్రజల ఈ సారి వీలైనన్న ఎకుకవ సీట్లలో బిజెపికి విజయాన్ని కట్టబెట్టనున్నారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరూ అధికారంలో ఉన్నా, నడిపేది మజ్లీస్ పార్టీయే అన్నారు. తెలంగాణలో నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ బిసిల హక్కులకు కాలరాయడమే అన్నారు. మేం రాగానే ముస్లిం రిజర్వేషన్ తొలగిస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలల అమలులో విపలమైందన్నారు. ఏడు లక్షల రుణమాఫీని సోనియాగాంధీ జన్మదినం రోజు చేస్తామన్నారు. సోనియా ఎన్నిక పుట్టినరోజు అనేది చెప్పలేదన్నారు. రైతులకు రూ.15వేల రైతు భరోసా అన్నారు. అది కూడా చేయలేదు. క్వింటాలుపై ధాన్యానికి రూ.500బోనస్ ఇస్తారు, ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పారు, అది కూడా ఇవ్వలేదన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోసం తెలంగాణ నుంచి వసూలు చేసి పంపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు, మణిశంకర్ అయ్యర్ కూటమి నాయకుడు షారూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు దేశసమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. మే దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మే రిజర్వేషన్లు తొలగిస్తామని దుష్ప్రచారం చేసిందన్నారు. నా వీడియోను తప్పుగా ఎడిటింగ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 370 రద్దు చేస్తామంటున్నారు. త్రిపుల్ తలాక్, పర్సనల్‌లాను వినియోగంలోకి తెస్తామంటున్నారు. ఇలాంటివి అవసరమా? అని ప్రజలే ప్రశ్నిస్తున్నారన్నారు. మేము 13కోట్ల మందికి టాయిలెట్లు ఇచ్చామన్నారు. రూ.14కోట్ల ఇండ్లకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను 11 నుంచి 5వ స్థానానికి తీసుకొచ్చామన్నారు. మూడో టర్మ్‌లో ఖచ్చితంగా 3వ ఆర్థి వ్యవస్థ నిలుస్తామన్నారు రామమందిరం ఇస్తామన్నారు. మహిళాలకు రిజర్వేషన్లు ఇస్తామన్నామని ఇచ్చామన్నారు. చెప్పిన చాలా విషయాలు చేశామన్నారు. 92 హామీలను అమలు చేసి ఎన్నికలకు వచ్చామన్నారు.

సర్జికల్ స్ట్రైక్ చేసిన మూడో దేశం భారతదేశం మాత్రమే అన్నారు. మా సరిహద్దుల విషయంలో మా దేశ అంతర్గంగా విషయంలో చొరబడేందుకు ఎవరు ప్రయత్నించినా చూస్తు ఊరుకోం, వారి భూభాగంలోకి చొచ్చిన మరి దాడిచేస్తామన్నారు. అరవింద్ కేజ్రీవాల్ నిర్దోషి అని కోర్టు తీర్పు ఇవ్వలేదు, ఎన్నికల కోసం ప్రచారం కోసమే సమయం ఇచ్చిందన్నారు. బెయిల్‌రావడమే క్లీన్ చీట్ అనుకుంటే అంతకంటే అమాయకత్వం ఇంకొకటి ఉండదన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు లేకుండా కేంద్రం కుట్ర చేస్తుందన్న రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. రాష్ట్రాన్ని వారు నడుపుతున్న తీరును చూసి ఎవరూ రాష్ట్రానికి రావడం లేదన్నారు. కావాలంటే ప్రధానమంత్రి కలిసి అడిగితే రాష్ట్రానికి రావడం లేదన్నారు. అనవసరం విమర్శలు సరికాదన్నారు. ప్రాంతీయ పార్టీలు తమ వాణిని చెప్పే అధికారం ఉందని, కెసిఆర్‌కు అధికారం ఉందన్నారు. అంతే తప్ప బిజెపితో పోల్చుకోవాలనుకోవడం హాస్యాస్పదం అన్నారు. ఎండోమెంట్ చట్టం తొలగింపు అంశం కోర్టు ముందుంది కోర్టు ఏం చెబితే ఆదే చేస్తాం అన్నారు. బిజెపి మూడింటి రెండోంతులు మెజారిటీ పదేళ్లుగా ఉంది, మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడు చేసేవాళ్లు మాకు ఆ ఉద్దేశం లేదన్నారు మేం ఆ మెజారిటీని ఆర్టికల్ 370ను రద్దు చేసేందుకు వాడాం అన్నారు. మతపరమైన రిజర్వేషన్లు సాధ్యం రాజ్యాంగం విరుద్దం అన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌లోకి అందరూ వస్తారన్నారు. దేశాన్ని ఉత్తర దక్షిణాలుగా భవజన చేస్తోందన్నారు. ఇప్పటికే దేశాన్ని, ఓసారి విడగొట్టారు, వారికి అంతకంటే ఇంకేవద్దు అన్నారు.

# అమల్లోకి 144 సెక్షన్

>> పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రచార సమయం ముగిసిన తర్వాత నియోజకవర్గాలలో ఇతరులు ఉండకూడదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని, పోలింగ్ కేంద్రాల వద్ద నలుగురికి మించి గుమి కూడి ఉండకూడదన్నారు. శనివారం ఎన్నికల సమాయత్తంపై ఆయన బిఆర్‌కెఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పోలింగ్‌కు ముందు 12,13 తేదీల్లో దినపత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలంటే అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎక్ట్రానిక్ మీడియా, వెబ్‌సైట్‌లలో రాజకీయ ప్రకటనలు ఇవ్వకూడదని సూచించారు. బందోబస్తు కోసం రాష్ట్రానికి 160 కేంద్ర బలగాలు వచ్చాయని, 60వేల మంది రాష్ట్ర పోలీసులు విధుల్లో ఉంటారని, పొరుగు రాష్ట్రాల నుంచి మరో 20వేల మంది పోలీసులు,వారితో పాటు యునిఫామ్‌డ్ ఉద్యోగులు మరో 4వేల మంది అందుబాటులో ఉంటారన్నారు. తెలంగాణకు వస్తారన్నారు. కేంద్ర బలగాలు కాకుండా 72వేల పోలీసులు బందోబస్తులో ఉంటారని ఆయన వివరించారు. పోలింగ్ కోసం 87వేలకు పైగా బ్యాలెట్ యూనిట్లు వినియోగిస్తున్నామని, దాదాపు 20వేల బ్యాలెట్ యూనిట్లు స్పేర్‌గా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.320 కోట్ల 84లక్షల సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దానికి సంబంధించి 8వేల6 వందల కేసులు,డ్రగ్స్ సరఫరాకు సంబంధించి 2 వందలకు పైగా కేసులు నమోదు చేసినట్లు వివరించారు. మే 13న జరిగే పోలింగ్ విధుల్లో దాదాపు లక్షా 96వేల మంది ఉద్యోగులో పాల్గొంటారని తెలిపారు. సెక్టార్ ఆఫీసర్లు,రూట్ ఆఫీసర్లు 3,522 మంది విధుల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 35,809 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సీలరీ పోలింగ్ స్టేషన్లు 453 సిద్దంగా ఉన్నాయని, అత్యల్పంగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కూడా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. 25 ఓటర్లు మాత్రమే ఉన్న ప్రాంతాల్లో 11 పోలింగ్ స్టేషన్లు, 50 మంది ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో 22 పోలింగ్ స్టేషన్లు, 100 ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో 54 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మైక్రో అబ్జర్వర్లు 12,909 మంది ఉన్నారని, మొత్తంగా పోల్ విధులు నిర్వహిస్తున్నవారు 2.94వేల మంది వివరించారు. సీ విజిల్,టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నారని,ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్రంలో 1.88 లక్షల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, 20,163 మంది హోం ఓటు వినియోగించుకున్నారని, హోమ్ వోటింగ్ దరఖాస్తు చేసుకున్న వారిలో 93శాతం మంది ఓట్లు వేశారని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 96శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందన్నారు. ఈసీఐవస్పెస్ ఇచ్చి ఓటరు నంబరుతో 1950 నంబర్‌కు మెసేజ్ పెడితే ఓటరు వివరాలు వస్తాయని, అందరూ ఓటు వివరాలు తెలుసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ కొత్త యాప్ ప్రవేశపెట్టిందన్నారు. అక్రమ నగదు, మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపాలని అధికారులను వికాస్‌రాజ్ ఆదేశించారు. 48 గంటల పాటు రేయింబవళ్లు అధికారులు నిఘా పెట్టాలని ఆదేశించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సైతం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులతో పాటు రాజకీయ నాయకులందరూ ఎన్నికల నిబంధనలను పోటించాలని వికాస్‌రాజ్ సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటెయ్యాలని వికాస్‌రాజ్ విజ్ఞప్తి చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే ప్రచారం ముగిసిందని ఆయన తెలిపారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్,చెన్నూర్,బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం,పినపాక,ఇల్లందు. ఆశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మైకులు ఆగిపోయాయి. మిగిలిన 106 నియోజకవర్గాలలో సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసిందని తెలిపారు. కాగా, 13న ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ ఉంటుందని, మిగతా లోక్‌సభ స్థానాల ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రని వెంట తీసుకుని తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు ఉదయం 5.30 గంటల వరక చేరుకోవాలని, మాక్ పోలింగ్ నిర్వహించి సర్వం సిద్దం చేసుకోవాలని ఆదేశించారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 319852
2nd Prize Rs.7000/- 03938
3rd Prize Rs.3500/-
10213 14013 22628 25658 54140
61924 69073 70321 80740 81771
4th Prize Rs.200/-
0295 0891 1403 2307 2574 5008 7770
8200 8211 9390
5th Prize Rs.100/-
1265 4479 6966 7372 7686 8044 8159
9365 9663 9705
6th Prize Rs.50/-
0220 1585 2673 4009 5941 7976 9473
0221 1595 2884 4041 6183 8092 9489
0293 1645 2946 4148 6380 8180 9490
0376 1672 3105 4296 6624 8419 9514
0385 1837 3270 4389 6793 8445 9522
0558 1934 3287 4579 6905 8476 9537
0597 1955 3290 4812 6976 8545 9652
0708 2018 3304 4943 7049 8819 9734
0714 2108 3340 5081 7106 8836 9750
0754 2215 3391 5152 7414 9022 9817
0921 2286 3451 5539 7423 9119
1115 2302 3517 5583 7451 9157
1159 2339 3647 5625 7476 9274
1168 2374 3709 5637 7850 9376
1328 2443 3778 5774 7895 9463

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 488499
2nd Prize Rs.7000/- 67849
3rd Prize Rs.3500/-
16985 20679 31941 33555 41877
43554 59507 61072 65580 76778
4th Prize Rs.200/-
1034 1091 1475 4339 4752 6350 6759
7706 8911 9074
5th Prize Rs.100/-
0456 1671 3443 3714 5957 6993 8152
8268 9318 9659
6th Prize Rs.50/-
0076 2557 4327 5722 6478 7646 8889
0110 2578 4390 5735 6524 7685 9066
0272 2642 4503 5874 6609 7761 9178
0532 2808 4546 5891 6663 7793 9280
0869 2827 4560 5894 6769 7873 9295
1065 2991 4704 5946 6795 7905 9502
1102 3020 4826 6022 6819 8040 9526
1243 3655 5031 6114 6822 8059 9640
1262 3657 5238 6122 6824 8062 9765
1682 3797 5296 6154 6837 8135 9901
1741 3804 5357 6179 6870 8142
2029 3840 5430 6188 6923 8421
2108 4017 5524 6197 7202 8522
2361 4207 5545 6254 7248 8627
2436 4280 5583 6373 7457 8729

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 169593
2nd Prize Rs.7000/- 62452
3rd Prize Rs.3500/-
07129 16310 27975 38436 49412
55776 73008 83044 95492 96971
4th Prize Rs.200/-
0938 1923 1969 2693 2748 5091 5125
5874 6726 7286
5th Prize Rs.100/-
0071 1482 2494 4917 4930 5334 5442
6288 7904 9003
6th Prize Rs.50/-
0013 1842 3075 5030 6306 7866 9013
0112 2380 3131 5239 6493 7977 9025
0181 2574 3282 5243 6556 8063 9218
0226 2644 3359 5389 6610 8173 9311
0504 2690 3365 5401 6846 8236 9479
0800 2697 3455 5580 6967 8269 9481
1009 2708 3501 5913 7031 8341 9569
1016 2724 3903 5918 7163 8468 9656
1044 2753 4035 5960 7384 8552 9731
1362 2766 4048 5973 7493 8628 9778
1437 2848 4157 6019 7534 8740
1481 2898 4603 6144 7569 8785
1606 2943 4687 6206 7631 8813
1633 2951 4929 6238 7636 8819
1657 3054 4961 6262 7726 9006

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 972518
2nd Prize Rs.7000/- 93094
3rd Prize Rs.3500/-
48402 49640 52284 55971 63247
64670 72116 83232 85667 90186
4th Prize Rs.200/-
0463 1358 2367 4034 4631 6225 7621
7841 8479 8572
5th Prize Rs.100/-
0532 0836 1654 2103 2401 3677 5260
6721 6919 8279
6th Prize Rs.50/-
0016 1526 3041 4734 6201 7187 9258
0029 1653 3155 4740 6236 7508 9333
0290 1656 3249 4747 6327 7633 9366
0311 1702 3519 4775 6355 8059 9370
0439 1723 3652 4814 6487 8114 9440
0661 1796 3806 4912 6529 8165 9441
0833 1805 3862 5060 6547 8344 9529
0834 2080 3867 5061 6715 8412 9801
0860 2287 3879 5145 6824 8481 9917
1127 2467 4005 5228 6933 8793 9926
1256 2583 4008 5281 6971 8865
1298 2597 4020 5904 7074 8914
1365 2804 4151 5972 7079 9000
1404 2815 4302 5974 7080 9012
1475 2889 4628 6141 7130 9180

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 541627
2nd Prize Rs.7000/- 27971
3rd Prize Rs.3500/-
05513 33714 36641 38358 44842
45987 55357 59240 95816 99334
4th Prize Rs.200/-
1196 1230 1298 2852 3162 3481 4668
7309 7614 8803
5th Prize Rs.100/-
2985 5655 6148 7771 8387 8909 9232
9448 9733 9916
6th Prize Rs.50/-
0388 1985 3113 4028 5339 7223 9119
0564 1989 3321 4116 5364 7226 9161
0575 2130 3337 4435 5485 7316 9253
0601 2248 3380 4446 5623 7735 9338
0744 2267 3390 4495 5873 7972 9570
0775 2411 3400 4592 5947 8129 9586
1034 2432 3429 4646 6038 8189 9616
1217 2482 3464 4651 6058 8210 9691
1329 2657 3474 4671 6301 8214 9749
1356 2691 3609 4745 6529 8241 9775
1392 2725 3865 4867 6576 8381
1590 2736 3907 4877 6659 8820
1608 2858 3976 4890 6680 8938
1615 3012 4016 4956 6893 9002
1798 3087 4025 5126 6957 9073

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 768296
2nd Prize Rs.7000/- 27037
3rd Prize Rs.3500/-
10049 22311 23160 23764 36716
36808 38790 39804 41545 60234
4th Prize Rs.200/-
0752 3532 4945 5300 5357 6193 7155
8223 9255 9691
5th Prize Rs.100/-
0692 1047 1145 2302 4516 4672 6564
7680 8594 9795
6th Prize Rs.50/-
0156 2133 3211 4513 6241 7243 9025
0360 2157 3260 4604 6297 7284 9173
0447 2194 3332 4678 6306 7796 9238
0842 2255 3336 4733 6339 7806 9282
0862 2326 3434 4890 6644 8049 9305
0874 2332 3454 5063 6672 8095 9519
0981 2412 3481 5544 6732 8099 9635
0987 2484 3518 5579 6768 8144 9859
1160 2496 3535 5665 6788 8492 9922
1174 2600 3697 5708 6813 8506 9934
1470 2873 3872 5727 6829 8519
1486 2889 4035 5739 6853 8532
1490 2935 4307 5797 6891 8562
1726 2945 4344 5883 7168 8668
1979 3037 4427 5943 7198 8687

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 131741
2nd Prize Rs.7000/- 12114
3rd Prize Rs.3500/-
32361 37320 37703 42915 62042
65319 78226 89510 95285 97928
4th Prize Rs.200/-
0119 3203 3587 3836 4908 7207 8735
8770 9045 9141
5th Prize Rs.100/-
0267 1691 3500 5266 5296 5385 6996
7381 8174 8531
6th Prize Rs.50/-
0046 1806 3163 4643 6357 7467 8955
0200 1828 3228 4685 6367 7475 9048
0208 2047 3252 4689 6388 7784 9102
0225 2143 3363 4749 6426 7964 9317
0659 2324 3395 4899 6533 8005 9381
0758 2538 3420 4914 6590 8069 9504
0911 2567 3909 5246 6615 8121 9512
1044 2586 3913 5404 6806 8167 9749
1073 2591 3933 5498 6925 8230 9828
1086 2624 3983 5539 6929 8346 9871
1106 2741 4130 5714 6967 8417
1188 2888 4150 5968 6990 8478
1323 2948 4417 6106 7156 8526
1474 3012 4512 6222 7263 8827
1780 3087 4530 6347 7418 8950

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 843994
2nd Prize Rs.7000/- 87086
3rd Prize Rs.3500/-
00403 11367 16327 20322 30961
55522 56867 60380 61784 97303
4th Prize Rs.200/-
0909 3009 4156 5072 5117 5217 7282
7347 8757 9338
5th Prize Rs.100/-
0394 0519 0865 1090 2680 2983 4942
7179 7295 8605
6th Prize Rs.50/-
0051 1380 2996 4336 5651 7365 8959
0175 1430 3049 4431 5694 7386 9017
0205 1534 3068 4571 5997 7610 9058
0245 1557 3130 4626 6152 7706 9088
0442 1680 3135 4843 6196 7724 9189
0535 2026 3138 5059 6290 7830 9197
0550 2136 3208 5076 6361 7904 9319
0553 2174 3216 5237 6378 8025 9559
0608 2237 3306 5240 6549 8094 9805
0822 2350 3322 5281 6807 8114 9907
0830 2420 3441 5399 6953 8179
0943 2699 3809 5449 7169 8379
0991 2810 4065 5461 7265 8454
1017 2859 4110 5485 7294 8609
1168 2919 4164 5554 7338 8946

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 223435
2nd Prize Rs.7000/- 49835
3rd Prize Rs.3500/-
02373 07058 11710 13500 21742
28393 32065 47557 64368 95430
4th Prize Rs.200/-
1252 1804 2495 2745 3088 5529 5797
6375 7860 9238
5th Prize Rs.100/-
0128 2490 4842 5134 7345 7748 8178
8195 8841 9315
6th Prize Rs.50/-
0205 1775 2942 4210 5676 7785 9130
0375 1821 3052 4223 6187 7818 9175
0391 1840 3268 4247 6390 8052 9369
0470 1951 3290 4331 6490 8135 9414
0519 2055 3383 4357 6711 8223 9429
0583 2162 3411 4388 6816 8318 9501
0589 2193 3512 4404 6846 8332 9652
0644 2255 3670 4737 6974 8473 9725
0902 2438 3791 4862 7104 8478 9751
1098 2497 3892 5146 7215 8618 9805
1260 2762 3958 5299 7316 8660
1294 2778 4011 5320 7434 8862
1485 2782 4085 5404 7524 8880
1609 2800 4115 5452 7570 8885
1677 2843 4165 5520 7642 9007

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 658826
2nd Prize Rs.7000/- 89338
3rd Prize Rs.3500/-
25589 26428 50402 56505 71965
72654 84760 85483 86974 89604
4th Prize Rs.200/-
0232 1187 1291 1514 3717 3996 4095
6927 7432 8670
5th Prize Rs.100/-
0870 1306 3503 5114 5581 6198 7299
7333 7888 9912
6th Prize Rs.50/-
0105 1822 2747 4494 6139 8315 9362
0157 1876 2845 4803 6164 8341 9370
0249 1948 2983 4931 6205 8437 9465
0274 1952 3091 4949 6539 8631 9481
0410 1996 3137 4969 6657 8678 9485
0442 2113 3207 5004 6882 8727 9504
0691 2161 3334 5084 6949 8819 9649
0738 2331 3365 5403 7205 8843 9658
0770 2363 3702 5429 7598 8965 9705
0952 2378 3748 5459 7616 9029 9876
1406 2416 3769 5642 7736 9071
1553 2434 3771 5803 8042 9143
1561 2599 4371 5828 8161 9163
1629 2741 4383 5931 8243 9176
1761 2746 4489 6097 8250 9301

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 436571
2nd Prize Rs.7000/- 23467
3rd Prize Rs.3500/-
16371 27687 32989 43468 53219
56755 62346 74559 84612 96703
4th Prize Rs.200/-
0608 1632 2952 2961 4726 5789 6490
6804 8028 8581
5th Prize Rs.100/-
2182 2187 3916 4404 5847 7004 7841
8280 8659 9290
6th Prize Rs.50/-
0045 1451 3140 4432 5554 7195 8389
0098 1498 3182 4538 5658 7272 8548
0108 1514 3233 4568 5731 7288 8930
0287 1635 3241 4580 5909 7408 9115
0298 1647 3481 4601 5943 7452 9251
0389 1716 3727 4784 6032 7506 9410
0414 1794 3756 4858 6040 7553 9432
0415 2053 3856 5065 6114 7629 9471
0692 2100 3884 5086 6115 7632 9527
0920 2257 3903 5146 6130 7909 9994
1018 2512 3929 5215 6148 7981
1065 2533 3948 5222 6213 7992
1111 2575 4146 5326 6308 8059
1160 2906 4221 5332 6317 8204
1227 2915 4393 5510 6335 8354

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 681468
2nd Prize Rs.7000/- 98236
3rd Prize Rs.3500/-
13994 25812 35831 49762 51254
58873 67945 72378 87439 93605
4th Prize Rs.200/-
0637 1103 1981 3650 3941 4332 5821
7375 8350 8770
5th Prize Rs.100/-
1366 3083 3201 4378 5207 6269 7186
7602 8079 8774
6th Prize Rs.50/-
0046 1170 2872 4412 6447 7519 9132
0235 1238 2876 4589 6503 7549 9244
0255 1270 3191 4730 6514 7552 9436
0391 1382 3204 4748 6592 7566 9544
0456 1481 3281 4824 6782 7572 9550
0694 1524 3422 4956 6798 7679 9574
0822 1598 3453 4990 6914 7870 9623
0824 1755 3508 5027 7020 8064 9650
0871 1840 3728 5051 7034 8095 9768
0989 2294 3772 5080 7115 8198 9822
1024 2374 3789 5222 7117 8268
1102 2451 3844 5366 7305 8269
1135 2505 3870 5673 7416 8354
1139 2718 4215 6008 7452 8406
1162 2819 4246 6214 7501 8475



# 4వ విడత ప్రచారం సమాప్తం

## బరిలో పలువురు ప్రముఖులు

## యుపి కన్నౌజ్‌లో మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్

## బెంగాల్‌లో శతృఘ్నసిన్హా, అధిర్‌రంజన్, మహువామొయిత్రా

**న్యూఢిల్లీ, మే 11:** నాలుగో విడత సార్వత్రిక ఎన్నికలకు ప్రచారం గడువు ముగిసింది. పార్టీల మైకులు మూగబోయాయి. నేతలప్రసంగాలు,సవాళ్లు అన్నీ కూడా సద్దుమణిగాయి. మొత్తం 96 స్థానాలకు సోమవారం పోలింగ్ జరగబోతోంది. గత ఎ న్నికల్లో బిజెపి వాటిలో 42 స్థానాలు గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ 22స్థానాలు, బిఆర్‌ఎస్ తొమ్మిది కాంగ్రెస్ ఆరు, టిఎంసి నాలుగు, టిడిపి మూడు, బిజెడి, మజ్లిస్ శివసేన పార్టీలు రెండేసి చొప్పున గెలిచాయి. అలాగేఎన్సీపీ, ఎల్జేపీ, జెడియు, ఎన్‌సి పార్టీలు చెరొకస్థానం గత ఎన్నికల్లో గెలిచాయి. నాలుగోదశలోకి ప్రవేశించిన తర్వాత ఇపుడు ఇండీకూటమికి ఎన్నికల సంఘానికి వివాదాలుచెలరేగాయి. పోలింగ్‌ముగిసిన తర్వాత గణాంకాలు విడుదలచేయడంలో విపరీతజాప్యంపై ఇండీకూటమి నేతలు విమర్శలతో విరుచుకుపడ్డారు. ఆరోపణలుప్రత్యారోపణలు పక్కనపెడితే 18వ లోక్‌సభకు మొత్తం 96స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. తొమ్మిది రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలపరిధిలో ఈఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలతోపాటు 175 అసెంబ్లీస్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో 17, ఉత్తరప్రదేశ్‌లో 13, మహారాష్ట్రలో 11, పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది, మధ్యప్రదేశ్‌లో ఎనిమిది, బీహార్‌లో ఐదు, జార్ఖండ్, ఒడిశాల్లో నాలుగుచొప్పున జమ్ముకాశ్మీర్‌లో ఒకస్థానానికి ఎన్నికలు జరుగుతాయి. నాలుగో విడత పోటీలో యుపిలోని కన్నౌజ్‌నుంచి అఖిలేష్‌యాదవ్, బెంగాల్‌లోని కృష్ణనగర్‌నుంచి సిట్టింగ్ ఎంపి మహువా మోయిత్రా, కాంగ్రెస్‌నేత అధిర్‌రంజన్‌చౌదరి, క్రికెటర్ యూసుఫ్‌పఠాన్‌లు బెర్హంపూర్‌లో పోటీపడుతున్నారు. బీహార్‌లోని బెగూ సరాయినుంచి గిరిరాజ్‌సింగ్ పోటీలో ఉన్నారు. ఎపి సీఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి, పిసిసి చీఫ్ వైఎస్‌షర్మిలలు 13వ తేదీ ఎన్నికల బరిలో ఉన్నారు. కేంద్ర మంత్రి జార్ఖండ్ మాజీ సీఎం అర్జున్‌ముండా కుంతినుంచి పోటీలో ఉంటే నటుడు శతృఘ్నసిన్హా బెంగాల్‌లోని అసంసోల్‌నుంచి పోటీలోఉన్నారు. అలాగే తెలంగాణలోని హైదరాబాద్‌నుంచి తొలిసారిగా మాధవీలత పోటీచేస్తున్నారు. కరీంనగర్‌నుంచి బండిసంజయ్‌కుమార్ వంటిప్రముఖులు బరిలో నిలిచారు. మూడో విడతలో 64.4శాతం పోలింగ్ నమోదయింది.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

## లొంగుబాటలో ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు?

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వుండి అమెరికాలో తలదాచుకున్న ఎస్‌ఐబి మాజీ బాస్ ప్రభాకర్‌రావు, మీడియా అధినేత శ్రవణ్‌రావు పోలీసులకు లొంగిపోయేందుకు నిర్ణయించు కున్నట్లు తెలిసింది. దీనిపై వారిద్దరు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మం డల పోలీసులకు సమాచారం అందించారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడు (ఎ1)గా వుండగా శ్రవణ్ రావు ఎ6 నిందితుడుగా వుండడం తెలిసిందే. ఈ కేసులో వీరిద్దరిని ఆలస్యంగా గత ఏప్రిల్ 29న నిందితుల జాబితాలో చేర్చిన పోలీసులు మొదట లుకవుట్ నోటీసు జారీచేసి వారిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టు నుంచి శుక్రవారం అరెస్టు వారెంట్ పొందడం తెలిసిందే. నిబంధనల మేరకు విదేశాల్లో వుండే నేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు పోలీసులు మొదట ఎల్‌ఓసి జారీ చేసి దీనిపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, వారిచేత నేరగాళ్లపై ఒత్తిడి తెస్తుంటారు. గతంలో భారత్‌లో నేరాలు చేసి విదేశాల్లో తలదాచుకున్న అనేక మంది నేరగా ళ్ల విషయంలో పోలీసులు ఇదే అస్త్రాన్ని ప్రయోగించి విజయం సాధించడంతో ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావుల విషయంలో ఇదే ఎత్తుగడను ఎంచుకున్నా రెండు నెలలు కావస్తున్నా పెద్దగా ప్రయోజనం కలగలేదు. పోలీసులు తప్పనిసరిగా చివరి అస్త్రం కింద ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టులో మొదట మెమో దాఖలు చేశారు. ఇందులో ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరిద్దరిని నిందితులుగా చేర్చిన విషయాన్ని, అమెరికాలో వున్న వీరిని విచారించాల్సిన అవసరాన్ని



తెలిపారు. దీని తరువాత రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా అరెస్టు వారెంట్ జారీ చేయా లని మరో మెమో దాఖలు చేశారు. దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌లు హైదరాబాద్‌లోని తమ న్యాయవాదుల ద్వారా అరెస్టు వారెంట్‌ను ఆపాలని నాంపల్లి కోర్టులో ఆగమేఘాల మీద పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు వీరిని భారత్‌కు రప్పిందచేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు కోర్టుకు వివరించడంతో ఇద్దరి అరెస్టుకు వారెంట్ పొందడంలో సఫలమయ్యారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఇంటర్‌పోల్ పరిధిలోని 196 దేశాల విమా నాశ్రయాలలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఎక్కడ దిగినా వెంటనే అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని నేరుగా భారత్‌కు తరలిస్తారు. ఇదే లుకవుట్ నోటీసు విషయంలో భారత్‌లోని విమానాశ్రయాలలో మాత్రమే అరెస్టు చేస్తారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు విచారణాధికారుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అవమానకరరీతిలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన తరువాత, విమానాశ్రయాలలో పోలీసుల చేత అరెస్టవడం కంటే తా మే ముందుగా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఉత్తమంగా వారు భావిస్తున్నట్లు సమాచారం.

# న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లు

## బార్ అసోసియేషన్ ప్రతినిధులకు సిఎం రేవంత్‌రెడ్డి హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలోని న్యాయవాదుల ఆరోగ్య భీమాకు త్వరలోనే రూ.100 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తనను కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులకు సిఎం మాట ఇచ్చారు. తమకు ఆరోగ్య భీమా పథకానికి అవసరమైన నిధులు కేటాయించాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు సిఎంకు విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన సహకారం అందించాలని కోరారు. గతంతో పోలిస్తే న్యాయవాదుల సంఖ్య పెరిగిందని,అందుకు తగినట్లుగా న్యాయవాదుల సంక్షేమ సంఘానికి తగినంత ఆర్థిక సాయం అందించాలని విన్నవించారు. న్యాయవాదుల వృత్తి పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని న్యాయవాదుల ఆరోగ్య భీమాకు తగినన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే సంక్షేమ సంఘానికి రూ.100 కోట్లు విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ సహకారం సోదర న్యాయవాదులందరికీ మేలు చేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

# లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోనూ అంతా రేవంత్తై..

## 42 రోజుల్లో ప్రతి నియోజకవర్గాన్ని నాలుగుసార్లు పర్యటించిన పిసిసి అధ్యక్షుడు

## మిషన్ 14 దిశగా కాంగ్రెస్ అడుగులు.. జనజాతరతో సిఎం ప్రచార హోరు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తుక్కుగూడలో జనజాతరతో ప్రచారఘంటారావం మ్రోగించిన తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి, తాండూరు బహిరంసభ వరకు అంతా రేవంత్తై ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఏప్రిల్ 6న తుక్కుగూడలో జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టోను తెలుగులో ఆవిష్కరించిన నాటి నుంచి కాలికి బలపం కట్టుకొని ఎర్రటి ఎండలో రేవంత్‌రెడ్డి 42 రోజులు చమటోడ్చినాడు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంను ఈ నెలన్నరరోజుల్లో సగటున 4 నాలుగుసార్లు సందర్శించి అభ్యర్థుల,కార్యకర్తల మానసిక స్థైర్యంను పెంచడంతోపాటు బూత్‌లెవర్ కార్యకర్తకూడా గెలుధీమాతో ఉండే విధంగా ప్రోత్సా హాన్ని అందించాడు. 57చోట్ల బహిరంగసభ,రోడ్‌షోనో, నామిషన్‌దాఖలు వంటి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ శ్రేణులను ఎన్నిక సమరానికి సమాయత్తపరిచాడు. రేవంత్ మాటల్లో చెప్పాలంటే ఐపిఎస్ ఐపిఎస్సే కానిస్టేబుల్ కానిస్టేబులే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ అధికారి ఎంతైనా కన్‌ఫర్డ్ అధికారుల కంటే చురుకుగా వేగంగాఉంటారని రేవంత్ మరోమారు లోక్‌సభ ఎన్నికలల్లో రుజువుచేశారు. కాంగ్రెస్‌లో అనేకమంది మహామహులు అసెంబ్లీ ఎన్నికల్లో వారి నియోజకవర్గాలు దాటి బయటికి రాలేదు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా వారు వారి



నియోజకవర్గాలను దాటి బయటపాదం మోపలేదు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే కాదు పొరుగు రాష్ట్రాంలో కూడా జన ఆకర్షణ నేతగా సంతరించారు. కాంగ్రెస్ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లలో గెలిపించి తెలంగాణలో పటిష్టమైన పునాది ఏర్పాటు చేసుకొని తిరుగులేని నాయకుడిగా జాతీయస్థాయిలో ఎదిగేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు.ఏప్రిల్ 6న తుక్కుగూడలో పదిలక్షలమందితో జనజాతరసభ పేరుతో లోక్‌సభల ఎన్నికల శంఖారావం మ్రోగించారు.కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్‌గాంధీ తెలుగులో మేనిఫెస్టోను విడుదలచేసి సభవేదికపై నుంచి కేంద్రంలో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధికల్పన లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. రాహుల్‌గాంధీ ఫోన్‌ట్యాపింగ్, ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో ప్రజలను ఆకట్టుకొనేలా ప్రసంగించారు.జనజాతర నుంచి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ దానిని అనుబంధ సంస్థలను ఎన్నికల సమరం కోసం కార్యోన్ముఖుల్ని చేస్తూ వస్తున్నారు. మరోవైపు బిఆర్‌ఎస్ పార్టీనిని మరింత బలహీన పరుస్తూ ఆపార్టీ నుంచి వలస వచ్చిన ఎమ్మెల్యేలకు ఎంపిలకు, ఎమ్మెల్యేల సంతానంకు ఎంపి టికెట్లు కేటాయించి మానసిక యుద్ధంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెరలేపి ఎన్నికల క్షేత్రంలో తనదే పై చేయిగా ఇప్పటివరకు రాజకీయ క్రీడను కొనసాగిస్తూ ఉన్నారు. కాంగ్రెస్ మిషన్ 14తో లోక్‌సభ ఎన్నికల్లో పనిచేస్తున్నది.టి పిసిసి అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపి అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియలో పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తల్లో సమరోత్సా హం నింపినారు. తెలంగాణలో ఇక బిజెపి ప్రభంజనం వీస్తుందని భావిస్తున్న తరుణంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ మార్పుతో ఒక్కసారిగా కాంగ్రెస్ దశ తిరిగింది.

**గెలుపు గుర్రాలకు లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక**

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరిగింది. తెలంగాణ నుంచి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ పోటీ చేయాలని ఒత్తిడి పెంచారు. సోనియాగాంధీ మెదక్ నుంచిపోటీ చేయాలని టిపిసిసి కార్యవర్గం తీర్మాణం చేసి ఏఐసిసికి పంపినారు. చివరి వరకు ఖమ్మం,కరీంనగర్ సీట్లు అగ్రనేతల కోసం అభ్యర్థుల పేర్లు ప్రకటించకుండా నిలిపెట్టారు. ఖమ్మంలో డిప్యూటీ సింఎ సతీమణి నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు యుగేందర్ పోటీపడ్డారు. చివరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు రఘురాం రెడ్డికి టికెట్ లభించింది. బిఆర్‌ఎస్,బిజెపి పార్టీలలో ఉన్న అసంతృప్తులను కాంగ్రెస్ గొడుగు కిందికి తీసుకొచ్చి సంస్థాగతంగా ఎన్నికల ముందు మరింత పటిష్టమైన పునాది ఏర్పాటు చేశారు. బిఆర్‌ఎస్ నాయకులను పెద్దఎత్తున ఆకర్షించి వారికి లోక్‌సభ అభ్యర్థులుగా టికెట్లు ఇచ్చి బరిలో నిలిపి రేవంత్‌రెడ్డి తన రాజకీయ చతురతను ప్రదర్శించారు.

చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి,పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి సునీత మహేందర్‌రెడ్డికి, సికిందరాబాద్ దానం నాగేందర్‌కు, వరంగల్ కడియం కావ్యవకు టికెట్లు ఇచ్చి మిషన్ 14లక్ష్యం సాధించే దిశగా టిపిసిసి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయోగాలు చేశారు.

## 90 వేల మంది పోలీసులతో పహారా

## డిజిపి కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ : డిజిపి రవిగుప్తా

# పార్లమెంట్ ఎన్నికలకు భారీ భద్రత

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చేబట్టినట్లు డిజిపి రవి గుప్తా వెల్లడిం చారు. రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల పోలీసు సిబ్బంది కలిపి మొత్తం 90 వేల మందితో ఎన్నికలు సాఫీగా సాగేలా ఏర్పాట్లు చేసినట్లు శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిజిపి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా సాగేందుకు పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చే యడం జరిగిందని, కీలక ప్రాంతాలలో సాయుధ బలగాలతో పాటు కేంద్ర బలగాలను మొహరించామని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్ర సివిల్ పోలీసు బలగాలు 73,414 మంది, టిఎస్‌ఎస్‌పి బెటాలియన్ల సిబ్బంది, 164 కంపెనీల పారా మిలటరీ బలగాలు, తమిళనాడుకు చెందిన మూడు ప్రత్యేక సాయుధ బలగం కంపెనీల సిబ్బంది, ఇతర రాష్ట్రాలకు చెందిన ఏడు వేల మంది హోంగార్డులు, రాష్ట్రంలోని సాటి విభాగాలకు చెందిన 2088 మంది సిబ్బంది ఎన్నికల బందోబస్తు కోసం రంగంలో దించినట్లు డిజిపి తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మాడ్యుల్ ప్రకారం రాష్ట్రంలో చెక్‌పోస్టులు, తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటి వద్ద 482 ఫిక్స్‌డ్ స్టాటిక్ బృందాలు, 462 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు పనిచేస్తున్నాయని రవి గుప్తా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు 89 పనిచే స్తుండగా 173 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం పంపిణీని అడ్డుకునేందుకు అన్ని జిల్లాలలో గ స్తీ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గత మార్చి నెల 16వ తేదీన ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా 186.14 కోట్ల రూపా యల విలువైన నగదుతో పాటు మద్యం, మాదకద్రవ్యాలను, ఇతర వస్తువులను జప్తు చేశామని డిజిపి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత అబ్కారీ చట్టం, మాదకద్రవ్యాల చట్టం, ఐపిసి, ప్రజాప్రతినిధ్య చట్టం కింద 8863 ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయని డిజిపి తెలిపారు. ఇదే సమయంలో ఎన్నికల సందర్భంగా నే రాలు చేసే వీలున్న 34,526 మంది రౌడీలను గుర్తించి వారిని ముందుగానే బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి అవాం తరాలు కలిగించినా ఎవరినీ సహించేది లేదని డిజిపి పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా అల్లర్లు, గొడవలు రేకెత్తించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు డిజిపి కార్యాలయంలో సమీకృత కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి పనిచేయడం మొదలుపెట్టి చివరి ఈవిఎం కౌంటింగ్ కేంద్రానికి వెళ్లే వరకు పనిచేస్తుందని ఆయన వెల్లడిం చారు. పోలింగ్ కేంద్రాలలో వుండే పోలీసులతో నిరంతరం సమీక్షించేందుకు వీలుగా కమ్యూనికేషన్ వ్యవస్థను నెలకొల్పామని ఆయన తెలిపారు. ఎన్నికల కోసం భారీ గా బందోబస్తు ఏర్పాటు చేసినందున ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిజిపి కోరారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరు వాత ఇప్పటి వరకు 93 కోట్ల 94 లక్షల 43 వేల 358 రూపాయల నగదు, పది కోట్ల ఏడు లక్షల 49 వేల 567 రూపాయల విలువచేసే మద్యం, ఏడు కోట్ల 86 లక్షల 32 వేల 20 రూపాయల విలువచేసే మాదకద్రవ్యాలు, రూ. 62 కోట్ల 77 లక్షల 77 వేల 480 విలువ చేసే బంగారు, వెండి వస్తువులు, 11 కోట్ల 48 లక్షల 88 వేల 459 రూపాయల ఇతర విలువైన వస్తువులను జప్తు చేయడం జరిగిందని డిజిపి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇప్పటివరకు 8863 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కాగా ఇందులో అబ్కారీ చట్టం కింద 8044 ఎఫ్ ఐఆర్‌లు, 293 డ్రగ్స్ కేసుల ఎఫ్‌ఐఆర్‌లు, ఐపిసి చట్టం కింద 473 ఎఫ్‌ఐఆర్‌లు, ఆర్‌పి చట్టం కింద 53 ఎఫ్‌ఐఆర్‌లు వున్నాయని రవి గుప్తా తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ, మారుపేరుతో అవినీతి

## కెసిఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరు అబద్ధాలు ఆడటంలో వారికివారే సాటి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అంటనే కరప్షన్ పార్టీ, కాంగ్రెస్‌కు మారుపేరే అవినీతి అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో మాజీ సిఎం కెసిఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇద్దరికి ఇద్దరు వారికి ఏది తోచిన అలా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. వారికి ప్రకటనలు చూసి తెలంగాణ ప్రజలు నివ్వుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలు చాలాచైతన్యం కలిగిన వారు అన్నారు. రజాకార్లు,నిజాం పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలది అన్నారు.

పచ్చకామెర్ల సోకిన రోగి మాదిరిగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారంశైలి ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే కరప్షనన పార్టీ, కాంగ్రెస్‌కు మారుపేరు అవినీతి అన్నారు. ఆరు గ్యారెంటీలను 100రోజుల్లో అమలు చేశారంటూ ఫెక్సీల రూపంలో అబద్దాలు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో అభద్రతభావం, అసహనం, అబద్దాలు వక్రీకరణలు తప్పుడు వార్తలు పెరిగిపోతున్నాయి. ప్రజలకు నిజాలు చెబితే ఎలాగు కాంగ్రెస్ గెలవలేదని, వీలైనన్న అబద్దాలు చెప్పి, బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు తాము చెప్పించే దేదంగా నమ్ముతారనే భ్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నిజస్వారూపాన్ని తెలంగాణ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారన్నారు. కెసిఆరే ప్రమాదకారి అనుకుటే కెసిఆర్



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

లాగానే రేవంత్‌రెడ్డి కూడా అత్యంత ప్రమాదకారిగా తెలంగాణన రపజలు భావిస్తున్నారన్నారు. అధికారం కోసం కెసిఆర్, రేవంత్‌రెడ్డి ఎంతకైనా తెగిస్తారని, ఏదైనా మాట్లాడుతున్నారు, ఎంత అబద్ధమైన అవలీలగా చెప్పే ప్రయత్నం చేస్తారన్నారు. కెసిఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరు అబద్దాలు ఆడటంతో వారికి వారే సాటి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ఇంటిపేరుగా మార్చుకుని 75 సంవత్సరాలుగా దేశంలో రాజకీయాలు చేసిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోయా యన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ గ్యారెంటీ అమలు చేయకుండా, అబద్దాలతో ప్రచారం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు తప్పకుండా బిజెపికి అండగా నిలబడతారన్నారు. నీతి, నిజాయితీ, ధర్మబద్ధంగా, దేశ కోసం బిజెపి చేసే పోరాటాలనున రపజలు అండగా ఉండాలని కోరుతున్నానని

# నేత కార్మికులకు భరోసా

## వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త :** నేత కార్మికులకు భరోసా కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో నేత కార్మికుల స్వయం సమృద్ధి కోసం నేతన్న భరోసా అనే విధానాన్ని రూపొందిస్తున్నామన్నారు. క్లస్టర్ల ఏర్పాటు, హాండ్‌లూమ్ పార్క్ పునరుద్ధరణ, రాష్ట్ర సాంకేతిక జౌళి పాలసీని రూపొందించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వివిధ శాఖకు సరఫరా చేసిన వస్త్రాల నిమిత్తం టెస్కోకు 488.38 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సమగ్ర శిక్ష పథకం కింద యూనిఫాం సరఫరా నిమిత్తం నూలు కొనుగోలు, సైజింగ్ కోసం అడ్వాన్స్ కింద 50 కోట్ల రూపాయలను విడుదల చేశామన్నారు. ఈ పథకం కింద బకాయిలు ఉన్న 108 కోట్ల రూపాయలను తాము విడుదల చేశామని పేర్కొన్నారు.


రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్/సికిందరాబాద్
1వ అంతస్తు, 'C' బ్లాక్, రైల్ నిలయం,
సికిందరాబాద్ - 500025

**టెండర్ ప్రకటన నం. RRC-SCR-GDCE-ECA-2024**
**తేది: 10.05.2024**

PUB/0440

భారత రాష్ట్రపతి తరపున ఛైర్మన్, రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్, దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్ వారు క్రింద పనికి టు ప్యాకెట్ పద్ధతిలో బహిరంగ ఇ-టెండర్లు కోరుతున్నారు.

| | | |
|---|---|---|
| 1 | పని పేరు<br>జనరల్<br>ఇతర | GDCE ప్రకటన నెం.01/2023 యొక్క కేటగిరీల డిపార్ట్‌మెంటల్ పోటీ పరీక్షలు (GDCE) కొరకు అన్ని సంబంధిత కార్యక్రమాలు మరియు కంప్యూటర్ ఆధారిత పరీక్షల కొరకు పరీక్ష నిర్వర్తించే ఏజెన్సీ నియామకం. |
| 2 | పని యొక్క సుమారు ధర | 1,27,21,100.00 (GST యొక్క మినహాయింపు) |
| 3 | టెండర్ ఫారం యొక్క తిరిగి చెల్లింపులేని ధర | నిల్ |
| 4 | ఇ-టెండర్ ప్రచురించే కార్యాలయం చిరునామా | రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ (RRC), 1వ అంతస్తు, 'C' బ్లాక్, రైల్ నిలయం, సికిందరాబాద్-500025 |
| 5 | టెండర్ జారీ చేయు తేది | **10.05.2024** |
| 6 | బయానా (EMD) | రూ. 2,13,600.00 |
| 7 | స్పష్టత కొరకు రాతపూర్వక విచారణలను దాఖలు చేయుటకు చివరి తేది | 14.05.2024<br>(to mail ID<br>chairmanrrcscr@gmail.com) |
| 8 | ప్రి బిడ్ సమావేశం యొక్క తేది, సమయం, మరియు ప్రదేశం | 17.05.2024 15.30గం॥ వద్ద<br>RRC/సికిందరాబాద్ |
| 9 | ప్రి-బిడ్ విచారణలపై స్పష్టతలు మరియు స్పందనల విడుదల | **20.05.2024** |
| 10 | టెండర్ ప్రకటనకు స్పందనగా ప్రతిపాదనలు/బిడ్స్ యొక్క ఆన్‌లైన్ దాఖలు స్వీకరణకు చివరి తేది,సమయం | 24.05.2024 14.00గం॥ వద్ద |
| 11 | టెండర్ ప్రకటనకు స్పందనగా స్వీకరించిన టెక్నికల్ బిడ్స్ యొక్క తెరచు తేదీ మరియు సమయం | 24.05.2024 15.00గం॥ వద్ద |
| 12 | టెండర్ ప్రకటనకు స్పందనగా స్వీకరించిన ఆర్థిక ప్రతిపాదనల యొక్క తెరచు తేదీ మరియు సమయం | టెక్నికల్ స్కోర్ (TS) యొక్క 70% మరియు పైన పొందిన బిడ్డర్‌లకు తెలియచేయబడును. |
| 13 | టెండర్ ప్రకటనకు స్పందనగా ప్రతిపాదన దాఖలు చేయవలసిన చిరునామాదారు మరియు చిరునామా వద్ద | ఆన్‌లైన్ www.ireps.gov.in |

గమనిక: 1. ఇ-టెండర్ కాని ఏ టెండర్‌లు అనుమతించబడవు.
2. బిడ్‌లో పాల్గొనడానికి కాగోరు బిడ్డర్‌లు IREPS పోర్టల్‌పై నమోదు చేసుకోవలసివున్నది.
3. టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న విధంగా, ఖాతా వివరాలకు బయానా డిపాజిటెడ్ చేయవలెను.
4. GDCE 01/2023కు అప్లికేషన్ మేనేజిమెంట్ ఏజెన్సీ (AMA) ఈ టెండర్‌లో పాల్గొనలేదు.

A0562

ఛైర్మన్/రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్/SCR/సికిందరాబాద్


## విత్తన లైసెన్సింగ్‌లో మార్పులు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తన సంస్థల లైసెన్సింగ్ విధానంలో మర్పులు తెచ్చే దిశగా వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది. నకిలీ, నాసిరకాల విత్తనాలకు అడ్డు కట్ట వేసే దిశగా చర్యలు చేపడుతోంది.న మరోపక్క రాష్ట్రంలో నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతాంగం ఏటా భారీగా నష్టపోవడం సాధారణమైంది. ప్రస్తుతం ఉన్న లైసెన్సింగ్ విధానంలో లొసుగుల ఆధారంగా పలు ప్రైవేటు విత్తనాల కంపెనీలు నకిలీ, నాసిరకానికి తెరతీస్తున్నాయి. లైసెన్సింగ్ విధానం సరిగా లేకపోవడంమే కాకుండా, పాదర్శకత లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పిడీ యాక్ట్ తదితర చట్టాలు కఠినంగా లేకపోవడం వల్ల కూడా లైసెన్సులు లేని వ్యాపారులు, ప్రైవేటు కంపెనీలు గల్లీకి ఒకటి పుట్టుకొచ్చి అడ్డు అదుపూ లేకుండా తమ దందా కొనసాగిసున్నాయనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని విత్తన లైసెన్సింగ్ విధానంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చి పగ్బడందీగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి.

# బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం

## అందుకే తిప్పికొట్టాం.. పిడియా ఎన్‌కౌంటర్ మృతదేహాల గుర్తింపు

## వివరాలు వెల్లడించిన ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని పల్వనాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీఏ రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారథ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. మావోయిస్టులు ఏర్పాటు చేసిన డెన్ కూల్చి వేసినట్లు తెలిపారు. ట్వెల్ బోర్‌గన్ బిజిఎల్ లాంఛర్ కంట్రీమేడ్ రైఫిల్ మందుగుండి సామాగ్రి వాకిటాకీ డిటోనేటర్లు, వైర్లు, విప్లవ పుస్తకాలు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మృతిచెందిన మావోయిస్టుల వివరాలు వెల్లడించారు.

ఖరీఫ్ సీజను ముంచుకొస్తుండగా, మరో వైపు దేశంలో వాతావరణం నప్రధానంగా వేసవి, రుతుపవనాల పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయి. ప్రధానంగా ఖరీఫ్ వ్యవసాయ నైరుతి రుతుపవనాలపైనే ఆధారపడిఉంది. సకాలంలో రుతుపవనాలు వచ్చి, సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు ముందుకు సాగే అవకాశం ఉంటుంది. ఏప్రిల్ నుండిజూన్ మధ్య కాలంలో గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు వేడి గాలులకు గురయ్యే ప్రాంతాలుగా అంచనా వేసింది. అధిక సంఖ్యలో రోజుల తరబడి వేడితరంగాలు వీయడంతో ముఖ్యంగా దీనిప్రభావం వ్యవసాయంపై పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి తగినట్లుగా ఈవేసవిలో రిజర్వాయర్లలో నీటిమట్టాల స్థాయి గణనీయంగా తగ్గడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఇదే సమయంలో 43 శాతంగా ఉన్న రిజర్వాయర్లలోని నీటి మట్టాలు ప్రస్తుతం 36శాతం వద్ద ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రుతుపవనాలు సమయానికి రావడం చాలా ముఖ్యం. సకాలంలో రుతుపవనాలు వచ్చి వర్షాలు కురియాల్సిన అవసరం ఉంది. లేకుంటే దాని ప్రభావం ఖరీఫ్‌పంటల సాగుపై చూపే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా 150 రిజర్వాయర్లను కేంద్ర జలసంఘం ప్రతీ వారం పర్యవేక్షిస్తుంది. పూర్తి రిజర్వాయర్ స్థాయి (ఎఫ్ ఆర్‌ఎల్)వద్ద మొత్తం ప్రత్యక్షసామర్థ్యంసుమారు 179 బిలియన్ క్యూబిక్ మీటర్లుగాఉంది. దేశంలోని రిజర్వాయర్లలో నీటి మాట్టాలు పెంచే విషయంలో వర్షాలు చాలాముఖ్యం. రుతుపవనాలు సాధారణంగా జూన్ నుండి సెప్టెంబరు కాలంలో అందుతాయి. అక్టోబరు, డిసెంబరు మధ్య తక్కువ కాలవ్యవధి ఉన్నఈశాన్య రుతుపవనాలకు పరిమితమైన రాష్ట్రాలు లోబడి ఉంటాయి. ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్ మధ్యస్థ పరి స్థితులున్నాయి. తాజా మాన్‌సూన్ మిషన్ క్లైమేట్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్ (ఎంఎంసిఎఫ్‌ఎస్) అంచనా ప్రకారం ఎల్‌నినో పరిస్థితి యొక్క బలం రాబోయే ఖరీఫ్ సీజనులో బలహీనపడి తర్వాత తటస్థంగా మారే అవకాశం ఉంది.

# ఖరీఫ్‌కు కలిసొచ్చే కాలమేనా?

**సిహెచ్ వి వి రఘుబాబు**

మరికొన్ని రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటకాలం ప్రారంభంకానుంది. ఈ సమయంలో వచ్చే వర్షాకాలంలో సకాలం రుతుపవనాలు ప్రవేశించి సాధారణ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉన్నాయనేది ప్రభుత్వ, ప్రైవేటు వాతావరణ సంస్థల తొలి విడత అంచనాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణాది పాటు, వాయువ్య, పడమర రాష్ట్రాలు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో సాధారణ వర్షపాతం ఉంటుందని తేల్చాయి. జూన్ నెల ప్రారంభం కాగానే ఎల్‌నినో ప్రభావంవల్ల కేరళ, కర్ణాటక, గోవా, కొన్ని దక్షిణాది ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఇక భారత వాతావరణ శాఖ రుతుపవనాలు, వర్షపాతం అంచనాలను ఈ నెల15వ తేదీన విడుదల చేయనుంది. సకాలం రుతుపవనాల రాక, సాధారణ వర్షపాతంతో వర్షాధార రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. దేశంలో అత్యధిక మంది రైతులు వర్షాల మీద ఆధారపడి పంటలు ఖరీఫ్ పంటలను పండిస్తున్నారు. వర్షపాతం సాధారణం కంటే ఎక్కువ లేదా తక్కువ ఉన్నా ఇటువంటి ప్రాంతాల్లోని రైతులు భారీగా నష్టపోయే వీలుంది. అయితే గతఏడాది ఖరీఫ్ సీజన్‌లో కూడా ఇలాగే వాతావరణసంస్థలు అంచనా వేసినా రుతుపవనాల రాకతోపాటు, వర్షపాతంలో లోటు ఏర్పడింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేవ్‌తో పాటు, పలు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి చివరకు రిజర్వాయర్లలో నీరు లేక ఖరీఫ్ పంటలు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఖరీఫ్ సీజనుపై తెలుగు రాష్ట్రాల్లో ఒక పక్క ఆందోళన ఉన్నా, మరోపక్క ఆశాజనకంగా ఉంటుందనే ఆశ కూడా రైతుల్లో ఉంది. వచ్చే ఖరీఫ్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎరువులపై భారీగా రాయితీని ఇచ్చేందుకు కేంద్రం రూ.24,420 కోట్లను కేటాయించింది. దీంతో ఖరీఫ్ పంటకు ఫాస్ఫేటిక్, పొటాష్ తదితర ఎరువులపై సబ్సిడీగా ఖర్చు చేయనుంది. నత్రజని కిలోకు రూ.47.02, ఫాస్ఫేట్ రూ.28.72 ,పొటాష్ రూ.2.38, సల్ఫర్‌పై సబ్సిడీగా కిలోకు రూ.1.89గా నిర్ణయించింది. డిఎపికి 50 కిలోలబస్తాకు రూ.1,350,ఎంఒపి ఒక్కో బ్యాగ్‌కు రూ.1,670, ఎన్‌పికెకు రూ.1,470 చొప్పున అందుబాటులో ఉంచుతోంది. కాగా తెలంగాణలో వచ్చే నెలలోనప్రారంభమయ్యే ఖరీఫ్ (వానాకాలం) సీజనులో అన్ని పంటలూ కలిపి మొత్తంగా 1.50 కోట్ల ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా. ఇందులో ప్రధానంగా 65 లక్షల ఎకరాల్లో వరి, మరో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి ఉంటుంది. అలాగే 10లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, సోయాబీన్, కందులు 5 లక్షల ఎకరాలు, మినుములు, చిరుధాన్యాల తదితర పంటలు కలిపి మరో 2 లక్షల ఎకరాల్లో, వేరుశెనగ, పెసలు, జొన్న లక్షఎకరాల చొప్పున సాగు చేస్తారని



అంచనా. ఇందుకుగాను 16.50 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 121.16 లక్షల ప్యాకెట్ల పత్తి, 48 వేల క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సిద్ధం చేస్తోంది. ఇక 4.50లక్షల టన్నుల యూరియాను బఫ్ స్టాక్‌గా ఉంచాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల టన్నుల మేరఎరువులు అవసరం అవుతాయని ప్రతిపాదించింది. ఇందులో ఒక్క యూరియానే 10.40లక్షల టన్నులు వినియోగం అవుతుందని లెక్కకట్టింది. డిఎపి 2.40 లక్షల టన్నులు, ఎన్‌పికె 10 లక్షల టన్నులు, ఎంఒపి 60 వేల టన్నులు, ఎస్‌ఎస్‌పి 1 లక్ష టన్నుల మేర రైతులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. అలాగే అత్యధికంగా మే, జూన్ నెలల్లో ఒక్కో నెలకు 4.60 లక్షల టన్నుల చొప్పున ఎరువులను సిద్ధం చేయనుంది. ఈ విధంగా ఈరెండు నెలలకు 9.20లక్షల టన్నుల ఎరువులను కేటాయించనుంది. ఇక ఖరీఫ్ పంటల రుణ పరిమితిని 10 శాతం చొప్పున పెంచుతూ రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ సిరఫారసు చేసింది. ఎకరానికి వరికి రూ.45 వేలు, విత్తన వరి రూ.50 వేలు, జొన్న రూ.20 వేలు, సజ్జ రూ.17 వేలు, మొక్కజొన్న రూ.34వేలు, కంది రూ.24 వేలు, మినుము రూ.21 వేలు, పెసర రూ.22 వేలు, వేరుశెనగ రూ.30 వేలు, నువ్వులు రూ.21 వేలు, పత్తి రూ.46 వేలు, చెరకు రూ.84 వేలు పెంచుతూ సిఫారసు చేసింది. అయితే ఏటా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా మాత్రం ఈ పెంపుదల ఉండటం లేదు. దీంతో వచ్చే పంటలు పండించేందుకు అవసరమైన పెట్టుబడి కోసం ప్రైవేటుకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది. మరోపక్క ఖరీఫ్ నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఇందుకుగాను రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఇందులో రాష్ట్ర వాటాగా ఖరీఫ్, రబీ సీజన్లకు రూ.3 వేల కోట్ల మేర భరించాల్సి ఉంటుందని అంచనా. పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 2019–20 సంవత్సరం నుండి పంటల బీమాను గత ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడ గండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమాలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్‌లోఅన్ని పంటలు కలిపి దాదాపు 90 లక్షల ఎకరాల్లో సాగు చేసేవీలుంది. ఇందులో వరివిస్తీర్ణం సుమారు 41 లక్షల ఎకరాలు కాగా, వేరుశెనగ 19 లక్షల ఎకారాలు, 15 లక్షల ఎకరాల్లో పత్తి, 7 లక్షల ఎకరాల్లో కందులు, 4లక్షల ఎకరాల్లో చెరకు, 3లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసే వీలుంది. ఇందుకు గాను మొత్తం సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 7 లక్షల క్వింటాళ్ళ వరకూ విత్తనాలను సబ్సిడీపై అందించాలని ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిర్ణయించింది. వరి విత్తనాలను జూన్ మొదటి వారంలో, వేరుశెనగ విత్తనాలను ఈ నెల మూడవ వారం నుండి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. గిరిజన ప్రాంతాల్లో వరి, వేరుశెనగ విత్తనాలను త్వరలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఖరీఫ్ సీజనుకు సంబంధించి పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ద్వారా అందించే ఏర్పాట్లు చేసింది. ఇదే సమయంలో విత్తనాలతో పాటు దాదాపు 19లక్షల టన్నుల ఎరువులను కూడా ఖరీఫ్ సీజన్‌ల పంపిణీ చేయనుంది. ప్రధానంగా రైతులకు ఎరువుల కొరత రాకుండా ఆర్బీకేల్లో సుమారు 2 లక్షల టన్నుల వరకూ ఎరువులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఈ ఆర్బీకేల ద్వారా వచ్చే ఖరీఫ్ సీజనులో 30 శాతం ఎరువులు, 10శాతం పురుగు మందుల పంపిణీ చేపట్టాని లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ●

ఒడిశా

# మళ్లీ అదే గాలి!

**ఎ.వి.వి ప్రసాద్**

అందరిదీ ఒకదారి.. ఒడిశాది మరోదారి అంటుంటారు. దానికి కారణం సిఎం నవీన్‌పట్నాయక్ విలక్షణ విధానాలే. ఆయన ఎవరికీ శత్రువుకాదు. కానీ రాసుకు పూసుకు తిరిగే మిత్రుడూ కాదు. అటు లోక్‌సభ ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీకి కూడా ఇప్పుడే ఎన్నికలు జరుగుతూండడంతో నవీన్‌ను ఎలాగైనా తమవైపు తిప్పుకొనడానికి బిజెపి, కాంగ్రెస్‌లు ప్రయత్నించి విఫలమైన తరుణంలో ఒడిశాలోఎటువంటి ఫలితాలు లభిస్తాయనేది ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. తండ్రి బిజూపట్నాయక్ కంటె ఒడిశాలో బలమైనముద్ర వేసిన నేతగా, సిఎంగా నవీన్‌కు దేశమంతా మంచి పేరు ప్రతిష్టలే ఉన్నాయి. ఏవోకొన్ని ఆరోపణలున్నా అవినీతి కుంభకోణాలలో వినిపించని పేరు ఆయనది. 'నేను, నారాష్ట్రం' అనుకోవడమే తప్ప జాతీయ రాజకీయాలలోకి ఎగబాకాలనీ, ప్రధానమంత్రి కావాలనీ తపించని నేత కూడా ఆయనే. ఆయన సమకాలికులలో ఇతర సిఎంలందరూ ఏదోవిధంగా జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పి పిఎం అవ్వాలనుకున్నవారే. మమత, మాయావతి, జయలలిత, చంద్రబాబు, ములాయంసింగ్.. ఇలా చాలామంది ముఖ్యమంత్రులు జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పారుగాని, నవీన్ మాత్రం ఒడిశా దాటి వెళ్లడానికి అంతగా ఎప్పుడూ ప్రయత్నించలేదనే చెప్పాలి. అందుకేనేమో! సిఎంగా దేశంలో సరికొత్త రికార్డు సృష్టించిన జ్యోతిబసు కంటె ముందుకు వెళ్లారు. సిక్కిం మాజీ సిఎం పవన్‌కుమార్ చామ్లింగ్ ఒక్కరికే 24సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన రికార్డు ఉంది. ఆయన తర్వాత ఇంతకుముందు బెంగాల్ మాజీ సిఎం జ్యోతిబసు రెండోస్థానంలో ఉన్నారు. కానీ ఇప్పుడాస్థానాన్ని నవీన్ పట్నాయక్ ఆక్రమించారు. ప్రస్తుతం ఐదోసారి సిఎంగా కొనసాగుతున్న నవీన్ వచ్చేవారం ఒడిశా అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తే దేశంలో అత్యధికకాలం పదవిలో ఉన్న సిఎం స్థానాన్ని అధిరోహిస్తారు. 1997 నుంచి బిజూ జనతాదళ్ (బిజెడి) అధ్యక్షుడిగా ఉన్న నవీన్ ఈసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోనడానికి బిజెపి చాలా గట్టి ప్రయత్నాలే చేస్తోంది. నిజానికి ప్రధాని మోడీకి నవీన్ మిత్రుడే. అందుకే పొత్తు పెటుకోవాలని బిజెపి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ వాటన్నిటిని సున్నితంగానే తిరస్కరించి బిజెడి ఒంటరిగానే బరిలోకి దిగింది. గతంలో 2000 సంవత్సరంలో బిజెపితో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నవీన్ తర్వాత పొత్తు బెడిసికొట్టడంతో ఒంటరిగానే దూసుకు పోతున్నారు. బిజూపట్నాయక్ అంటే ప్రధాన మోడీకి చాలా ఇష్టం. ఆ కారణంతోనే ఈ ఎన్నికలలో బిజెడితో పొత్తుకుదుర్చుకుని ఎంపి సీట్లు మరిన్ని సాధించాలని మోడీ ప్రయత్నించారు.



నవీన్ పట్నాయక్

అయితే అది సాగకపోవడంతో కీలకరాష్ట్రమైన ఒడిశాపై బిజెపి ఆశలు వదులుకో వలసిన పరిస్థితి ఏర్పడింది. బిజెపి పూర్తిగా మోడీ ఆకర్షణపైఆధారపడి ఉన్నట్లుగా, బిజెడి నవీన్ పట్నాయక్‌పై ఆధారపడి ఉంది. అయితే వారిద్దరి మధ్య పొత్తు కుదరకపోవడంతో, ఆ అవకాశాన్ని తాను ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ యత్నించింది. ఓట్ల శాతాన్ని పెంచుకొని పూర్వవైభవం సాధించాలన్నది కాంగ్రెస్ ధ్యేయం. బిజెపి, బిజెడి ఒక్కటే అనే వాదనతో కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నా, నవీన్ అభివృద్ధి కార్యక్రమాలు తమను మళ్లీ అధికారంలోకి తెస్తాయని బిజెడి భావిస్తోంది. సీట్ల పంపిణి కుదరకపోవడంతో ఆ రెండుపార్టీలు దూరంగానే ఉన్నా లోపాయికారీగా మద్దతు ఇచ్చుకుంటున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది. గతంలో బిజెడి, కాంగ్రెస్ మధ్య పోటీ ఎక్కువ ఉండేది. 2019లో కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి బిజెపి ముందుకు వచ్చింది. ఆ సంవత్సరం బిజెడి 12 లోక్‌సభ, 112 అసెంబ్లీ సీట్లు దక్కించుకోగా, బిజెపి 8 లోక్‌సభ, 23 అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ, 9అసెంబ్లీ సీట్లు మాత్రమే లభించాయి. ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ఒక ప్రతిపక్షంగా కూడా కనిపించలేకపోయింది. గతంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరువాత క్రమంగా పట్టు కోల్పోవడంతో బిజెడి తెరపైకి వచ్చింది. అధికారంలో బిజెడి కొనసాగినా, బిజెపి కూడా ఆతానులో ముక్కలాగే చెలామణి అయింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పూర్తిగా నష్టపోయింది. 2019లో బాగా బలహీనపడి మూడోస్థానానికి వచ్చిన కాంగ్రెస్ ఈసారి బిజెడి, బిజెపి వ్యతిరేక ఓట్లు సాధించేందుకు గాలం వేస్తోంది. కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగితే దాని వల్ల బిజెడికి లాభంచేకూరుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్, బిజెడి మధ్య చీలడంవల్ల ప్రయోజనం బిజెడికే ఎక్కువ కలుగుతుంది. అదే జరిగితే పాతికేళ్ల నవీన్ పాలనకు తెరపడుతుంది. కానీ అది జరగదనీ, ఈపర్యాయం కూడా నవీన్ పట్నాయక్‌నే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందనీ బిజెడి నేతలుపేర్కొంటున్నారు. అసెంబ్లీ దక్కకపోయినా, లోక్‌సభ సీట్లు తమకు ఎక్కువగా లభిస్తే చాలునన్న తీరుతో బిజెపి కనిపిస్తోంది. ప్రధాని మోడీ ఒడిశాలో పలుమార్లు ప్రచారంలో పాల్గొనడమేగాక, ఈసారి పునర్వైభవంతో ఓట్లు సాధించాలని భావించారు. అయితే బిజెడి నిశ్శబ్దంగా ముందుకు దూసుకుపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం లోక్‌సభతోపాటు ఎపి, ఒడిశా, అరుణాచల్, సిక్కిం అసెంబ్లీకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. రేపు అంటే 13న రాష్ట్రంలో మొదటి విడతపోలింగ్ జరగనుంది. తర్వాత 20,25, జూన్ 1న జరిగే మరో మూడు విడతల్లో కూడా రాష్ట్రంలో పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల్లో మళ్లీ బిజెడి విజయం సాధిస్తే పట్నాయక్ దేశంలోని ముఖ్యమంత్రులలో అగ్రస్థానం అధిరోహిస్తారనే చెప్పాలి. 21లోక్‌సభ సీట్లలో బిజెపి గత ఎన్నికల్లో 8చోట్ల విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 400 సీట్లు దాటుతాయి. అందుకే అసెంబ్లీ సీట్లలో బిజెడి మద్దతు, లోక్‌సభ సీట్లలో బిజెపి మద్దతు పొందడానికి ఆరెండు పార్టీలు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ఓటర్లు ఏం చెబుతారో చూడాలి. ●

లిథువేనియా

# నౌసేడాకే పగ్గాలు!

**గన్ని మోహన్**

ఐరోపా ఖండంలోని అత్యంత కీలక దేశంగా ఉన్న లిథువేనియాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలు అత్యంత ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు గిటనస్ నౌసేడా రెండోసారి అధ్యక్షపదవి చేపట్టేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలుచేసారు. ఓపక్క ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలో తనపట్టును పెంచుకుంటున్నదన్న భావన పెరుగుతున్న తరుణంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అత్యంతకీలకంగా మారుతున్నాయి. ఇప్పటివరకూ లేని విధంగా లిథువేనియా ద్వంద్వ పౌరసత్వ చట్టం అమలుకు పౌరులు మొగ్గుచూపుతున్నారు. వీటికితోడు ఆర్థికస్థితి పరంగా లిథువేనియా పరిపుష్టిగానే ఉన్నా రాజకీయ చైతన్యం ఎక్కువ. ఈనెల 12వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎవరు గెలవాలన్నా 50శాతానికిపైగా ఓట్లు సాధించాల్సి ఉంటుంది. సుమారుగా 30 లక్షలకు మించని జనాభా ఉన్న దేశమైన లిథువేనియా స్వతంత్ర దేశంగా ఏర్పడిన తర్వాత పలు సంస్కరణలు కూడా చేసింది. తూర్పున బెలారస్, ఉత్తరానలాత్వియా, పోలండ్, రష్యాలో భాగంగా ఉన్న కాలినన్‌గ్రాడ్ ఆగ్నేయంగాను ఉన్న లిథువేనియాకు స్వీడన్‌తోకూడా జలవనరుల సరిహద్దులున్నాయి. ఈనెల 26వ తేదీ తర్వాత వెలువడనున్న ఫలితాల్లో నౌసేడాభవిష్యత్తు తేలిపోతుంది. ప్రస్తుత అధ్యక్ష ఎన్నికల్లో దేశభద్రత, విదేశాంగ విధానాలు కీలకంగా పనిచేసాయి. అధ్యక్షుడే ఇక్కడ సాయుధదళాలకు సుప్రీం కమాండర్‌గా ఉంటారు. యూరోపియన్ యూనియన్‌లో చేరిక తర్వాత నాటో సభ్యత్వంతో ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలుకూడా ఎక్కువ ఆసక్తితో ఉన్నాయి. ఉక్రెయిన్‌పై పట్టు సాధిస్తున్న రష్యాఅంతరంగ వ్యూహాలపై ఈదేశంతోపాటు పక్కనేఉన్న ఎస్తోనియా, లాత్వియాలకు కూడా ఆందోళన ఉంది. ఈమూడు దేశాలు కూడా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నంతర్వాత స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి. యూరోయూనియన్‌లో చేరడంతోపాటు నాటోసభ్యత్వంతో కూడాఉన్నాయి. ఇప్పుడు అదే రష్యాకు కదుపుమంట అవుతున్నది. ఉక్రెయిన్ తర్వాత రష్యా మూడింటిపైనా ఫోకస్ పెంచుతుందన్నఆందోళన ఉన్న తరుణంలో లిథువేనియాలో జరిగినఅధ్యక్ష ఎన్నికలు మళ్లీ నౌసేడాకు అధికారం రావాలనే పౌరులు కోరుకుంటున్నారు. నౌసేడా వాస్తవానికి ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా నిలిచారు. అంతేకాకుండా అనేకమందికి ఆశ్రయం కూడా కల్పించారు. రష్యా అణిచివేతకు గురైన వేలాది మందితోపాటు బెలారస్‌నుంచి వచ్చిన పౌరులకు ఆశ్రయం కల్పించింది. 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎన్నికైన నౌసేడా మరోసారి అధ్యక్ష పదవికి ఎన్నికయ్యేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలు చేస్తున్నారు. ప్రత్యర్థులుప్రముఖ న్యాయవాది ఇగ్నాస్‌వేగేలే తోపాటు ప్రధాన మంత్రి ఇన్‌గ్రిడా సైమోనైట్‌కూడా పోటీలో ఉన్నారు. ఓటర్లలో ఎక్కువమంది నౌసేడాకే మద్దతిస్తున్నారని కూడా కచ్చితంగా చెప్పలేని స్థితి నెలకొంది.



గిటనస్ నౌసేడా

నౌసేడా కంటే ప్రధాని ఇన్‌గ్రిడా సైమోనైట్‌కు పాలనానుభవం ఎక్కువ ఉన్నందున అటువైపు కూడా మొగ్గుచూపిస్తున్నారు. ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సైమోనైట్ 2020లో ప్రధానిగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలపరంగా సర్వేలను చూస్తుంటే రెండోస్థానంలో ప్రధాని ఇన్‌గ్రిడాలు నిలిచారు. వీరిద్దరూ కూడా ఉక్రెయిన్‌కు మద్దతిచ్చినవారే. మిలిటరీసాయం అందించినవారే. అదే ఇపుడు చిక్కులు తెస్తోందని పౌరులు కలవరపడుతున్నారు. నాటో సభ్యత్వంతోపాటు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయంపై రష్యా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. అందులోనూ పుతిన్ దృష్టిపెట్టాడంటే కక్ష సాధించుకునేంతవరకూ ఎవ్వరినీ వదలరన్నది నగ్నసత్యం. అందువల్లనే ఈమూడుదేశాలు తమభవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నాయి. దీనికితోడు వీరిద్దరూ కూడా రక్షణరంగ వ్యయాన్ని జిడిపిలో నాలుగుశాతానికి పెంచారు. ఈ పెంపువెనుక ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం ఉందనే రష్యా అనుమానిస్తోంది. అందువల్ల ఉక్రెయిన్ స్వాధీనం తర్వాత రష్యా తప్పకుండా స్వాతంత్ర్యం ప్రకటించుకున్న ఈమూడు దేశాలపైనా దృష్టిసారించే అవకాశం లేకపోలేదు. ఈ అంశాన్ని ఇక పక్కనపెడితే ఇప్పుడు దేశపౌరులు ద్వంద్వ పౌరసత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి. నౌసేడా అధికారంలోకి వస్తే ఈ ద్వంద్వ పౌరసత్వంకోసం ప్రాధాన్యతనివ్వాల్సి ఉంది. ఇప్పటివరకూ ఉన్న నిబంధనలు చూస్తేమరోదేశ పౌరసత్వం కోరుకుంటే లిథువేనియా పౌరసత్వాన్ని వదులుకోవాలి. ద్వంద్వ పౌరసత్వం కావాలని మెజార్టీ పౌరులు కోరుతున్నారు. ఇందుకోసం స్నేహపూర్వక దేశాల పౌరసత్వం తీసుకోవచ్చన్న భావనను వ్యక్తం చేస్తున్నారు. 2019లో ఒకసారి ప్రయత్నించినా రిఫరెండమ్‌లో 50కంటే తక్కువ శాతం రావడంతో ప్రయత్నం విఫలం అయింది. ఈద్వంద్వ పౌరసత్వం వల్ల జనాభా 35లక్షల నుంచి 28 మిలియన్లకు తగ్గిపోయిందన్నభావన పాలకుల్లో ఉంది. రాజ్యాంగసవరణకు విముఖంగా ఉన్నా మెజార్టీ ప్రజల మనోభావాలను గుర్తించకపోతే ఎన్నికల్లో నెగ్గకు రావడం కష్టం అన్న భావన పెరిగింది. ఇందుకోసం 1992 నాటి రాజ్యాంగానికి విధిగా మళ్లీ సవరణలు చేయాల్సిందే. జన్మతహా లిథువేనియా పౌరసత్వం ఉండి తమ మిత్రదేశాల్లో ఏదోఒక దేశం పౌరసత్వం పొందేందుకు వీలుగా సవరణలు తీసుకురావాలి. వాస్తవానికి ఐరోపా కూటమిలో ఏదేశంలో పౌరసత్వం ఉన్నా ఆకూటమి దేశాల్లో స్వేచ్ఛగా పర్యటించేందుకు కొంత వెసులుబాటుఉంది. లిథువేనియాపరంగా చూస్తే దేశ పౌరులుయూరోయేతర దేశాల్లో పౌరసత్వం ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆర్థిక సుస్థిరత, స్వేచ్ఛా జీవనశైలికి పెట్టింది పేరుగా ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికల రాజకీయాలు ఇప్పుడు ఈ ద్వంద్వ పౌరసత్వం చుట్టూ తిరుగుతున్నాయి. అందువల్లనే ఇప్పుడు నౌసేడా ద్వంద్వపౌరసత్వం పట్ల సానుకూలంగానే ఉండటంతో ఎన్నికల్లో ఆయనదే మళ్లీ హవా అని తేలిపోయింది. ●

# అంబేద్కర్ లౌకిక వాదాన్ని వక్రీకరిస్తున్న పార్టీలు!



డాక్టర్ కత్తి పద్మారావు

భారతదేశంలో సూర్యతాపంతో పాటు ఎన్నికల వేడి పెరుగుతుంది. 2024వ లోక్‌సభ ఎన్నికల్లో కృత్రిమ హామీల తుఫాను ఇబ్బడి ముబ్బడిగా కురిపిస్తున్నారు అన్ని పార్టీలవారు. అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమి పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ఎన్డీయే కూటమి ప్రధానంగా మతం కేంద్రంగా హిందూ వాదాన్ని బలపరుస్తుంది. రాజ్యాంగానికి, పోయిన ఐదేళ్లలోనే ఎన్డీయే కూటమి తూట్లు పొడుస్తూ వచ్చింది. ముఖ్యంగా భారతదేశంలో అంతర్గతంగా దాగి ఉన్న కులాధిపత్యం, అస్పృశ్యతా భావన, మనస్మృతి, వర్గ తత్వాలను బౌద్ధికంగా, భౌతికంగా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేసింది ఎన్డీయే ప్రభుత్వం. అందుకే ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ న్యాయపత్ర పేరిట కాంగ్రెస్ ఏప్రిల్ ఆరున మేనిఫెస్టో విడుదల చేసింది. ఇందులో రాజ్యాంగ రక్షణకు, ముస్లిం రిజర్వేషన్ రక్షణకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మోడీ ఇటీవల నేనేఅసలైన రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటనలు ఇస్తున్నాడు. పైగా అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగ పీఠికలో లౌకికవాదాన్ని చేర్చటం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పని భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ ఢిల్లీలోని తన ప్రధాన పార్టీ కార్యాలయంలోనే మాట్లాడడం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. నిజానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంతా సెక్యులర్ భావజాలంతో నిండి ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక శాస్త్రంపై వివరణ ఇస్తూ భారతదేశంలో దళితులు అస్పృశ్యత నుంచి బయటపడటానికి కారణం మనుస్మృతి భావజాల ప్రచారమేనని నొక్కి వక్కాణించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశంలో అస్పృశ్యత నివారణ కాకుండా భారతదేశం తాత్కాలికంగా రాజకీయంగా స్వాతంత్ర్యం పొందవచ్చు. కానీ అది ఎప్పుడూ ఇతర దేశాలకు తాకట్టులో ఉంటుంది. ఈసందర్భంగా ఆయన దళితులకు పిలుపునిస్తూ ఈ దుర్భరమైన, దుస్సాహసమైన దారుణమైన జీవితాలతో భూమికి భారంగా మీరు జీవించడానికి కారణం వర్ణవాదం, కులవాదం, అస్పృశ్యత ఆచరణ. వీటిని మీరు ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రజలను చైతన్యవంతులు చేయడంలో కొత్త పుంతలు తొక్కారు. ఆయన నిర్మాణ కర్త. భారతదేశాన్ని పునర్మించి ఎన్నో ప్రాజెక్టులు, కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలు అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థిక శాస్త్రవేత్త, దళితులకు శ్రమ నుండి సంపదను సృష్టించి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు. దళితులకు ఆత్మగౌరవంగా బతకడం నేర్పారు. శ్రమతో బతకండి సంపదలు సృష్టించి మిగుల్చుకోండి. కొంత సంపద మీ సమాజానికి వినియోగించండి. చెడ్డ అలవాట్లు మానుకోండి. నీతిగా బతకండి. నిజాయితీగా జీవించండి. ఆత్మీయంగా ఉండండి. ఆహారం పంచుకోండి అని దళితులకు బోధించారు. అందుకే అంబేద్కర్ మహా బోధకుడు అయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ప్రచారం చేసుకునే క్రమంలో ఆయన భావాలను వక్రీకరించడం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగింది. బిజెపి వాళ్లు, ఆర్‌ఎస్‌ఎస్ వారు ఎంతగా దాన్ని అన్వయించాలని ప్రయత్నించినా ఆయన భావాలు పూర్తిగా వారికి ప్రత్యామ్నాయమైనవి అని స్పష్టమవుతుంది. ముఖ్యంగా అంబేద్కర్ ప్రపంచ మేధావిగా వెలుగొందడానికి కారణం మనుస్మృతికి ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించడమే. భారత రాజ్యాంగం 15వ ఆర్టికల్ కులతత్వాన్ని పూర్తిగా నిరాకరిస్తుంది. 17వ ఆర్టికల్ అస్పృశ్యత నివారణను స్పష్టం చేస్తుంది. ముఖ్యంగా అంబేద్కర్ కులం భారతదేశ సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఉన్నతికి గొడ్డలిపెట్టు అని చెప్పారు. కులం ఒక మురికి కూపం అని, అందులో జొరబడ్డ వారు జ్ఞానసముపార్జన చేయలేరని, సమాజాన్ని సమతుల్యంగా చూడలేరని, సామాజిక భవితవ్యానికి బాటలు



వేయలేరని, అంబేద్కర్ స్పష్టం చేశారు. అందుకే ఆయన 'రెనడే, గాంధీ, జిన్నా' అనే గ్రంథంలో వ్యక్తి ఎంత గొప్పవాడైనా భారతదేశంలో వర్ణతత్వం, కులతత్వం మూఢాచారం, స్త్రీ ద్వేషం ఉన్నవాడు ఒక సందేశకుడిగా ఎదగలేడని స్పష్టం చేశారు. ఇందులో ఆయనే వ్యక్తిత్వ నిర్మాణ సూత్రాలను రెనడేని అన్వయిస్తూ రెనడే బ్రాహ్మణుడిగా పుట్టినా ఒక సంస్కర్తగా, ఒక పరిణామ వాదిగా, ఒక విద్యున్నత భావ ప్రభంజనుడిగా ప్రజ్వలించడానికి కారణం ఆయనలోని కులరహిత భావ చైతన్యమే అని స్పష్టం చేశారు. అదే మహాత్మాగాంధీ వర్ణతత్వాన్ని సమర్థిస్తున్నారు. జిన్నా మతతత్వాన్ని సమర్థిస్తున్నారు. అందువల్ల భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం మత, వర్ణ, వాద ఘర్షణలలో కకావికలం అవుతుందని చెప్పారు. డాక్టర బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ జ్ఞాన తత్వజ్ఞుడు ప్రతి రాజకీయవాదికి రాజ్యాంగం అనేది దిక్సూచిగా ఉండాలి. రాజ్యాంగేతరమైన భావాలు కలవాళ్లు తమ సొంత భావాలతో సంస్థలు నిర్మించుకొని వాటికోసం పోరాడాలి తప్ప రాజ్యంలోకి ప్రవేశించి వారి భావజలాలను ప్రజల మీద రుద్దకూడదు అని అంబేద్కర్ చెప్పారు. నేడు భారతదేశ ఆర్థిక సామాజిక సాంస్కృతికమైన సంక్షోభంలో ఉండటానికి పార్లమెంటు సభ్యులే కారణం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభ్యులకు ఒక రాజకీయ వ్యక్తిత్వం ఉండాలని చెప్పారు. తాము గెలిచిన నియోజకవర్గంలో కనీసం నివాసగృహం లేనివారు, మొత్తం ఐదు సంవత్సరాలలో కనీసం ఐదుసార్లు అయినా పార్లమెంటు నియోజకవర్గాన్ని పర్యవేక్షించనివారు, రాష్ట్రాన్ని గురించి కానీ, నియోజకవర్గ సమస్యలను గురించి కానీ ఒక్కసారైనా మాట్లాడని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీనివల్ల పార్లమెంట్లో జరుగుతున్న చర్చల్లో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిరుద్యోగం ఎందుకు వికృతి అవుతుంది? స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు పెరుగుతున్నాయి? కోటీశ్వరులు మరింత ధనాధిపతులు ఎందుకు అవుతున్నారు? దళితుల మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? వలస కూలీల జీవితాలు అంత దుర్భరంగా ఎందుకు ఉంటున్నాయి? పట్టణాలు ఎడారులుగా ఎందుకు మారుతున్నాయి? ఈ అంశాల మీద దేశవ్యాప్తంగా చర్చించే వాళ్లు తక్కువ అయ్యారు. చివరకు పార్లమెంటు భవనం కూడా మతీకరించే విధానాలు మోడీ గారి ప్రభుత్వంలో పెరిగాయి. సామాజిక జీవితం లేని, కుటుంబ జీవితంలోని యోగులు, స్వాములు, ఎంపిలుగా మారి పార్లమెంటులో మత నినాదాలు ఇచ్చేస్థాయికి పార్లమెంటు దిగజారింది. ప్రతి పార్లమెంటు సభ్యుని చేతిలో భారత రాజ్యాంగ ప్రతి ఉండాలని నిబంధన నియమించాల్సిన సందర్భం ఇది. పెద్దపెద్ద పట్టణాల్లో చదువుకున్న వాళ్లు, విజ్ఞత ఉన్నవాళ్లు ఓటు వేయడానికి బయటకు రావడం లేదు. పార్టీల వారీగా 45 శాతం కంటే నగరాల్లో ఓటు వినియోగం తగ్గుతుంది. కారణం ఏమిటి అంటే రాజ్యాంగ విలువలను రాజకీయ పార్టీలు విధ్వంసం చేస్తున్నాయనే భావన ఆలోచనపరుల్లో పెరుగుతుంది. ముఖ్యంగా భారతదేశం యువత మత్తుమందుల మత్తులో ఈదులాడుతుంది. ఈ రోజున భారతదేశంలోని యువతలో 50 శాతం మంది మత్తుమందులు తీసుకుంటున్నారు. నల్లమందు, కొకైన్, హెరాయిన్, మార్ఫింగ్, డెమోరాల్, డార్వోన్, మేథోడాన్, వికోడిన్, ఆ క్లోకోడిన్, చెర్రస్ వంటి వాటితోపాటు డ్రగ్స్‌ను అనేక రూపాల్లో తీసుకొని ఆలోచనా శూన్యులుగా జీవిస్తున్నారు. ప్రపంచ జనాభాలో సుమారు 10శాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మనదేశంలో యువత 30శాతం మంది మాదక ద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారు. 1986 మార్చి 17న నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. వారు ఇచ్చిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్‌కారణంగా 1.5లక్షల మంది మరణించారు. దీనంతటికీ కారణం మతంమత్తును ప్రచారంచేయడం, జ్ఞానశూన్యులుగా యువతను తయారు చేయడం. ఎన్నికల సందర్భంగా ఉద్వేగపూరితమైన ఉపన్యాసాలు, అసత్యభాషణలు రాజకీయ నాయకులు మానివేసి రాజ్యాంగం ఇచ్చిన మాట్లాడే హక్కుకు సత్య పరిమళాలు ప్రసరింప చేసినట్లయితే దేశంలో ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం, కుల నిర్మూలన భావం, స్త్రీ విముక్తి భావన, స్త్రీ విముక్తి ఆచరణ, మానవ హక్కుల పర్యవేక్షణ జరుగుతాయి. అంబేద్కరయే లౌకికవాద దృక్పథానికి దిక్సూచి. ఆ మార్గంలో నడవాలి. ●

# కాంగ్రెస్‌కు విపక్ష హోదా కూడా దక్కదు

## ప్రధాని మోడీ జోస్యం



**భువనేశ్వర్, మే 11:** భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ నెల 13న ఒడిశాలో కీలకమైన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని, విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు.

**కాంగ్రెస్‌కు 50 సీట్ల కంటే తక్కువే:** జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్‌కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడారావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోడీ అన్నారు. ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 యేళ్ల క్రితం ఈరోజే అటల్‌బిహార్‌వాజపేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోడీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాతకూడా కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించ లేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటుచాలా ముఖ్యమంత్రి, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి విజయానికి సహకరించాలని మోడీ పిలుపునిచ్చారు.

**ఒడిశాలో ఎన్ని జిల్లాలు ఉన్నాయో పేపర్ చూడకుండా చెప్పండి?: సిఎం నవీన్‌కు మోడీ సవాల్**

ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు విమర్శలు గుప్పించుకోవడం పరిపాటి. ఒడిశాలో మాత్రం అధికార బిజెడి, విపక్ష బిజెపి మధ్య మాత్రం పెద్దగా విమర్శలు చోటుచేసుకోవు. ఆసక్తికరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కాంధమాల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి, బిజెడి నేత నవీన్‌పట్నాయక్‌కు సవాల్ విసిరారు. ఒడిశాను సుదీర్ఘకాలంగా పాలించిన పట్నాయక్ పేపరు చూడకుండా అన్ని జిల్లాల పేర్లు చెప్పాలని ఛాలెంజ్ చేశారు. జిల్లాల పేర్లే ఆయన చెప్పలేకపోతే మీ బాధ ఆయనకు ఎలా తెలుస్తుంది?' అని ప్రధాని నిలదీశారు. రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ప్రభుత్వానికి నమ్మిక లేదని తాను అనుకుంటున్నానని, ఒడిశా గణనీయంగా అభివృద్ధి చెందడానికి అపనమ్మకమే అవరోధంగా నిలుస్తోందని అన్నారు. పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మోడీ అన్నారు.

## అఫ్ఘాన్‌ను ముంచెత్తిన వరదలు: 300మంది మృతి



**కాబూల్,మే 11:** తాలిబన్ పాలిత దేశమైన ఆఫ్ఘానిస్తాన్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. ఉత్తర అఫ్గానిస్థాన్‌లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది. దీంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తర అఫ్ఘానిస్తాన్‌లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 వందలమంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికి పైగా గాయ పడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్‌లోని ఐదు జిల్లాలో భారీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్టు తెలిపారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలూ ఆఫ్ఘాన్‌ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటు వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకు పోయిన పరిస్థితి రంగంలోకి దిగి అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలు ఎటువెళ్లలేక ఇళ్లలోన చిక్కుకుపోయిన పరిస్థితి. వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. కాబూల్‌కు ఉత్తర అఫ్ఘానిస్థాన్‌ను కలిపే రహదారి మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదుల, పాఠశాలలు దెబ్బతిన్నట్టు తెలిపారు.

## రష్యాప్రధాన మంత్రి మిఖైల్ మిషుస్తిన్ పునర్నియామకం

**మాస్కో, మే 11:** రష్యా ప్రధాన మంత్రిగా మిఖైల్ మిషుస్తిన్‌ను దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పునర్నించారు. 58 ఏళ్ల మిషుస్తిన్ నాలుగేళ్లుగా ప్రధానిగా ఉన్నారు. ఇటీవల పుతిన్ రష్యా అధ్యక్షుడి అయిదోసారి ఎన్నికవడంతో



మంత్రి మండలిలాంఛన ప్రాయంగా రాజీనామా చేసింది. ఈ నేపథ్యంలో మిషుస్తిన్‌కు పుతిన్ తిరిగి ప్రధాని పీఠాన్ని అప్పగించారు. ఆయన కేబినెట్ ఇటీవలి వరకు కొనసాగిన వారిలో చాలా మంది తిరిగి పాత విధుల్లో యథాతథంగా చేరే అవకాశాలు ఉన్నాయి. రక్షణ మంత్రి సెర్గీ షోయిగు భవిష్యంపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ఉక్రెయిన్‌లోని ఖర్కివ్ ప్రాంతంలో దాడుల ఉధృతిని రష్యా మరింతగా పెంచింది. ఆ ప్రాంతంలోని వొవ్‌చాన్స్క్‌పై భారీగా ఫిరంగి గుళ్ల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో ఓ పౌరుడు మృత్యువాత పడగా, మరో అయిదుగురు గాయపడ్డారు. రష్యాతో సరిహద్దు కేవలం 5కిలోమీటర్ల దూరంలో వొవ్‌ఛాన్స్క్ ఉంది. అక్కడి నుంచి ప్రజలను తరలించేందుకు ఉక్రెయిన్ శ్రమిస్తోంది. అదే సమయంలో రష్యా బలగాలు ఎదుర్కొనేందుకు మరింత మంది సైనికులను ఆ ప్రాంతానికి పంపించింది.

## బాలుడి మృతదేహాన్ని వదలి..బాధలో ఉన్న పేరెంట్స్‌ను తీసుకెళ్లిన విమానం

**ఇస్లామాబాద్, మే 11:** ఆరేళ్ల కుమారుడిని కోల్పోయిన బాధలో ఉన్న పేరెంట్స్‌కు ఆ విమానయాన సంస్థ మరింత దుఃఖాన్ని మిగిల్చింది. బాలుడి మృతదేహాన్ని వదిలి కేవలం తల్లిదండ్రులను తీసుకెళ్లింది. ఎయిర్‌పోర్టుకు చేరిన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి పేరెంట్స్ ఆ విమానయాన సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లో ఈ సంఘటన జరిగింది. పివోకేలోని స్కర్డులో కత్తి గ్రామానికి చెందిన ఆరేళ్ల ముజ్తబా శరీరంలో కణితి ఏర్పడడంతో అనారోగ్యానికి గురయ్యాడు. రావల్పిండిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ బాలుడు మరణించాడు. కాగా, కుమారుడి



మృతదేహాన్ని సొంత గ్రామానికి రోడ్డు మార్గంలో తరలించేందుకు ఒకరోజు సమయం పట్టడంతో విమానంలో తరలించాలని తల్లిదండ్రులు భావించారు. బాలుడి మృతదేహాన్ని ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టుకు చేర్చారు. అయితే తీవ్ర విషాదంలో మునిగిన ఆ పేరెంట్స్‌కు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది షాక్ ఇచ్చారు. మంత్రి కోసం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ఆ విమానం ఉద్దేశపూర్వకంగా బాలుడి మృతదేహాన్ని ఎయిర్‌పోర్టులో వదిలేసినట్లు ఆ దేశ మీడియా ఆరోపించింది. మరోవైపు స్కర్దు ఎయిర్‌పోర్ట్‌లో ఆ విమానం ల్యాండైన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఆ విమానయాన సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పొరపాటు జరిగిందని, దీనిని సరిదిద్దుతామని పిఐఎ వివరణ ఇచ్చింది.

## బహిరంగ చర్చకు సిద్ధమైన రాహుల్ గాంధీ..బిజెపి నేత సెటైర్లు

**న్యూఢిల్లీ,మే 11:** లోక్‌సభ ఎన్నికలపై బహిరంగ చర్చలో పాల్గొనాలని కోరుతూ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తితో సహా కొంతమంది ప్రముఖులు ఇటీవల మోడీ, రాహుల్ గాంధీలకు లేఖ రాశారు. ఆ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రధాని అందుకు అంగీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి మోడీతో చర్చకు సిద్ధమైన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై ఆయనకున్న అవగాహనను, ఆయన స్థితిగతులను త్రివేది ప్రశ్నించారు. 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుధాన్షు త్రివేది విరుచుకు పడ్డారు. అమేథీ నుంచి నామినేషన్ దాఖలు చేయలేని వ్యక్తి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 'మీ పేరు రాహుల్ గాంధీ' అని ఎగతాళి అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్ గాంధీ ఈ సారి రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీలో బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో



ఉన్నారు. అయితే అమేథీ నుంచి రాహుల్ గాంధీ కుటుంబానికి సన్నిహితుడు కిషోర్ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు.

## మోడీకి 75 యేళ్లు వచ్చినా ప్రధాని అవుతారు

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 11:** నరేంద్రమోడీ మళ్లీ దేశానికి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయన మూడోసారి పాలనను పూర్తి చేస్తారని చెప్పారు. వచ్చే ఏడాది ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని, అప్పుడు ఆయన పదవీ విరమణ చేస్తారని ఢిల్లీ



సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను సిఎం పదవి నుంచి దించుతారని, అమిత్ షాను ప్రధానిని చేస్తారని వ్యాఖ్యానించారు. కాగా, కేజ్రీవాల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. మోడీజీకి 75 ఏళ్లు నిండినందుకు సంతోషించాల్సిన అవసరం లేదని అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇండియా బ్లాక్‌కు నేను చెప్పాలనుకుంటున్నా. మోడీజీ ప్రధాని కాలేరని బిజెపి రాజ్యాంగంలో లేదు. మళ్లీ ఆయనే ప్రధాని అవుతారు. పదవీ కాలాన్ని పూర్తి చేస్తారు అని అన్నారు.

## గవర్నర్ విడియోల పెన్‌డ్రైవ్ ఉంది..మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



**కొల్‌కతా,మే 11:** రాజ్‌భవన్ ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణల వ్యవహారంలో గవర్నర్ చూపించిన వీడియో ఎడిటెడ్ అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. తన వద్ద ఫుల్ వీడియో పెన్‌డ్రైవ్ ఉందన్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ పై ఓ మహిళ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే, ఆ ఆరోపణలను ఖండించిన గవర్నర్.. ఘటన జరిగినట్లు చెబుతున్న మే 2వ తేదీకి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీని సాధారణ పౌరులకు చూపించారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆ వీడియోలు ఎడిటెడ్ అని ఆరోపించారు. గవర్నర్ ఇంకా తన పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. 'ఎడిట్ చేసిన వీడియోను గవర్నర్ విడుదల చేశారు. నేను మొత్తం ఫుటేజీ చూశారు. అందులో దిగ్భ్రాంతి కలిగించే దృశ్యాలున్నాయి. దీంతో పాటు మరికొన్ని వీడియోల పెన్‌డ్రైవ్ నా దగ్గర ఉంది. ఆయన ప్రవర్తన చాలా అభ్యంతరంగా ఉంది' అని దీదీ దుయ్యబట్టారు. 'దీదీగిరి సహించబోమని గవర్నర్ అంటున్నారు. కానీ ఆయన దాదాగిరి ఇక పని చేయదు. మహిళలపై వేధింపులకు పాల్పడిన ఆయన పదవి నుంచి దిగిపోవాలి. ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదో కారణాలు చెప్పాలి. ఆయన గవర్నర్‌గా ఉన్నంతకాలం నేను రాజ్‌భవన్‌కు వెళ్లను'అని మమత అన్నారు. గత నెల 24న, ఈనెల 2న గవర్నర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ కాంట్రాక్టు మహిళా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఉద్యోగ విషయమై తనను గవర్నర్ రెండుసార్లు పిలిపించారని, ఆ రెండు సందర్భాల్లో వేధింపులకు గురి చేసినట్లు ఆమె ఆరోపించారు. అయితే వీటిని ఆనంద్‌బోస్ కొట్టిపారేసారు. ఈ క్రమంలో నాటి సీసీ టీవీ దృశ్యాలను గవర్నర్ సాధారణ పౌరులకు చూపించారు. అయితే, దీనిపై బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు. తన ముఖాన్ని బ్లర్ చేయకుండా వాటిని బయటపెట్టారని ఆవేదన చెందారు. దీనిపై రాష్ట్రపతికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.

## జునాగఢ్‌జిల్లా బిజెపిలో లుకలుకలు

## బిజెపి అభ్యర్థి ఓటమికి పార్టీనేతల కుట్రలు

**అహ్మదాబాద్, మే 11:** మూడో దశ సార్వత్రిక ఎన్నికల్లో గుజరాత్ స్థానాలకు ఎన్నికలు ముగిసినా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి. కాంగ్రెస్‌మాజీ సభ్యుడు బిజెపిలో ఇటీవలే చేరిన అరవింద్ లాదాని పార్టీఅధ్యక్షుడు సిఆర్‌పాటిల్, ప్రధానకార్యదర్శి రత్నాకర్‌కు లేఖరాస్తూ తన ఓటమికి మాజీ మంత్రి జవహర్ చావ్డా కుటుంబం పనిచేసిందని ఆరోపించారు. మనవదార్‌ఉప ఎన్నికలో జవహర్ కావాలనే తన ఓటమికి కృషిచేసారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలతోపాటే ఐదు అసెంబ్లీ స్థానాలకు గుజరాత్‌లో ఈనెల 7వ తేదీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. లాదాని మనవదర్ స్థానంనుంచి పోటీచేసారు. ఈస్థానం జునాగఢ్ జిల్లాలో ఉంది. మనవదర్ ఎమ్మెల్యే జవహర్ చావ్‌డా ఆయన కుమారుడు కూడా తన ఓటమికి ప్రచారంచేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ చావ్‌డా, జవహర్ కుమారుడు సుమారు వెయ్యిమంది బిజెపికార్యకర్తలతో తన ఫ్యాక్టరీలో రహస్య సమావేశం నిర్వహించారన్నారు. ఈసభలోనే చావ్డాకుమారుడు కార్యకర్తలను కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారని, తన తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకుందామని పిలుపు ఇచ్చాడని లాద్వాని తన ఫిర్యాదులో వివరించారు. జవహర్‌చావ్డా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంనుంచి లాదాని చేతిలోనే ఓటమి పాలయ్యారు. ఇపుడు అదే కక్షతో తన ఓటమికి తండ్రీకొడుకులు పనిచేసారని లాదాని రాష్ట్ర బిజెపి హైకమాండ్‌కు ఫిర్యాదు చేసారు.



## బిజెపి నేతపై లైంగిక వేధింపుల కేసు



**బెంగళూరు, మే 11:** కర్ణాటకలో ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులతో జెడిఎస్ సతమతం అవుతుంటే ఇపుడు బిజెపికి కూడా అదే సమస్య వచ్చిపడింది. బిజెపి నాయకుడు దేవరాజె గౌడ ఒకదళిత మహిళపై గడచిన పదినెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆ మహిళ ఫిర్యాదుచేయడంతో దేవరాజును కూడా పోలీసులు అదుపులోకితీసుకున్నారు. హసన్ పోలీస్‌స్టేషన్‌లో గత ఏప్రిల్1వ తేదీనే పోలీసులు కేసునమోదుచేసారు. ప్రజ్వల్‌రేవణ్ణ సెక్స్‌కుంభకోణాలు వెలుగులోకి రావడంతో ఇపుడు దేవరాజ్‌గౌడ కేసు కూడా వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా దళిత మహిళ గౌడపై ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదుచేసారు. చిత్రదుర్గలో అదుపులోనికి తీసుకున్న పోలీసులు హసన్‌కు తీసుకువచ్చి కేసు విచారణచేస్తున్నారు. గతంలో ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల గురించి ఇదే దేవరాజ్ బిజెపి నాయకత్వానికి ఫిర్యాదులుచేస్తూ హసన్ టికెట్‌మళ్లీ ఆతడికే ఇవ్వవద్దని కూడా పార్టీ హైకమాండ్‌ను హెచ్చరించారు. తన ఆస్తుల అమ్మకానికి సంబంధించి సాయం చేస్తానని నమ్మబలుకుతూ దేవరాజ్ గడచిన పదినెలలుగా తనపైలైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమహిళ ఆరోపించింది. ఆమహిళ భర్తకూడా గౌడపై ఫిర్యాదుచేస్తూ తన ఇంట్లోకిచొరబడి దూషిస్తూ తనను బెదిరించారని వేరొక ఫిర్యాదుచేసాడు. రహస్యప్రాంతాలకు తీసుకువెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడేవాడని, ధిక్కరించిన వారిని చంపేస్తానని, కుటుంబాన్ని హతమారుస్తానని బెదిరించేవాడని ఈ దళిత భార్యాభర్తలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.


## 'పోల్' పదనిసలు



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సమాజ్‌వాది పార్టీఅధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకంలేనివారితో పొత్తు పెట్టుకోను

### ఎన్డీయేలో చేరాలన్న మోడీకి పవార్ స్పందన..



**ముంబై, మే 11:** నకిలీ ఎన్సీపీ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై ఎన్సీపీ (శరద్ చంద్ర పవార్) చీఫ్ శరద్‌పవార్ స్పందించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారితో(బీజేపీ) తాను ఎప్పటికీ పొత్తుపెట్టుకోనని స్పష్టం చేశారు. మహారాష్ట్రంలోని సందూర్ బార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో విలీనమై ఉనికి కోల్పోవడంకన్నా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో చేతులు కలపాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీయేలో చేరాలని తెలిపారు. 'గత 40-50 ఏళ్లుగా మహారాష్ట్రకు చెందిన ఓ ప్రముఖ నాయకుడు (శరద్ పవార్) రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. బారామతి లోక్‌సభ స్థానంలో పోలింగ్ తర్వాత ఏమవుతుందో అని ఆయన ఆందోళన చెందుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. జూన్ 4 అనంతరం చిన్నపార్టీలు మనుగడ కోసం కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఆయన అంటున్నారు' అని మోడీ తెలిపారు. నకిలీ ఎన్సీపీ, నకిలీ శివసేన ఇదే ఆలోచనతో ఉన్నట్లు శరద్‌పవార్, ఉద్ధవ్ ఠాక్రేల పార్టీల గురించి ఎద్దువా చేశారు. దీనిపై శరద్ పవార్ మాట్లాడుతూ మోడీ ఆఫర్‌ను తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. తాను గాంధీ-నెహ్రూ భావజాలాన్ని ఎన్నడూ వదులుకోనని, ముస్లిం వ్యతిరేక విధానాలు అవలంభించే వారితో చేతులు కలపనని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, బీజేపీ నేతల్లో ఓటమి తాలుకు భయం కన్పిస్తోందని, అందుకే తన ప్రసంగాన్ని మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ తమపై వస్తున్న ప్రతికూలతను మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. మోడీ పాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఇందుకు సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, హేమంత్‌సొరెన్‌లను అరెస్టు చేసిన ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. 'కేజ్రీవాల్, సొరెన్‌లను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కినెట్టారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం పాత్ర లేకుండా ఇదిసాధ్యం కాదు. ప్రజాస్వామ్యం వ్యవస్థపై వారికి ఎంత విశ్వాసం ఉందో ఇది తెలియజేస్తోంది. ప్రధానమంత్రి మోడీ ఇటీవలి ప్రసంగాలు వర్గాల మధ్య చీలికలు సృష్టించేలా ఉన్నాయి. మోడీ ప్రసంగాలు ప్రధాని పదవికి తగినవి కావు. ఇది దేశానికి ప్రమాదకరం. శివసేన(యూబీటీ), ఎన్సీపీలను నకిలీ అని విమర్శించడం సరి కాదు. డూప్లికేట్ అని పిలిచే హక్కు ఆయనకు ఎవరిచ్చారు? అని శరద్ మండిపడ్డారు.

## వరుణ్ సమర్థుడైన నాయకుడు: మేనకా గాంధీ

**న్యూఢిల్లీ, మే 11:** తన కుమారుడు వరుణ్ గాంధీ సమర్థుడైననాయకుడని ఆయన తల్లి మేనకా గాంధీ స్పష్టం చేశారు. అతడిపై తనకు విశ్వాసం ఉందన్నారు. కొందరు ఎంపీలు అయి రాజకీయ నాయకులవుతారు. మరి కొందరు ఎంపీ అవకుండానే రాజకీయ నాయకులవుతారన్నారు. అందుకు మాజీ ప్రధాని చంద్రశేఖర్ అంశాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో పిలిబిత్ లోక్‌సభస్థానాన్ని వరుణ్ గాంధీకి బీజేపీ అగ్రనాయకత్వం కేటాయించలేదు. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్ ఏమిటంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకాగాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు. అయితే పార్టీ నిర్ణయాన్ని తాను వ్యతిరేకించనని గౌరవిస్తానని ఆమె తెలిపారు. ఎన్నికల బరిలో ఎవరిని అభ్యర్థులుగా నిలపాలనేది పార్టీ నిర్ణయిమన్నారు. సుల్తాన్‌పూర్ నుంచి మరోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం పట్ల మేనకా గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవచేసుకునే అవకాశం తనకు కలిగిందన్నారు. ఇక సుల్తాన్‌పూర్ పొరుగున



ఉన్న రాయ్‌బరేలీ నుంచి బరిలో దిగిన రాహుల్‌గాంధీ స్పందించేందుకు ఆమె నిరాకరించారు. అలాగే రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రో ఇటీవల చేసిన వారసత్వ పన్ను వ్యాఖ్యలపై మేనకాగాంధీ స్పందించారు. ఈ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో వరుణ్ గాంధీ పిలిబిత్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికల్లో ఆ లోక్‌సభ స్థానాన్ని మరొకరికి బీజేపీ కేటాయించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకా గాంధీ పైవిధంగా స్పందించారు.

## ఇండోర్‌లో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ 'నోటా' ప్రచారం

**న్యూఢిల్లీ, మే 11:** ఇండోర్ లోక్‌సభ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఆ తర్వాత బిజెపిలో చేరడం వంటి గాయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ బిజెపి, ఎన్డీయే కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పేందుకు కసరత్తులుచేస్తోంది. అధికార పార్టీకి గట్టిషాక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇపుడు నోటాపై ఫోకస్ పెట్టింది. 1989 తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇండోర్ నియోజకవర్గం గెలుచుకున్న సందర్భంలేదు. ఓటర్లపరంగా భారీ సంఖ్యలో ఉంది. వైశాల్యం కూడా ఎక్కువే. ఈసారి కనీసం అభ్యర్థిని దించే పరిస్థితుల్లో కూడా పార్టీ లేదు. బిజెపి నామిని సిట్టింగ్ ఎంపి శంకర్ లాల్వానీ పోటీకి దిగితే కాంగ్రెస్ ఈసారి అక్షయ్‌కాంతిబామ్‌కు టికెట్ ఇచ్చింది. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు రోజు అనూహ్యంగా అభ్యర్థి పోటీనుంచి తప్పుకోవడంతో ఇపుడుకాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యాడు. పార్టీ గుర్తుపై పోటీచేసేందుకు ప్రత్యామ్నాయ అభ్యర్థికి అవకాశం లేకపోవడం, హైకోర్టు కూడా తిరస్కరించడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ నోటా ప్రచారం చేపట్టింది. ఇప్పటికీ ఇండోర్‌లో 13 మంది





అభ్యర్థులు పోటీలో ఉన్నా వారెవ్వరూ బిజెపి అభ్యర్థికి పోటీ ఇవ్వలేరని తేలడంతో కాంగ్రెస్ పార్టీప్రధానంగా నోటా ప్రచారంచేపట్టింది. నాలుగోదశ ఎన్నికల్లో అంటే సోమవారం పోలింగ్‌లో ఇండోర్‌నియోజకవర్గం కూడా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ జీతూ పట్వారి మాట్లాడుతూ పార్టీ ఇతర అభ్యర్థులు ఎవ్వరికీ మద్దతివ్వదని, అందువల్ల ప్రజలను నోటాకే వేయాలని ప్రచారంచేస్తూ బిజెపిని శిక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌వర్మ, మరో సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు శోభా ఓఝా కూడా ఇదేవిధంగా నోటాకు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఎన్నికలసభలో తడబడిన బీహార్ సిఎం నితీష్‌కుమార్



**హాజీపూర్, మే 11:** సార్వత్రిక ఎన్నికల సమరంలో నాయకుల చేసే ప్రసంగాల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ సీఎం నితీష్‌కుమార్ ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్‌కు మద్దతుగా జరిగిన ఎన్నికల సభ లో చిరాగ్‌జీని గెలిపించండి అనడానికి బదు లుగా దివంగత కేంద్రమంత్రి చిరాగ్‌తండ్రి రామ్‌విలాస్‌జీని గెలిపించండి అంటూపిలుపు నిచ్చారు. దీనితో అటు సభికులు, ఇటు వేదికపై ఉన్న నాయకులు కూడా అవాక్కయ్యారు. దీనితో తన పొరపాటును తెలుసుకుని సరిదిద్దుకునే యత్నం చేసిన నితీష్‌కుమార్ రామ్‌విలాస్ తదుపరి తరం యువనేత చిరాగ్‌పాశ్వాన్‌ను ఈసారి మీరు ఓటువేసి ఆశీర్వదించాలంటూ మరో సారి పిలుపునిచ్చారు. 2020సంవత్సరంలో రామ్‌విలాస్ చనిపోయిన తర్వాత ఆసీటులో ఆయన సమీ పబంధువు పశుపతి పరాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎల్జేపిలో చీలిక రావడం ఆపై చిరాగ్‌పాశ్వాన్ మోడీకే మద్దతు ప్రకటించి ఎన్డీయేకే విధేయునిగా మారాడు.

# కాంగ్రెస్ గెలుపు కోసం సిపిఎం ఇంటింటి ప్రచారం

## భువనగిరి తప్ప మిగిలిన 16 నియోజకవర్గాల్లో

## కాంగ్రెస్ నేతలు లేకుండానే స్వతంత్రంగా క్యాంపెయిన్

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీపీఎం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తోంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో సీపీఎం పోటీ చేస్తుంది. అయితే భువనగిరి మినహా మిగిలిన 16 పార్లమెంట్ నియోజకవర్గాల్లో సీపీఎం కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తోంది. 16 నియోజకవర్గాల్లో కాంగ్రెష్ నేతలు, అక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులతో సంబంధం లేకుండా ప్రచారం నిర్వహిస్తున్నారు. భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి సీపీఎం కూడా పోటీ చేస్తోంది. దీంతో కాంగ్రెస్‌తోపాటు సీపీఎం కూడా సపరేట్‌గా ప్రచారం నిర్వహిస్తోంది. సీపీఎంని భువనగిరిలో విత్‌డ్రా చేసుకొని తమకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయితే అందుకు సీపీఎం నేతలు అంగీకరించలేదు. భువనగిరి మినహా మిగిలిన 16 నియోజకవర్గాల్లో మతోన్మాద బీజేపీని ఓడించడానికి కాంగ్రెస్‌కి మద్దతు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన చర్చల్లో భాగంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ఆ తరువాత నుంచి భువనగిరిలో సీపీఎం స్వతంత్రంగా గెలుపు కోసం ప్రచారం నిర్వహించుకుంటోంది. మిగిలిన 16 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కి మద్ధతుగా ప్రచారం నిర్వహిస్తోంది.

కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్ధతుగా ప్రచారం నిర్వహించుకోవడానకి సీపీఎం నేతలు ప్లాన్ చేసుకొని కాంగ్రెస్ నేతలకి చెబుతున్నారు. వారు ఏ రోజు ఎక్కడ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారో చెబితే.. ఆ ప్రాంతంలో ఉండే కాంగ్రెస్ నేతలు సీపీఎం వారితోపాటు ప్రచారంలో ఉంటున్నారు. వారు ప్రచారం నిర్వహించే ప్రాంతానికి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి వీలైతే వచ్చి ప్రచారంలో సీపీఎం నేతలతోపాటు పాల్గొంటున్నారు. వీలు కాకపోతే సీపీఎం నేతలే ఇంటింటి ప్రచారంలో నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. నల్గొండ, ఖమ్మం, సికింద్రాబాద్, వరంగల్, పెద్దపల్లి, మహబూబాబాద్, మల్కాజ్‌గిరి తదితర 16 నియోజకవర్గాల్లోనూ సీపీఎం నేతలే స్వతంత్రంగా ప్లాన్ చేసుకొని కాంగ్రెస్‌కి మద్ధతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మతోన్మాద బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా సీపీఎం ప్రచారం నిర్వహిస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో సీపీఎం భాగస్వామిగా ఉన్న నేపథ్యంలో బీజేపీ ఓటమికి తమ వంతుగా కాంగ్రెస్‌కి మద్ధతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# బిజెపి కుట్రలకు భారత్ బలి

## రిజర్వేషన్‌రహిత దేశంగా మారితే సామాజికన్యాయం సాధ్యం కాదు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రిజర్వేషన్‌రహిత దేశంగా మార్చాలని బిజెపి కుట్రలు చేస్తున్నదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపిస్తూ ఎన్నికలవేళ తెలంగాణ ప్రజలకు వీడియో సందేశం పం పారు. సామాజికన్యాయం జరుగాలంటే సాంఘికంగా ఆర్థికంగా బలహీనులకు రిజర్వేషన్ ఉండాలని ఆయన అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జరుగుతున్న ఎన్నికలని ఆయన ప్రజలను అప్రమత్తం చేశారు. అంబేద్కర్ గొప్పగా రాజ్యాంగాన్ని రాశారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు మైనార్టీలకు అంబెద్కర్ రిజర్వేషన్ ఇవ్వడంవల్లే ఎదిగారని ఆయన అన్నారు. రాజ్యాంగం మార్చే కుట్రను వంచించేందుకు 'చెయ్యి' ఎత్తి ఓటెత్తాలని కోరారు. ప్రపంచ దేశాలతో పోటిపడాల్సి న భారత్ బిజెపి కుట్రలకు బలి అవుతోందని ఆయన ఆవేదన చెందారు.

# విభజన హామీలు అమలుచేయని బిజెపి

## పదేళ్ల కన్నీళ్లను యాదుంచుకుందాం.. ప్రజాద్రోహుల పాలన

## అంతం చేద్దాం: ట్విట్టర్‌లో కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** పది సంవత్సరాల్లో కేంద్రంలోని బిజెపి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ వేదికగా ఎండగట్టింది. తెలంగాణకు విభజన హామిలు అమలు చేయకపోగా కేంద్రం నుంచి రావాల్సి న నిధులు కూడా ఇవ్వకుండా కేవలం గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చిందని వినూత్నంగా బిజెపి నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. తెలంగాణ ప్రజలు కట్టిన పన్నులలో సరైన వాటాను కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు అడిగితే గాడిదగుడ్డు ఇచ్చిందని కాంగ్రెస్‌పార్టీ విమర్శించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, కాజిపేట రైల్వేకోచ్ వంటి విభజన హామిలు అమలు చేయలేదు. ఐటిఐఆర్ ఇండస్ట్రీయల్ పార్కు, హైదరాబాద్ ఇండస్ట్రీయల్‌న కారిడార్ రాకపోవడం కరీంనగర్ వరంగల్ స్మార్ట్ సిటి నిధులు ఆగిపోవడం పార్టీ ప్రస్తావించింది. యువత భవితకోసం ఐఐటి, మెడికల్ కాలేజిలు ఐఐఎం ఎఐడి విద్యాలయాలు నవోదయ కేంద్రీ య విద్యాలయాలు తెలంగాణకు మంజూరు చేయ కుండా బిజెపి అన్యాయం చేసిందని కాంగ్రెస్ ట్వీట్ చేసింది. పదేళ్ల కన్నీళ్లు యాదించుకుందాం ప్రజాద్రోహుల పాలన అంతం చేద్దాం అంటూ హస్తం గుర్తుకు ఓటు వేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం అని రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు.

# బాలానగర్ చౌరస్తాలో భారీగా మద్యం పట్టివేత

## గోవా నుంచి రాజమండ్రికి తరలిస్తున్నట్లు అనుమానం

## రూ. 2.07 కోట్ల విలువైన మద్యం

## పోలీసులపై డిఎస్పీ వెంకటేశ్వర్లు ప్రశంసలు




మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ వెంకటేశ్వర్లు

**బాలానగర్, మే 11, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో పెద్దఎత్తున మద్యం పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బాలానగర్ మండల పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వ హించి పట్టుకున్నారని మహబూబ్‌నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు పూర్తి వివరాలు మీడియాకు తెలిపారు. గోవా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి ఓ లారీ ద్వారా అక్రమ మద్యం రవాణాకు పథకం పన్నారని తెలిపారు. దీనిపై అడ్డాకుల ఎస్సైకి సమాచారం రావడంతో స్థానిక పోలీసులను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో బాలానగర్ ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో లారీ డ్రైవర్ లారీ ఆపి దిగి పారిపోవడానికి య త్నించడంతో పోలీస్ సిబ్బంది వెంబడించి పట్టుకు న్నారు. డ్రైవర్‌ను విచారిస్తే మద్యాన్ని తరలిస్తున్న విషయాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. లారీలో 2000ల మద్యం కాటన్‌లు ఉన్నాయని, 18వేల పైగా లీటర్ల లిక్కర్‌ను స్వాధీనపరచుకున్నామని తెలిపారు. వీటి విలువ రెండు కోట్ల ఏడు లక్షలు 36 వేల రూపాయలు ఉంటుందని, ఇద్దరు వ్యక్తులు దొరికారని తెలిపారు. గోవా నుంచి మద్యం వస్తుందని చెప్పారని, గోవా నుంచి వచ్చిన డ్రైవర్లు బెల్గాం వద్దకు వచ్చి వెళ్లిపోయారని వివరిం చారు. బెల్గాం దగ్గర ఇప్పుడు పట్టుబడ్డ వీరికి అప్పజెప్పడం జరిగిందన్నారు. వీరు రాజమండ్రి దగ్గరికి వచ్చాక ఫోన్ చేయ మన్నారని అక్కడికి వేరేవాళ్లు వచ్చి తీసు కుపోతారని చెప్పారు. ఇందులో రాజకీయ కోణం ఉందా మరే ఇతర కారణాలు ఉన్నాయో, విచారణ పూర్తయిన తర్వాత తెలుస్తుందని తెలిపారు. త్వరలో అందరిని అరెస్టు చేస్తామని, ఆ తర్వాత మీడియా ద్వారా అన్ని విషయాలు వెల్లడిస్తామని డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరించారు.

### స్థానిక పోలీసులు.. ఎక్సైజ్ డిపార్టుమెంట్

### సంయుక్త ఆపరేషన్ : ఆర్.కిషన్

స్థానిక పోలీసులు ఎస్సై తిరుపాజీ వారి సిబ్బంది సహకారంతో పాటు రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్ మెంట్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ సిబ్బంది జాయింట్ యాక్షన్‌తోనే ఇంత భారీ మద్యం పట్టుబడడం జరిగిందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబి షనర్, ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఆర్.కిషన్ తెలిపారు. శనివారం ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపాజీతో కలసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. విశ్వసనీయ సమా చారం ప్రకారం గోవా నుంచి ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి వరకు మద్యాన్ని రవాణా చేస్తున్నట్లు, మద్యాన్ని తరలిస్తున్న వెహికల్ నంబర్ ఇన్ఫర్మేషన్ తమకు రావడంతో బాలానగర్‌లో దాడులు చేసి పట్టుకోవడం జరిగిందని వివరిం చారు. 2000ల మద్యం డబ్బాలు ఉన్నాయని అందులో గ్రీన్ రాయల్, రాయల్ క్వీన్, రాయల్ బ్లూ మద్యం బాటిళ్లు ఉన్నాయని తెలిపారు. డ్రైవర్లు లాల్ భరత్‌రావు, ఉద్దవ్ పాండులు గోవాకు చెందిన వారన్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ ఫేక్ ప్రచారం చేస్తోంది

## రాష్ట్ర ఎన్నికల అధికారికి వికాస్‌రాజ్‌కు కొండా సంగీతారెడ్డి ఫిర్యాదు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తెరదీశారని కొండా సంగీతారెడ్డి మండిపడ్డారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ఎలాగైనా ఓడించేందుకు నీచ రాజకీయాలు మొదలు పెట్టిందని, అందులో భాగంగానే కొండ విశ్వేశ్వర్‌రెడ్డి కమలం పువ్వు గుర్తు ఈవిఎంపై రెండవ స్థానంలో ఉండగా, నాలుగవ స్థానంలోని కొండావిశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలంటూ ఫేక్ న్యూస్ సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. చేవెళ్ల ప్రజలను అయోమయానికి గురి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి తెరలేపింది. ఈ విషయాన్ని గమనించిన బిజెపి కాంగ్రెస్ కుట్రలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీతరెడ్డి స్వయంగా బిఆర్‌కెఆర్ భవన్‌కి వెళ్లి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే అడ్డుకోవాలని కుట్రలు కారణమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి చర్యలు కోవాలని ఆమె కోరారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థికి అసలు ఎలక్షన్ కమిషన్ నాలుగవ స్థానాన్ని కూడా కేటాయించలేదని కొండా సంగీతా రెడ్డి స్పష్టం చేశారు.



సదస్సులో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో చిన్న శ్రీశైలంయాదవ్, వేముల వెంకటేష్ తదితరులు

# ఇండియా కూటమికి 130 బిసి కుల సంఘాలు మద్దతు

## బిసిల కులగణనే మన సమస్యలకు పరిష్కారం

## బిజెపి బిసిల ద్రోహి: జాజుల శ్రీనివాస్‌గౌడ్ ధ్వజం

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 11, ప్రభాతవార్త:** బిసిల కులగణన చేస్తామని, మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పిస్తామని, రిజర్వేషన్‌లపై సిలీంగ్ ఎత్తివేస్తామని కా ంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన నేపథ్యంలో ఇండియా కూటమికి 130 బిసి సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. లోక్ సభ ఎన్నికలు రెండు కూట ముల మధ్య జరుగుతున్నవి ఈ ఎన్నికలు కావని, ఇవి మండల్ కమండల్ వారసుల మధ్యన రిజర్వేషన్‌లు రక్షించేవారు, రిజర్వేషన్‌లు రద్దు చేసే వారి మధ్య జరుగుతున్న ఎన్ని కలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన బిసిలకు విజ్ఞప్తి చేశారు. బిసి కుల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో శనివారం ఫతే మైదాన్ క్లబ్‌లో 'సమగ్ర కులగణన-రిజర్వేషన్‌ల పెంపుపై' అనే అంశపై జరిగిన సదస్సులో ఆయన మాట్లా డారు. ఈ సదస్సుకు బిసి కుల సంఘాల జెఎసి ఛైర మ్‌న్ చిన్న శ్రీశైలంయాదవ్ అధ్యక్షత వహించారు. జాజుల మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బిసిలు ఉన్నారని, వారికి ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పారీకి మద్దతు ఇస్తున్నామని, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు నడ్డా బిసిల గురించి పట్టిం చుకోవడం లేదని, ఓబిసికి చెందిన మోడీ బిసిలను విస్మరిస్తున్నారని, ముస్లింల రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని ప్రకటిస్తున్నారని, వారికి దమ్ముంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు రద్దు చేయాలని సవాల్ విసిరారు. చిన్న శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ బిసిలు ఐక్యంగా ఉంటేనే డిమాండ్ల సాధ్యం అవుతాయన్నారు. ఈ సదస్సులో వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్, ప్రొఫెసర్ ఎం.బాగయ్య, పూసల శ్రీనివాస్, బాలకృష్ణనాయి, అంబాల నారాయణగౌడ్, డొమ్మాట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తోంది

## ఆరు గ్యారంటీలు అమలు చేయలేని స్థితిలో ఉన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కనీస అవగాహన లేకుండా, క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఇలాంటి అబద్దాలను ప్రచారం చేస్తున్న విషయం స్పష్టంగా అర్థమవుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా మీ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మీ రాష్ట్ర పార్టీకి సూచించాలని కోరుతున్నామన్నారు. ఈహామీలను మీరు అమలు చేయడంపై దృష్టి పెట్టకుండా పార్లమెంటు ఎన్నికల కోసం అబద్దపు హామీలు ఇవ్వడం, మీ బాధ్యతల నుంచి తప్పించుకోవడమే అని అర్థమవుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు చేస్తున్న అసత్యపు ప్రచారాల నుంచి ప్రజలను అప్రమత్తం చేయడం నాకర్తవ్యం, నా బాధ్యత అందుకే ఈ సుదీర్ఘ లేఖను తెలంగాణ ప్రజలకు అందజేస్తున్నారనన్నారు.

కొద్దిరోజుల క్రితం జాతీయ మేనిఫెస్టోలో ప్రకటనలో భాగంగా తెలంగాణాకు ప్రత్యేకంగా మీరు హామీలు ఇవ్వడం, గత 10 ఏళ్లలో తెలంగాణాకు మోడి ప్రభుత్వం దాదాపు రూ.9లక్షల కోట్ల సహకారం అందించిన విషయం తెలిసి ఉండీ మీ పార్టీ ప్రకటనల్లో తెలంగాణకు మోడి ప్రభుత్వం ఏం చేయలేదంటూ విమర్శలు చేయడం, మీ పార్టీని మరింత దిగజార్చేలా ఉన్నాయి. ప్రజలను అవమానించేలా ఉన్నాయి. ఎందుకంటే వీటిలో చాలా హామీలను ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఇప్పటికే అమలు చేసింది. మరికొన్నింటిని అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఆరుగ్యారెంటీలు, 420 వాగ్దానాలు అమలు చేయలేని మీరు తెలంగాణ ప్రజల దృష్టిలో ఈ లేఖ ద్వారా మీ పార్టీ విశ్వసనీయతరాహిత్యాన్ని తెలంగాణ ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నారు.

73,74వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు నేరుగా ప్రభుత్వం నేరుగా నిధులు ఇస్తుందని, సౌర విద్యుత్ సామార్థ్యాన్ని వినియోగిం చుకోవడం ద్వారా ప్రతి ఇంట్లో విద్యుదుత్పత్తి జరిగేలా చర్యలు, ఇంటర్నేషనల్ కల్చరల్, ఎంటర్‌టైన్‌మెంట్ హబ్, సమ్మక్క-సారక్క మేడారం జాతరకు జాతీయ హోదా, ఐటిఐఆర్, ఖాజీపేట రైల్వేకోచ్, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, డ్రైపోర్టు స్థాపన, హైదరాబాద్‌లో ఐఐఎం, ఐఐఎఫ్‌టి, హైదరాబాద్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు, వైద్య ఏర్పాటు, భద్రాచలం ఆలయం అభివృద్ధి, ఏపిలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడం, రామగుండం- మణుగూడరు రైల్వేలైన్ ఏర్పాటు, తెలంగాణలో కొత్త సైనిక పాఠశాలల ఏర్పాటు, కేంద్రీయ విశ్వ విద్యాలయాల సంఖ్యలో పెంపు, రెట్టింపైన నవోదయ విశ్వవిద్యాలయాలు, తెలంగాణలో కొత్త విమానశ్రయాల ఏర్పాటు, జాతీయ విమానయాన విశ్వవిద్యాలయం ఏర్పాటు తదితర అంశాలను ప్రస్తావిస్తూ రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

# మోడీ హఠావో దేశ్ బచావో

## అదానీ, అంబానీకి రూ.16లక్షల కోట్ల రుణమాఫీ చేసిన బిజెపి

## స్పెషల్ స్టేటస్ ఇస్తానని ఎపిని మోసం చేసిన మోడీ

## కెసిఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు : విహెచ్

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** మోడీ హఠావో దేశ్ బచావో అని ప్రజలు ముక్త కంఠంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అంటున్నారని కాంగ్రెస్ సీని యర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ దేశం నుంచి ముస్లింలను వెల్ల గొట్టాలని బిజెపి కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మోడీ అమిత్‌షాలు రాజ్యాం గాన్ని మార్చాలని చూస్తుంద్రు అని చెప్పారు. మోడీ తిరుపతి వెంకన్న సాక్షిగా స్పెషల్ స్టేటస్ ఇస్తానని ఆంధ్రప్రదేశ్‌ను కూడా మోసం చేసిండని ఆయన అన్నారు. ఈసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొని రావడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు చేయూత ఇవ్వాలని ఆయన కోరారు. రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతుండు అని ఆయన జోస్యం చెప్పారు. మోడీ కులగణ చేయమంటే వెనుకఅడుగు వేస్తడు ఆయన రిజర్వేషన్ ఎత్తివేసేందుకు కట్టుబడి ఉన్నడు అని విహెచ్ ఆపాదించారు. మోడీ ఏమైనా అమితాబచనా టికెట్లు కొని ఆయన మీటింగ్‌లకు వస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నారు అని హన్మంతరావు ఎద్దేవాన చేశారు. మణిపూర్‌లో మహిళలను హింసించినా చంపినా అక్కడకు వెళ్లలేదని విమర్శించారు. అదానీ, అంబానీకి రూ. 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని ఆయన తెలిపారు. పేద రైతులకు రుణ మాఫీ చేయలేదని ఎత్తిచూపారు. కాంగ్రెస్ 70వేల కోట్ల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. కెసిఆర్ త్రిపుల్ తలాఖ్ ఆర్టికల్370కి మద్దతు ఇచ్చినారని బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందం బయటపడిందని ఆయన తెలిపారు. కెసిఆర్ పదేళ్లలో తెలం గాణను అప్పులకుప్పగా మార్చారని ఈసారి తెలంగాణలో కాంగ్రెస్‌కు 14 సీట్లు వస్తాయని ఆయన తెలిపారు. నేను సచ్చే వరకు కాంగ్రెస్‌లో ఉంటాను, కాంగ్రెస్ కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు.

# ప్రాంతీయ పార్టీలకే బిజెపిని ఎదుర్కొనే సత్తా




మైనారిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి కెటిఆర్

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కమల దళానికే లాభం

## మైనారిటీల సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 11, ప్రభాతవార్త:** బీజేపీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని, ఆ సత్తా ప్రాంతీయ పార్టీలకే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటించారు. శనివారం ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా ముషీరాబాద్ కౌశిక్ ఫంక్షన్‌హాల్ నందు మైనారిటీల సమావేశం నిర్వహించారు. కేటీఆర్ మాట్లాడుతూ ఎక్కడైతే ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయో అక్కడ మోడీ ఆటలు సాగవని, తెలంగాణలో 10, 12 సీట్లు ఇస్తే కేసీఆర్ రాజకీయాలను శాసిస్తారని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటువేస్తే అది బీజేపీకే మేలు జరుగుతుందని, మీకే నష్టం కలుగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ వాళ్లు బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తున్నారని, మా మధ్య స్నేహం ఉంటే 50 రోజులుగా మా చెల్లెలు జైలులో ఉంటుందా అని ప్రశ్నించారు. ఒక్క కాంగ్రెస్ లీడర్ అయినా, వాళ్ల పిల్లలు అయినా జైళ్లలో ఉన్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ పోటీలో ఉన్న దానం నాగేందర్ మొన్న బీఆర్ఎస్‌లో ఉన్నాడు, ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నాడు, అలాంటి వ్యక్తి రేపు బీజేపీకి పోడని గ్యారంటీ ఏమిటన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సలీం, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎప్ సెట్-2024 పరీక్షలు

## ఇంజినీరింగ్ పరీక్షలకు 94 శాతం హాజరు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్- 2024కి సంబంధించిన పరీక్షల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న పరీక్షలు శనివారంతో ముగిశాయి. మూడు రోజులపాటు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు ఎప్ సెట్- 2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలం గాణతో పాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్- 2024 పరీక్షలు జరిగాయి. శనివారం జరిగిన పరీక్షలకి 94శాతం మంది విద్యార్థులు హాజర య్యారు. ఇఎపి సెట్-2024కి ఇంజి నీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజినీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. శనివారం జరిగిన ఇంజనీరింగ్ పరీక్షకి తెలంగాణ నుంచి 40,684 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 38,804 మంది హాజ రయ్యారు. ఏపీలో 10,128 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 9170 మంది హాజరయ్యారు. మొత్తంగా శనివారం జరిగిన పరీక్షకి 50,812 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 47,974 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 94.4 మంది హాజరయ్యారు.

# ఎన్నికల విధుల హోంగార్డులతో కొత్వాల్ భేటీ

## సహచర పోలీసులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

**హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త:** జంటనగరాల్లో సోమవారం రెండు పార్లమెంట్ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల్లో బందోబస్తు చేసే హోం గార్డులతో సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఎన్నికల కోసం హోం గార్డులతోపాటు కర్ణాటక నుంచి వచ్చిన హోం గార్డులు ఉన్నారు. ఎనిమిది వేల మంది వరకు హోంగార్డులు సోమవారం ఎన్నికల్లో బందోబస్తులో పాల్గొననున్నారు. వీరంతా హైదరాబాద్ సిటీ పోలీసులతోపాటు ఇతర రాష్ట్రాల పోలీసులు, పారామిలటరీ బలగాలతో కలిసి విధులు నిర్వహించనున్నారు. సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన సమావేశంలో హోంగార్డులతో కొత్వాల్ భేటీ అయి వారికి దిశానిర్దేశం చేశారు. ఆదివారం సాయంత్రం వరకు పోలీసు బలగాలతో పాటు హోంగార్డులు కూడా ఎన్నికల డ్యూటీలో వెళ్లాల్సి వుందన్నారు. ఎక్కడా తేడా రాకుండా చూడాల్సి వుంటుందని, సహచర పోలీసులతో పాటు పౌర అధికారులతో సమన్వయంగా కలిసి వుండాలని కమిషనర్ కోరారు. ఎన్నికల వేళ ఆయా ప్రాంతాల పోలీసులతో కలిసి అసాంఘీక శక్తుల కార్యకలాపాలను నిరోధించడానికి తనిఖీలు చేయాల్సి వుం దని, పోలింగ్ రోజున ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొనేలా బందోబస్తులో పాల్గొనాలని కమిషనర్ కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గలాటా జరగకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్ మాన్, హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న హోంగార్డులకు సూచనలు చేస్తున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. ఫొటోలో శాంతిభద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, హెడ్‌క్వార్టర్స్ జాయింట్ సిపి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లలో మార్పులు రావు

## తెలంగాణను ఎటిఎంగా వాడుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డి

## బాబాసాహెబ్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించాం

## వనపర్తి బహిరంగసభలో కేంద్రమంత్రి అమిత్‌షా


సభలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**వనపర్తి ప్రతినిధి, మే 11, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల్లో 10 సీట్లకు పైగా గెలిస్తే అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంటు ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీల కులాలకు రిజర్వేషన్లు ఎత్తేస్తామని మార్ఫింగ్ వీడియోలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో భారతదేశంలో ఉండే కాశ్మీర్ ను ఆర్టికల్ 370 ని రద్దు చేసి భారతావనిలో విలీనం చేసి స్వేచ్ఛగా బ్రతికేందుకు కృషి చేశామన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తే చివరి శ్వాస వరకు కూడా భారతరత్న ఇవ్వలేదని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చి సముచిత గౌరవం ఇచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేసిందని అమిత్ షా చెప్పారు. సమావేశంలో మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజీ ఆచారి, ఎంపీ పోతుగంటి రాములు, పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, అప్సర్ భాష, బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, జడ్పి చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, జక్క రఘునందన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, జ్యోతి రమణ, ప్రభాకర్, ఎల్లలేని సుధాకర్, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసిలో కొత్తగా సౌర విద్యుత్ ప్లాంట్

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త :** తెలంగాణలోని ఎన్టీపీసీలో కొత్తగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆ సంస్థ అధికారులు శ్రీకారం చర్యలు చేపట్టారు. ఎన్టీపీసీలో 176 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ కొత్త సోలార్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్లాంట్ ఏర్పాటు విషయమై ఇటీవలే అధికారులు భూమి పూజ కూడా చేశారు. ఇప్పటికే 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు, 10 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఎన్టీపీసీ నిర్వహిస్తోంది. వీటికి అదనంగా తాజాగా మరో 176 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ విస్తరణ చేపట్టింది. దీనిలో భాగంగా 120 మెగా వాట్ల సర్ఫేస్ సోలార్ ప్రాజెక్టుతో పాటు, ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోనే 56 మెగావాట్ల ఫ్లోటింగ్ సౌర విద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మొత్తం 286 మెగా వాట్ల సోలార్ స్థాపిత సామర్థ్యానికి ఎన్టీపీసీ చేరుకుంటుందని సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం నమ్మొద్దు

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణమాదిగ, పెద్దపల్లి ఎంపి నేతకాని వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, మే 11,ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు , రాజ్యాంగం రద్దు చేస్తుందన్న ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎంపి నేతకాని వెంకటేష్ తో కలిసి మాట్లాడారు. తానుండగా రాజ్యాంగం మార్పు ఉండదని దేశ ప్రధాని మోదీ స్వయంగా చెప్పారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ట్రాప్‌లో పడొద్దని, ఎస్సీ,ఎస్టీ బిసి మేధావులను కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్లోబల్ ప్రచారం చేస్తుందని ..సిఎం రేవంత్‌రెడ్డి మొదలు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వరకు ఇవే మాటలు మాట్లాడుతూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మోదీ 2024లోనే కాదు..2029లో కూడా ప్రధాని కావాలని కోరుకుంటున్నా అన్నారు. రాజ్యాంగం కాపాడాలని మోదీ కోరుకుంటుంటే ..కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మల్లిఖార్జున ఖర్గేకు వయస్సు మీద పడి మతిపోయిందని..చేవేళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పారని అది ఏమైందని ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసిలకు మేలు జరుగుతుందన్న మందకృష్ణ కాంగ్రెస్‌లో బిసిలు ముఖ్యమంత్రి అయ్యే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరుపోగు శివకుమార్‌మాదిగ, ఎంఎస్‌పి హైదరాబాద్ కార్యదర్శి శివకుమార్, నవీన్,బట్ట శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త:** యావత్ రాష్ట్ర ప్రజలకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. ఓటు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికని చెప్పారు. నియం తృత్వ ధోరణికి చరమగీతం పాడాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. 5 నెలల క్రితం రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. మరింత అభివృద్ధి రాష్ట్రంలో జరగాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తరపున పోటీ చేసే అభ్యర్థులనీ ప్రజలు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ ముగియగానే రేషన్ కార్డులు అందజేస్తమన్నారు.. నూతన పెన్షన్లు మంజూరు చేయడమే కాకుండా, ఇప్పుడున్న పెన్షన్లు పెంచుతామన్నారు. ఆగస్టు నెలలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. జమ్మికుంట, సిరిసిల్లలో సీఎం ఎన్నికల ప్రచారం నిర్వహించారనీ, వాతావరణం సహకరించని కారణంగా కరీంనగర్ సభన రద్దు అయిందన్నారు.

# ప్రజల మధ్య చిచ్చుకు బిజెపి యత్నం

**పటాన్‌చెరు, మే 11, ప్రభాతవార్త:** మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా పటాన్‌చెరు ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహా, కొండా సురేఖ,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల,టీజీఐఐసీ చైర్మన్ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఈ సందర్భంగా పటాన్‌చెరు కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రచార రథంలో రోడ్ షో చేపట్టారు. ప్రచార రథంలో రేవంత్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం పటాన్‌చెరు అంబేద్కర్ సెంటర్ కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రస్తుతం జరుగుతున్న 18వ లోక్‌సభ ఎన్నికలు సంక్షేమం, అభివృద్ధి ప్రాతిపదికన జరగడం లేదని తెలిపారు. ఈ ఎన్నికలు రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన జరుగుతున్నాయని వివరించారు. మతాల మధ్య, మనుషుల మధ్య చిచ్చు పెట్టి కత్తులతో పోడుచుకునేలా బీజేపి కుట్రలు చేస్తుందని, విమర్శించారు. పటాన్‌చెరు ప్రాంతం ఒక మినీ ఇండియా అని, కులాలకు, అతీతంగా ఇక్కడి ప్రజలు కలిసి ఉంటారని చెప్పారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే నీలం మధు ఎంపీగా గెలవాలన్నారు. వైఎస్ హాయాంలో మెదక్ అభివృద్ధి జరిగిందని, మళ్లీ ఇప్పుడు ఉమ్మడి మెదక్ జిల్లాను అభివృద్ధి చేసే భాధ్యత తమదేనన్నారు. మొన్నటి వరకు బిఆర్ఎస్, బిజెపి వాళ్ళ ఎంపీలుగా ఉన్నారని, వాళ్లు మెదక్ ప్రాంతానికి, ఇక్కడి ప్రజలకు ఏం చేశారో ఒక్కసారి ఆలోచన చేయాలని ప్రజలకు సీఎం సూచించారు. మెదక్ జిల్లా రైతులను ముంచి,పోలీసులతో కొట్టించిన దుర్మార్గుడు బీఆర్ఎస్ అభ్యర్థి అని అన్నారు. వేల కోట్లు సంపాదించుకున్న ఆయన.. కేసీఆర్... హరిష్‌రావుకు వందల కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నాడని విమర్శించారు. ఎమ్మెల్సీగా కొనసాగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఇప్పుడు ఎంపీగా పోటీ చేస్తున్నాడన్నారు. పెగ్గు మీద పెగ్గ వేసినట్లు కుర్చీ మీద కుర్చీ వేసుకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి వచ్చిన మోదీ, అమిత్‌షా రామ చంద్రాపూరం వరకు మెట్రో విస్తరణకు నిధులు, మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధికి నిధులు, బయ్యారం, ఉక్కు కర్మాగారం గురించి ప్రస్తావిస్తారనుకున్నామని, ఇవేమి ఇవ్వకుండా హిందూ,ముస్లీంల మధ్య కొట్లాట పెట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలు కత్తులతో పొడుచుకుని రక్తం చిందించాలని చూస్తున్నారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలవాలన్నారు. ఇందిరమ్మ గెలిచిన మెదక్ నుంచి నీలం మధును బరిలోకి దించామని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ కేసు గెలవాలన్నా ముదిరాజ్‌లను బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ-ఏ లోకి మారాలన్నా నీలం మధును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి బీజేపిపై విమర్శల గుప్పించారు. పటాన్‌చెరు అభివృద్ధి కావాలంటే నీలం మధును గెలిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు రావాలంటే నీలం మధు ఢిల్లీలో ఉండాలని సీఎం పేర్కొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్న పార్టీని తరిమికొట్టండి

## బిఆర్ఎస్, బిజెపికి గుణపాఠం చెప్పండి

## పటాన్‌చెరు బహిరంగసభలో సిఎం రేవంత్‌రెడ్డి

### నన్ను గెలిపించండి..ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రజలను కోరారు. పటాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ పోటి నుండి పోటి చేసే అవకాశం కాంగ్రెస్ అధిష్టానం తనకు కల్పించిందన్నారు.

# 75 యేళ్లు నిండుతున్నాయ్.. మోడీని మార్చి అమిత్‌షా వస్తారా?

## బిజెపి అధికారంలోకి వస్తే యుపి సిఎం యోగి ఔట్

## ఎన్నికల ర్యాలీల్లో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 11:** బెయిల్‌పై విడుదలయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భారతీయ జనతాపార్టీ, ప్రధానిమోడీపై విమర్శలతో ధ్వజమెత్తారు. వచ్చే ఏడాదికిమోడీకి 75 ఏళ్లు నిండుతాయని అప్పుడు పదవీవిరమణ చేస్తారా?ప్రధానిగా ఎవరు ఉంటారని ప్రశ్నించారు. శనివారం ఆయనమాట్లాడుతూ ఇండియా బ్లాక్‌ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపి అడుగుతోందని, మరి వారిప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపిని నేను అడుగుతున్నానని ఆయన ప్రశ్నించారు. 2025 సెప్టెంబరు 17న మోడీకి 75 ఏళ్లు నిండుతాయని కేజ్రీవాల్‌అన్నారు. 75 ఏళ్ల తర్వాత బిజెపిలోని నేతలు రిటైర్‌కావాలన్న నిబంధన మోడీ పెట్టారని ఎల్‌కే అద్వానీ, ఎంఎంజోషి, సుమిత్రా మహాజన్,యశ్వంత్‌సిన్హాలు రిటైర్‌అయ్యారని, అలాగే వచ్చే ఏడాది సెప్టెంబరు 17న మోడీ రిటైర్ కాబోతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకివస్తే మొదట యుపి సీఎంయోగి ఆదిత్యనాథ్‌ను తొలగిస్తారని ఆ తర్వాత అమిత్‌షాను దేశానికి ప్రధానమంత్రిని చేస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు. అమిత్‌షా కోసంప్రధానిమోడీ ఓ ట్లు అడుగుతున్నారు.
మోడీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా మోడీకి గ్యారంటీ ఎవరు అందిస్తారని మీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా అని ప్రశ్నలు గుప్పించారు. బిజెపి ఓటర్లుమోడీకి వేయబోరని, అమిత్‌షాకు ఓటువేయబోతున్నారన్నది వారుఅర్థంచేసుకోవాలని కేజ్రీవాల్ అన్నారు. అధికారం తమ గుప్పిట్లో ఉంచుకోవాలని మోడీ, అమిత్‌షాలు కుట్రలుచేస్తున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికలకు ముందుబిజెపి పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులను మారుస్తున్నారని, వారి



రెక్కలను కత్తిరించే చర్యలు చేస్తున్నారన్నారు. మనదేశం చాలా పాతదని ఎప్పుడైతే ఒక నియంత దేశాన్ని అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించారో ప్రజలు వారినినిర్మూలించారని తెలిపారు. ఈరోజు మళ్లీ ఒక నియంత ప్రజాస్వామ్యాన్ని ప్రజలు అంతంచేయాలనుకుంటున్నారని, నేను ఒక్కడినే పోరాడలేను అందుకే 140 కోట్లమందిప్రజలను అడిగేందుకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

# 13వ తేదీ సాయంత్రం వరకు మద్యం దుకాణాలు బంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 11:** లోక్‌సభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా తెలంగాణలో 48 గంటల పాటు మద్యం అమ్మకాలను నిలిపివేశారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్‌షాప్‌లు మూసి ఉంటాయని అబ్కారీ శాఖ వెల్లడించింది. బార్‌లు,క్లబ్బులు, కల్లు దుకాణాలు,మద్యం డిపోలు మూసి వేసినట్లు స్పష్టం చేసింది. అక్రమ మద్యం సరఫరా సహా గుడుంబా,గంజాయి వంటి వాటిపై నిఘా పెట్టినట్లు వివరించింది. రాష్ట్రంలోని 139 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 139 ప్రత్యేక, 20 ఎన్‌ఫోర్స్‌మెంట్,34 జిల్లా టాస్క్‌ఫోర్స్,4 రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం పెట్రోలింగ్ చేస్తాయని అబ్కారీ శాఖ తెలిపింది. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి అక్రమంగా మద్యం,ఇతర మత్తు పదార్థాలు సరఫరా కాకుండా నియంత్రించేందుకు 21 ప్రాంతాల్లో సరిహద్దు తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. సరిహద్దులోని తనిఖీ కేంద్రాలు 24 గంటలూ పనిచేస్తాయని అధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్‌కు ఎటిఎంలా తెలంగాణ

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి ఎటిఎం లా మారిందని, రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుందని, ఆర్ఆర్ అంటే రాహుల్, రేవంత్ రెడ్డి టాక్స్ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి జనసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరై ప్రసంగించారు. అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన ్చుతూ ఏమీ చేయలేక పోయిందని అమిత్ షా విమర్శించారు. ప్రధాని మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్‌మందిరం నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోన ా కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తుచేశారు. ఓటు బ్యాంకుకు భయపడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాలేదని ఆరోపించారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని మండిపడ్డారు.

# మోడీ లేకపోతే భారత్ మరో పాకిస్థాన్!

## సౌతిండియన్లు ఆఫ్రికన్లలాగా ఉంటామని పోల్చిన కాంగ్రెస్ నేత


## కరీంనగర్ బైక్ ర్యాలీలో బండి సంజయ్



**కరీంనగర్,ప్రభాతవార్త:** భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాలనలో ముస్లిం జనాభా 43 శాతం పెరిగి, హిందువుల జనాభా 8 శాతం తగ్గిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దొరికిపోతారనే భయంతో కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఇంటెలిజెన్స్ వద్దనున్న దేశ భద్రత డేటాను ధ్వంసం చేశారన్నారు. అలాంటి దేశద్రోహిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ లేని భారత్ దేశాన్ని ఊహించుకోలేమన్నారు.. మోదీ మళ్లీ ప్రధాని కాకుంటే భారత్ మరో పాకిస్తాన్‌లా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మైనారిటీ సంతుష్టీకరణ విధానాల వల్ల 1950 నుండి 2015 వవరకు భారత్‌లో హిందువుల జనాభా 8 శాతం తగ్గితే.. ముస్లిం జనాభా ఏకంగా 43 శాతం పెరిగిదని మండిపడ్డారు. కొన్ని ఇస్లామిక్ సంస్థలు భారత్‌ను మరో ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు చేస్తున్న కుట్రలో భాగమే ముస్లిం జనాభా పెరుగుదల అని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే.. వాళ్లంతా హమ్ చార్... హమారే చాలీస్(మేం నలుగురం.. 40 మందిని కంటాం) అనే విధానానికి ఓటేస్తారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఆఖరి రోజైన శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్‌కు మద్దతుగా వేలాది మంది యువత మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. మోడీ మళ్లీ ప్రధాని కాకపోతే భారత్ మరో పాకిస్తాన్‌లా మారే ప్రమాదం ఉందన్నారు. టెర్రరిస్టు కార్యకలాపాలు పెరుగుతాయన్నారు. కొన్ని ఇస్లాం సంస్థలు ఈ దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తున్నయన్నారు. కాంగ్రెసోళ్లు(శ్యాంపిట్రోడాను ఉద్దేశించి) సౌతిండియన్స్‌ను ఆఫ్రికన్లలాగా ఉన్నారని అంటున్నాడన్నారు. కేసీఆర్ ఎంత మోసగాడంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో అడ్డంగా దొరికిపోతాడనే భయంతో దేశభద్రత, ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఇంటెలిజెన్స్ వద్ద డేటా మొత్తం ధ్వంసం చేసిందని ఆరోపించారు.

# కేంద్రమంత్రి అమిత్‌షాకు తాబేదారే తప్ప నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యం

## బండి సంజయ్‌పై మాజీ మంత్రి కెటిఆర్ సంచలన వ్యాఖ్య


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు అత్యంత కీలకమైనవని, తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతును పార్లమెంట్‌లో వినిపించే దమ్మున్న నాయకుడు కావాలని.. ఆ నాయకుడే కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, ఇటు తెలంగాణ రాష్ట్రం తరపున యావత్తు భారతావనిలో 543 పార్లమెంట్ స్థానాలలో వినోద్‌కుమార్ ఉండాలని, కోరుకునే భారతీయులు కోకొల్లలని, ప్రస్తుత పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ఆయనకు భాష పరిజ్ఞానం లేని వ్యక్తని, ఆయన కేవలం అమిత్‌షా చెప్పులు మోయడానికే.. పనికి వస్తాడని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్‌కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేసారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి ఆశేషంగా తరలివచ్చిన వేలాది మంది ప్రజలు తరలి రావడంతో,.. హుజురాబాద్ పట్టణ పుర వీదులు గులాబి వనంగా మారిపోయాయి. ఈ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్‌తో పాటు శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఐదేళ్ల పదవీకాలంలో కరీంనగర్ బిజెపి ఎంపి బండి సంజయ్ ఒక్కనాడైన పార్లమెంట్‌లో తెలంగాణ గురించి గానీ, కరీంనగర్ అభివృద్ధి గురించి కానీ, మాట్లాడిన పాపాన పోలేదన్నారు. బిజెపి పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేద ప్రజల పొట్టగొట్టారే తప్ప, వారు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. కాళేశ్వరం కట్టి, ప్రజలకు సాగునీరు, తాగునీరు, 24గంటల విద్యుత్ ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తే.. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆచారణకు సాధ్యంకానీ హామీలు ఇచ్చి అబద్ధపు పునాదులపై పాలన సాగుతున్నదని, రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధిస్తున్నారని, పవర్‌లూమ్స్ రద్దు చేసి, హైదరాబాద్‌ను యుటి చేయడానికి బిజెపి కుట్ర పొందుతుందని, బిజెపి పదేళ్ల పాలన ప్రజలకు విషంగా మారిందన్నారు. ప్రజలకు సుభిక్షమైన పరిపాలన రావాలంటే.. కేసిఆర్ బలపర్చిన కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కేటిఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ప్రధానిగా మోడి అధికారం చేపట్టినాక, నిత్యవసర వస్తువులు నూనె, పప్పు, ఉప్పు, చింతపండు, పెట్రోల్, డిజీల్ ఎంత శాతం పెంచారో..? ప్రజలకు సమాధానం చెప్పాలని కేటిఆర్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో, బిజెపి కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు కూదుర్చుకున్నాయని ఆయన ఆరోపించారు. బండి సంజయ్‌కుమార్ ఐదేళ్లలో ఎప్పుడైన కరీంనగర్, హుజురాబాద్‌లో మీకు కనిపించారా..? కన్నెత్తి చూడని బండి సంజయ్ ఈరోజు నీకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బండి సంజయ్‌కుమార్ ఒక్క రూపాయి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. దేవుడు, ప్రజల గుండెల్లో ఉండాలి.. ఫోటోలు ముందు పెట్టి ఓట్లు అడగడం దిగజారిన రాజకీయం అన్నారు. హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్నారు. ఆయనకు తోడు, ఎంపిగా వినోద్‌కుమార్‌ను గెలిపిస్తే.. మనకు ప్రశ్నించే గొంతులు ఉంటాయని కేటిఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు తప్ప.. చేతల్లో శూన్యమన్నారు. అధికారం చేపట్టి 5-6 మాసాలు కావస్తున్న రైతు భరోసా, రైతు రుణమాఫీ, బోనస్, రెండు లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, మహిళలకు స్కూటీలు, మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4వేల పెన ్షన్ గాలిలో దీపాలైనాయని కేటిఆర్ ఎద్దేవ చేసారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు 10-12 పార్లమెంట్ సీట్లు వస్తున్నాయని, ఆరు నెలల్లో కేసిఆర్ రాష్ట్ర రాజకీయాలను తిరిగి శాసిస్తారని, బిఆర్ఎస్ నేత కేటిఆర్ అన్నారు. ఈ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి, అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మున్సిపల్ చైర్మన్లు గెంది రాధిక శ్రీనివాస్, తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బండ శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే సతీమణి పాడి శాలినిరెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నేతలు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, పోల్సాని సత్యనారాయణరావు, పి మనోహర్‌రావు, పొనగంటి సంపత్ భారీగా బిఆర్ఎస్‌శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

# వర్షం కారణంగా 60వ మ్యాచ్ ఓవర్ల కుదింపు

## ఏడు వికెట్ల నష్టానికి 157 పరుగులు సాధించిన కెకెఆర్

## విజయం కోసం ముంబయి ఇండియన్స్ తాపత్రయం

**కోల్‌కతా, మే 11:** ప్లేఆఫ్స్ బెర్తును నిర్ణయించే పోరులో కోల్‌కత్తా నైట్‌రైడౌర్స్ టాపార్డర్ విఫలం అయినా మిడిలార్డర్ బ్యాటర్లు దంచికొట్టారు. వానకారణంగా 16 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో వెంకటేశ్ అయ్యర్ 42, మాజీకెప్టెన్ నితీష్‌రాణాలు 33 పరుగులుచేసి ధనాధన్ ఆట ఆడారు.



నిర్ణీత 16 ఓవర్లలో కోల్‌కత్తా ఏడు వికెట్ల నష్టానికిగాను 157 పరుగులుచేసింది. వర్షం కారణంగా మ్యాచ్ ఓవర్లను 16కే కుదించారు. ముంబయి బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న రాణా,అయ్యర్‌లు కీలక భాగ స్వామ్యం తెచ్చారు. చివరిలో రింకూసింగ్ 20, రమణ్‌దీప్‌సింగ్ 17 పరుగులుచేసి నాటౌట్‌గా నిలతిచాడు. ఇద్దరూ కూడా బౌండరీలతో చెలరేగారు. వర్షంతో ఆలశ్యంగా ప్రారంభం అయినమ్యాచ్‌లో కోల్‌కత్తా ఆదిలోనే కష్టాల్లోపడింది. ముంబయి ఇండియన్స్ పేసర్ల విజృంభణతో పది పరుగులకే ఓపెనర్ల వికెట్లునష్టపోయింది. తొలి ఓవర్‌లోనే డేంజరస్ ఫిలిప్ సాల్ట్‌ను తుషార వెనక్కిపంపాడు. సీజన్‌లోభీకర ఫామ్‌లో ఉన్న సునీల్‌నరైన్‌నుబుమ్రా బౌల్డ్‌చేసాడు. దీనితోనరైన్ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకివచ్చిన వెంకటేశ్ అయ్యర్42పరుగులు, శ్రేయస్ అయ్యర్ ఏడు పరుగులతో కీలకపరుగులు రాబట్టాడు. ముంబయి అంటేనే విరుచుకుపడుతున్న వెంకటేశ్ సారథితో కలిసి మూడో వికెట్‌కు 30 పరుగులుజోడించారు ఐదో ఓవర్ తొలి బంతికే అయ్యర్‌ను బౌల్డ్‌చేసి కోల్‌కత్తాను మరింత కష్టాల్లోకి నెట్టారు. తర్వాత వచ్చిన నితీశ్‌రాణా33, ఆండ్రూరస్సెల్ 24 పరుగులుచేసి ఐదో వికెట్‌కు 39 పరుగులు సాధించారు. చివరిలో రింకూసింగ్ తన స్టైల్లో మెరుపులుమెరిపించి 20 పరుగులుచేసాడు. బుమ్రా 16వ ఓవర్‌లో రింకూను ఔట్‌చేసినా రమన్‌దీప్‌సింగ్ 17 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆరోబంతిని సిక్స్‌గా మలిచాడు. దీనితో కోల్‌కత్తా ఏడు వికెట్ల నష్టానికి 157 పరుగులుచేసింది. ముంబయి బౌలర్లలో జస్ప్రీత్‌బుమ్రా పియూష్‌చావ్లాలు రెండేసి వికెట్లు తీసారు. లక్ష్యఛేదనలో బ్యాటింగ్‌చేపట్టినముంబయి ఇండియన్స్ నాలుగు వికెట్లు నష్టపోయి 92 పరుగులు చేసింది. 16 ఓవర్లకే మ్యాచ్‌ను కుదించడంతో మరో ఐదు ఓవర్లలో ముంబయి జట్టు విజయానికి 70 పరుగులు అవసరం అవుతాయి.

12 -5pg 8 cheli:12 -5pg 8 cheli.qxd 11-05-2024 17:39 Page 1



# తెల్ల మచ్చల సమస్యకు..



కుండదు. కానీ చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.

**దానిమ్మ తొక్కలు ...** చెంచా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్‌వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.

**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్యలు కలుగు తాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్‌కి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం. ఇవి చర్మంపై ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది.

నిమ్మ, చక్కెర స్క్రబ్.. చెంచా చక్కెరకికొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వారట్ మాస్క్:** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి.

## త్యాగమూర్తి



స్వచ్ఛమైన అనురాగానందించే అమ్మ ప్రేమ ఆకాశమంత ఎత్తు !
ఏ కల్మషం లేని అమ్మ ప్రేమ సముద్రమంత లోతు!
తన బిడ్డల భవిష్యత్తు కోసం..
నిత్యం శ్రమించే శ్రామికురాలు అమ్మ
కన్న బిడ్డల ఉన్నతి కోసం..
నిరంతరం కృసి చేసే త్యాగమూర్తి అమ్మ
దైవానికి ప్రతిరూపం..
మానవత్వానికి మరో రూపం అమ్మ !

- కాయల నాగేంద్ర

# 'భగవంతుని ప్రతిరూపం అమ్మ ఒకటే'




**అమ్మ భాషకు అందని గొప్ప భావం కనిపించే ప్రత్యక్ష దైవం. ఆది గురువు అమ్మ మంచి నడత, నడక నేర్పేది అమ్మ తల్లిని మించిన ప్రేమా మృత మూర్తి ఈ ప్రపంచంలోనే లేదంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రపంచం ఆధునికతతో తన రూపం మార్చుకున్న అమ్మ ప్రేమ అజరామజనం, ఎన్నటికీ చెరగని మధురానుభవం. అమ్మ ఆశీస్సులు కొండంత అండ. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గుండెల్లో దాచుకొని కాపాడే మనసత్తత్వం కేవలం అమ్మకి మాత్రమే ఉంటుంది. ఈ సృష్టికి మూలమైన అమృతభాండం పంచే అనురాగం, మమకారం, ఆప్యాయత వెలకట్టలేని ప్రేమ అమ్మది.**

అందుకే ఆ నింగి కూడా తలవంచుతుంది అమ్మ పంచే అనురాగానికి సముద్రం కూడా చిన్న బోతుంది అమ్మ తనలో దాచుకున్న కన్నీళ్లను చూసి వెన్నెల కూడా దాసోహం అవుతుంది తన అందమైన ఆత్మీయతకి అమృతం కూడా అవసరం ఉండదు అమ్మ చేతి గోరుముద్దలకి అందుకే అమ్మలో సహనం, క్షమాగుణం, ఓర్పు, స్నేహం లాంటి అద్భుతమైన ప్రవృతులు సజీవంగా ఉంటాయి. అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమననం లేదు, అమ్మలేకపోతే ఈ సృష్టిలేదు. దేవుడు లేడనే మనిషి ఉంటాడు కానీ అమ్మ లేదనే మనిషి ఉండడు. మనిషి జీవితాంతం వెంట ఉండేది తల్లి ప్రేమే. ఈ ప్రపంచం తల్లికిచ్చిన గౌరవం వేరే ఏ బంధానికి ఇవ్వదు. తల్లి ప్రతిక్షణం తన బిడ్డ కోసమే పరితప్పిస్తూ ఉంటుంది. 10 నెలలు మెసి పాలిచ్చి పెంచి బిడ్డకు ఎన్నో సేవలు చేస్తుంది. ఆశలన్నీ ధారపోసి పెంచుకుంటుంది. అమ్మ ప్రేమ లో ఎలాంటి స్వార్థం ఉండదు. అహర్నిశలు కష్టపడుతుంది. ఎన్ని కష్టాఎదురైనా బిడ్డ సుఖం కోసం చిరునవ్వుతో అధిగమిస్తుంది. అందుకే ఈ లోకంలో అన్నింటి కన్నా అమూల్యమైనది. అతి మధుర మైనది అనంతమైనది అమ్మ అనురాగం మాత్రమే. ఎన్ని బం ధాలు ఉన్నా మాతృప్రేమలో ఉన్న అనుభూతి మాటలకందనంత గొప్పగా ఉంటుంది. ఇంత గొప్ప ప్రేమామృత మూర్తిని పూజించే రోజు ఎలా వచ్చిందో తెలుసుకుందాం. 'యాన్ మేరియా జార్విస్' అనే మహిళ అమెరికన్ సివిల్ వార్ టైంలో 'వార్ స్లోజర్స్'కి చాలా సేవలుచేసింది. అంతేకాకుండా 'మదర్స్ డే వర్క్స్ క్లబ్'ని స్థాపించి పబ్లిక్ హెల్త్ కోసం పనిచేశారు. ఆమె మరణించిన తర్వాత ఆమె కూతురు అన్న జార్విస్ తన తల్లి చేసిన సేవలకి గుర్తుగా మాతృదినోత్సవాన్ని సెలవు రోజుగా ప్రకటించమని 1905 నుంచి క్యాంపెయిన్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 1908లో తన తల్లిని గుర్తు చేసుకుంటూ మెమోరియలల్ సెయింటశ్ యాండ్రోస్ మెథడ్రా లాజికల్ చర్చిలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవాన్ని జరిపారు. కానీ అధికారికంగా మాతృదినోత్సవం కోసం 1908లో పెట్టిన ప్రపోజల్‌ని రిజెక్ట్ చేసింది. యూఎస్ గవర్నమెంట్ ఆ తర్వాత 1911లో అధికారికంగా మాతృదినోత్సవాన్ని ప్రభుత్వం వారే ప్రకటించారు.



అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే రెండువ ఆదివారం రోజున మనమంతా మాతృదినోత్సవాన్ని జరుపుకుంటు న్నాము. మన సంస్కృతిలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని చెప్పారు. అంటే తల్లి తండ్రి, గురువు దైవంతో సమానం. మనం తల్లిని పూజిస్తాము దైవంతో సమానంగా చూస్తాం. అందుకే దేవుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మని సృష్టించాడు. ఈ సృష్టిలోని జీవరాశులన్నింటి పుట్టకకు అమేనమూల కారణం. ప్రతి మనిషికి తొలి గురువు అమ్మ. మనం వేసే ప్రతి అడుగును నడిపించే మార్గదర్శి. దేవతా మూర్తులంతా కూడా అమ్మ ఆలనా పాలనలోనే అంతటివారయ్యారు. అందుకే స్వర్గం ఎక్కడుంది అంటే తల్లి పాదాల చెంతనే ఉంది అంటారు పెద్దలు. మనం ఈ భూమాత పొత్తిళ్లలోకి రావడానికి 9 నెలల ముందు నుంచే అమ్మ తన కడుపులో దాచుకొని కంటికి రెప్పలా కాపాడుతుంది మనల్ని. తాను పురటి నొప్పుల్ని పంటి బిగుపున భరిస్తూ మనకి అద్భుతమైన, అందమైన మాన జన్మనిస్తుంది. మనం ఆకలి అని అడగకముందే పాలిచ్చి లాలిస్తుంది. మనకి మాటలురాకపోయినా అర్థం చేసుకొని మన అవసరాలకు తెలుసుకొని అన్ని ప్రేమతో అందిస్తుంది. తీరుస్తుంది. మనం పాఠశాలకు వెళ్లకముందే ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది. మనకి స్నేహితులంటే ఎవరో తెలియక ముందు మనతో స్నేహం చేసి ఆడిస్తుంది. లాలిస్తుంది. ప్రాణప్రదంగా చూసుకుంటుంది. ఇలా అమ్మ గురించి ఎంత చెప్పినా తరగని కావనయంగానే ఉంటుంది. దేవతలకు అమృతాన్ని పంచిన దేవుడు అంతకంటే కమ్మనైన ప్రేమామృతాన్ని అమ్మ ద్వారా మనకు అందించాడు. ఇంతకంటే అదృష్టం ఉంటుందా? ఈ జన్మకు అందుకే లోకమంతా ఓ వైపు ఉంటే/ అమ్మవైపు నేనుంటానంటాడు' ఓ కవి అమ్మ ఉంటే అన్ని ఉన్నట్టే. అందరూ ఉన్నట్టే. ఓదార్చిన, ఓ దారి చూపిన, బాధను తరిమిన, బాధ్యతను తెలిపిన బంగారు భవిష్యత్తును అందించిన అది అమ్మ దీవినే కొలిస్తేనే పలికేది ఆ దేవుడు కానీ పిలవకుండా పలికేదీ అమ్మ మనసు మాత్రమే అని ఓ కవి అన్నాడు. అమ్మ వంటిది అంత మంచిది అమ్మ ఒక్కటే అని మనసుని తట్టేలా మనసు కవి అన్నారు. అందరికీ ఇలవేల్పు అమ్మ ఒక్కటే/అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది/ అని మరో కవి వివరణ ఇస్తే, నేల మీద ఉదయించిన దేవతరా అమ్మ/ కన్నీళ్లు, చనుబాలు కలబోస్తే ఆజన్మ/ అంటూ తల్లికి వందనాలు చెప్పిన వారు ఒకరు. ఎవరు రాయగలరు అమ్మ అనే మాటకన్నా కమ్మని కావ్యం/ ఎవరు పాడగలరు అమ్మ అనే పాట కన్నా తీయని రాగం అని సరివెన్నల వారు కవితాత్మకంగా విరభూయించారు. పెదవే పలికిన తీయన మాటే అమ్మ/ కదిలే దేవత అమ్మ' అనే పాట మనందరి చెవుల్లో ఇప్పటికీ మారుమ్రెగుతూనే ఉంది. సినారె గారు సృష్టిలో అన్నింటికంటే ముందుండేది. ప్రథమ ప్రాధాన్యత పొందేది అమ్మే నని అద్భుతంగా వర్ణించారు. మరో సిని మహాకవిగారు అంటారు అమ్మంటే అంతులేని సొమ్మురా/ అది ఏనాటికి తరగని భాగ్యమ్మురా/ అమ్మ మనసు అమృతమే చూడరా/ అమ్మ ఒడిలో స్వర్గమే ఉందిరా. అన్నారు. మరి నిజమే కదండీ అమ్మంటే అంతులేని సొమ్ము తరగని భాగ్యం. అమ్మ మనసు అమృత బాండం. ఇంకా స్వర్గ సౌఖ్యాలు అని అమ్మ ఒడిలోనే ఉంటాయని ఎంతో అద్భుతంగా చెప్పారు. అందుకే ఈ ప్రపంచంలో పూజించాల్సిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే ఆమె కన్న తల్లి. అమ్మను నమ్మినవాడు నేలను నమ్మినవాడు ఈభూమి మీదే స్వర్గన్ని చవి చూస్తాడని పెద్దల మాట. మాతృదేవోభవ అంటూ అమ్మని పూజిద్దాం, అమ్మ మనసు గెలుచుకుందాం. మాతృదినోత్సవ సందర్భంగా మాతృమూర్తులందరికీ శాల్యూట్.

- పింగళి భాగ్యలక్ష్మి

# అపరాధ భావం లేకుండా..

**పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు.**



★ పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేమాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది.

★ పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్లు నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి.

★ వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది.

★. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడి నప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భనరదంగానూ ఉండచ్చు. □

# సమోస రుచులు

సమోస ఎప్పుడూ ఒకేతీరేనా? అంటే ఇలా వెరైటీగా ప్రయత్నించొచ్చు. పుట్టగొడుగులతో చేస్తే.. పొట్ట నిండాల్సిందే! చికెన్‌తో కలిపితే చిటికెలో ప్లేట్ ఖాళీ.. కూరగాయలు కూరితే మనం ఆవురావురుమన్నాల్సిందే.. రాగిపిండితో చేశారా? ఆ రుచికి సాగిలపడాల్సిందే.

## ఆలూతో...



**కావాల్సినవి:** తగిన ఉల్లిపాయ-ఒకటి, తరిగిన పచ్చిమర్చి-మూడు, అల్లం తరుగు-చెంచా, ఆలూ-ఆరు, బఠాణీలు-పావు కప్పు, జీలకర్ర-అర చెంచా, కాజూ-గుప్పెడు, కిస్‌మిస్-ఏడెనిమిది, గరంమసాలా, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** ఆలుగడ్డలను శుభ్రంగా కడిగి కుక్కర్‌లో వేయాలి. ఇందులోనే బఠానీలను వేసి నాలుగైదు కూతలు వచ్చేవరకు ఉడికించాలి. ఇప్పుడు వీటిని చల్లార్చి పొట్టుతీసి మెదిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నూనె పోయాలి. అది వేడయ్యాక జీలకర్ర, కాజూ కిస్‌మిస్ వేసి వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ, పచినచమర్చి ముక్కలు, అల్లం తరుగు కూడా కలిపి మరికాసేపు వేయిస్తేసరి. ఉల్లిపాయలు కాస్త గోధుమ రంగులోకి వచ్చిన తర్వాత ఉడికించిన ఆలూ, బఠాణీలు కూడా వేసి కలపాలి. దీంట్లో గరంమసాలా, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. అంతే సమోసాలకు మసాలా కూర సిద్ధమైనట్లే. ఈ కూరను నత్రికోణాకారంలో చుట్టుకున్న చపాతీలో పెట్టి అంచులు మూసే యాలి. వీటిని కాగే నూనెలో వేసి బాగా వేయించు కోవాలి. నరగీన్ చట్నీ టొమాటో సాస్‌తో తీసుకుంటే బాగుంటాయి.

## చికెన్‌తో...



**కావాల్సినవి :** చికెన్ ముద్ద-200గ్రా, నూనె-మూడు చెంచాలు, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు- రెండు చొప్పున, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా, కారం-చెంచాన్నర, గరంమసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి-అరచెంచా చొప్పున, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కాస్తంత, నిమ్మ రసం-రెండు చెంచాలు.

**తయారీ:** పాన్‌లో నూనె పోసి వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. అల్లం వెల్లుల్లి ముద్ద జత చేయాలి. ఆ తర్వాత చికెన్ వేసి కలపాలి. దీంట్లో కారం, పసుపు, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర పొడి, తగినంత ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. చికెన్ ఉడికిన తర్వాత చివరగా కొత్తిమీర తరుగు వేసి కలిపేయాలి. ఈ మిశ్రమాన్ని వేరొక గిన్నెలోకి తీసుకుని చల్లార్చాలి. ఇప్పుడు చపాతీ పిండిని తీసుకుని కోడిగుడ్డు ఆకారంలో కాస్త మందంగా పూరీలా చేసుకోవాలి. దీంట్లో చికెన్ మిశ్రమాన్ని కూర్చి సమోసాలా చేయాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న సమోసాలను వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వీటిని టొమాటో కెచప్‌తో తీసుకుంటే చాలా రుచిగ ఉంటాయి.

## చీజ్‌తో ..



**కావాల్సినవి :** ఉడికించిన బంగాళాదుంపలు-రెండు, ఉడికించిన స్వీట్‌కార్న్-కప్పు, చీజ్ తురుము-100 గ్రా, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిర్చి-మూడు, కారం, జీలకర్రపొడి, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నిమ్మరసం-రెండు చెంచాలు కొత్తిమీర తరుగు-కొద్దిగా.

**తయారీ :** పెద్ద గిన్నె తీసుకుని పై పదార్థాలనిననంటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసుకుంటూ బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సమోసా ఆకారంలోచేసిన చపాతీలో పెట్టి అంచుటు మూసేయాలి. దీన్ని వేడి వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి లోపలి పదార్థాలనీ ఉడికేలా చేయించుకోవాలి.

## పుట్ట గొడుగులతో..



**కావల్సినవి :** మష్రూమ్ తరుగు-కప్పు, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిరపకాయలు-మూడు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కొద్దిగా, జీలకర్ర పొడి, చాట్ మసాలా, నిమ్మరసం-చెంచా చొప్పున, నూనె వేయించడానికి సరిపడా, ఉడికించిన బంగాళాదుంపలు-రెండు

**తయారీ :** పొయ్యి మీద పాన్‌పెట్టి నూనె వేసి పచ్చిమిర్చి, అల్లం తరుగును వేయించుకోవాలి. దీంట్లోనే సన్నగా తరిగిన మష్రూమ్‌ను వేసి కాసేపు వేయించాలి. దీనికి ఉడికించిన ఆలూ, ఉప్పు, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొద్దిగా నిమ్మరసం జత చేయాలి. చివరగా కొత్తిమీరను కూడా వేసి చక్కగా కలపాలి. దీన్ని చల్లార్చుకోవాలి. పొడి పిండి చల్లుకుంటూ పూరీలా చేసుకోవాలి. దీన్ని రెండు భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో ముక్కను తీసుకుని మష్రూమ్ ముద్దను పెట్టి సమోసాలా చేసుకోవాలి. దీన్ని కాగే నూనెలో వేస్తూ గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించాలి.

## రాగిపిండితో..



**కావాల్సినవి :** రాగిపిండి-కప్పు, ఉల్లిపాయ ముక్కలు-అర కప్పు, ఉప్పు-తగినంత, జీలకర్ర-పావు చెంచా, అల్లం తరుగు, చింతపండు గుజ్జు-పెద్ద చెంచా చొప్పున, తరిగిన పచ్చిమిర్చి-రెండు, జీడిపప్పు, కిస్‌మిస్-ఏడెనిమిది చొప్పున, కీర ముక్కలు, బఠాణీ-అర కప్పు చొప్పున, పసుపు- చిటికెడు, బంగాళాదుంప-ఒకటి, నూనె-తగినంత వాము-కొద్దిగా.

**తయారీ :** గిన్నెలో రాగిపిండి, ఉప్పు, వాము, నూనె వేసిచపాతీ పిండిలా కలపాలి. దీన్ని పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి డ్రైఫ్రూట్స్‌ను వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో మరికాస్త నూనె వేసి ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు, పసుపు, ఉప్పు, వాము, జీలకర్ర వేసి వేయించు కోవాలి. ఇందులోనే ఉడికించిన బఠాణీ, ఆలూ ముక్కలు, కీర ముక్కలు చింతపండు గుజ్జు వేసి మరికాసేపు వేయించాలి. చివరగా డ్రైఫ్రైట్స్ వేసి కలిపి పక్కన పెట్టాలి. ఇప్పుడు రాగిపిండిని చపాతీలా చేసి డ్రైఫ్రూట్, ఆలూ మసాలా మిశ్రమాన్ని ఇందులో వేసి చివర్లు మూసేయాలి. ఇలా చేసుకున్న సమోసాలను డీప్ ఫ్రై చేసుకుంటే సరి. అవెన్‌లోనూ బేక్ చేసుకోవచ్చు. □

# సాయం చేద్దాం



'కాబట్టి నేను త్రాగునట్లు నీవు దయచేసి నీ కడవను వంచుమని నేను చెప్పగా నీవు త్రాగుము నీ ఒంటెలకును నీళ్లు పెట్టెదనని యే చిన్నది చెప్పునో ఆమెయే నీ సేవకుడైన ఇస్సాకుకొరకు నీవు నియమించినదై యుండునుగాక..' (ఆది 24:14), 'త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్లు నాకు తీసికొనిరమ్మని వేడుకొనెను' (1 రాజులు 17:10), 'యేసు నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను' (యోహాను 4:7). ఇక్కడ మూడు సన్నివేశాలు మనకు కనిపిస్తున్నాయి. మొదటిది అబ్రాహాము దాసుడైన ఎలీయెజెరు రిబ్కాను తాగేందుకు నీళ్లు ఇవ్వమని అడిగాడు. అలా అడిగినప్పుడు ఎవరైనా నీవు తాగుము, నీ ఒంటెలకు నీటిని పెట్టెదని చెబుతుందో ఆమె తన యజమానుడైన ఇస్సాకు భార్యగా ఉంటుందని దేవుడి సన్నిధిలో ప్రార్థన చేశాడు. ఆవిధంగా రబ్కా ఎలీయెజెరుకు, అతని ఒంటెలకు నీటిని ఇచ్చి, ఇస్సాకు భార్యగా అయ్యింది. రెండవ సన్నివేశం ఏలీయా సారెపతు విధవరాలిని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఆమె అతనికి నీటితోపాటు తినేందుకు రొట్టెను కూడా ఇచ్చింది. ఇలా ఇచ్చిన ఆ విధవరాలు కరవురోజులన్ని ఆమె, ఆమె కుమారుడు, ఏలీయా పోషించబడ్డారు. మూడవసన్నివేశం కొత్తనిబంధనలో యేసుప్రభువు సమరయనే సుఖారను ఊరికి వచ్చి, సమయర స్త్రీని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఈ సన్నివేశంలో యేసుప్రభువు సమరయ స్త్రీకి తాను ఎవరో బయలుపరచుకోవడం మాత్రమే కాక, ఆ ఊరిలోని వారందరినీ రక్షణలోకి నడిపించింది. దాహం తీర్చేందుకు నీటిని ఇచ్చిన రిబ్కా, సారెపతు విధవరాలు, సమరయస్త్రీ ఈ ముగ్గురు స్త్రీలు దీవించబడ్డారు. చరిత్రలో గొప్ప మహిళలుగా నిలబడ్డారు. అవును మనం చేసేసాయం చిన్నదే కావచ్చు. కానీ దానివల్ల గొప్ప మేలు, ఆశీర్వాదాలను మనం పొందగలం. 'బీదలను వెక్కిరించువాడు వారి సృష్టికర్తను నిందించువాడు' (సామెతలు: 17: 5). 'మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్లు మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను' (మత్తయి 10: 42). ఈమాటను యేసుప్రభువే స్వయంగా చెప్పాడు. కాబట్టి చిన్నచిన్న సాయం గొప్ప దీవెనల్ని తీసుకొస్తుంది. మనం వేలు, లక్షల రూపాయల సాయం చేయలేకపోవచ్చు. కానీ మనతోటి సహోదరుడు ఇబ్బందుల్లో ఉంటే వారిని ఆదుకోవడం మన ధర్మం. భౌతికంగానే మనం సాయం చేయలేకపోవచ్చు. కానీ వారు కొన్నిసార్లు చెప్పుకోలేని సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉండొచ్చు. ఆరోగ్యసమస్యలు ఉండొచ్చు. ఒక్క ఫోన్‌కాల్‌తో వారిని ఓదార్చవచ్చు. వారి సమస్యలపై మనమూ భారం కలిగి, సాయం చేయాలి. అది మాటసాయం కావచ్చు, ప్రోత్సహించడం కావచ్చు, వారిగురించి ప్రార్థన చేయడం కావచ్చు. ఏదైనా మనకు చేతనైనంతమట్టుకు సాయం చేద్దాం. మేలైనది చేద్దాం. మనం చెడ్డవారమైనా దేవుడు మనల్ని ప్రేమిస్తూనే ఉన్నాడు. మనకు సాయం చేయకుండా ఆయన మౌనంగా వుండడం లేదు. మనల్ని ఆదుకుంటున్న దేవుడు, మనల్ని ప్రేమి స్తున్న ప్రభువులాగా మనం ఇతరులను ప్రేమిద్దాం, సాయం చేద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## చెలి చిట్కా

బెల్లంతో వేరుగ శగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి ఇలా చేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా మెత్తబవు □




# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్) లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకుల హోరు బంద్ అయింది. కానీ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. వారి ప్రచారంలో పరస్పర విమర్శలు ఉన్నా జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించే అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పరస్పరం విసురుకున్న సవాళ్లు కూడా చర్చనీయాంశం అయ్యాయి. మొత్తంగా తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు ఉన్నాయి. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో ఒక్కరోజు ప్రచారం నిర్వహించారు. మల్లికార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డికె అరుణకు మద్దతుగా ప్రచారం చేశారు. తర్వాత సాయంత్రం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, భువనగిరి, చేవెళ్ల అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభలో ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. పాతబస్తీ పరిస్థితిపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్‌నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సులో ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యంపై ఆరా తీశారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దాదాపునెల రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్, బిజెపి ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మిడియా సమావేశం నిర్వహించారు. కాగా, బస్సు యాత్రలో కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శలు చేస్తూనే బిజెపిపైనా అస్త్రాలు సంధించారు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. వారి ప్రచారాలు శనివారం సాయంత్రం ముగించుకున్నారు. ఆగష్టు15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి వెలుతురుతుండటంతో సాధ్యంకాదంటూ బిఆర్ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్టు, సవాళ్ల దాకావెళ్లింది. హరీశ్‌రావు రాజీనామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం వర్సెస్ యాంశమైంది. ఈఎన్నికల్లో ప్రచారాంశంగా దేవుళ్లను వాడినఖాతాలపై అటు కేసీఆర్,ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీనోటీసులు ఇచ్చింది.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గాడిద గుడ్డు**

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవుతూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలుచేశారు. కేంద్ర ప్రభుత్వం



తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చేందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ, బిజెపి ఏమీఇవ్వలేదన్న మెస్సేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ ఆజెండాను అమలుచేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్‌కు బయల్దేరిన మోదీ, షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు ఆజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణంఉన్నంత వరకు రిజర్వేషన్లను రద్దుకానని స్వాత్యా ప్రధాని మోదీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడం తో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయడంతో పాటు ఏకంగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అంబేద్కర్ వల్లా గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేసి రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. కాగా, శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఉదయం 10 గంటలకు పఠాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంక గాంధీతో కలిసి సిఎం హాజరయ్యారు సాయంత్రం 3.15 గంటలకు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్యటన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షామీడియాతో మాట్లాడారు. అమిత్‌షా పాతబస్తీ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను ప్రచారానికి వినియోగింకున్నారని ఆరోపణ రావడంతో ఈసీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజెపి, బిఆర్ఎస్‌కు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారం మొత్తం తన భుజ స్కంధాలపై వేసుకొని ప్రచారాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 6వ తేదీన తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టి, మొత్తం 27రోజుల్లో 57సభలు,కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోల్లో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు ముఖ్యమంత్రితో కలిసి కొన్ని ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వాగ్ధాటిని ప్రజలలో ఆయనకున్న ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారాన్ని ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించి ఇతర రాష్ట్రాలకు సైతం ఆయనను ప్రచారానికి పంపించింది. రాష్ట్రంలో ఎంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడి పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మధ్యలో వివిధజాతీయ, రాష్ట్రస్థాయి పత్రికలకు, ఛానళ్లకు ఇంటర్వ్యూలుఇచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి జరగబోయే నష్టం గురించి ఆయన చేసిన ప్రసంగాలు సంచలనం సృష్టించాయి.

## కళ్యాణ'దుర్గం' సింహాసనం దక్కేదెవరికో?

(ప్రభాతవార్త / కళ్యాణదుర్గం) కరవుకు పుట్టినిల్లు కళ్యాణదుర్గం. ఇక్కడ కరవు పరిస్థితులు తాండవిస్తుంటాయి. తీవ్ర వర్షాభావంతో పంటలు పండించలేక రైతులు, రైతు కూలీలు, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక యువత వలస జీవితాల కోసం నగరాలకు తరలిపోతున్న దృశ్యాలు ఇక్కడ నిత్య దర్శనాలు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలు కూలీల కడుపు నింపడానికి చాలడం లేదు. వర్షాధారంగా పండించే వేరుశనగ పంట సాగును రైతులు దాదాపుగా పండించడమే నిలిపివేసారు. కాస్త అర్థికంగా ఉన్న రైతులు లక్షలు పోసి బోరు బావులు తవ్వుకుని, టమోట, కర్బూజా, మామిడి, జామ, అరటి, దానిమ్మ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ లాంటి పలు రకాల పండ్లతోటల సాగు చేసుకుంటూ వాణిజ్య పంటల సాగుతో వచ్చీ, రాని మార్కెట్ ధరలతో పోరాటం సాగిస్తున్నారు. కిసాన్ రైలు ద్వారా డిల్లీ మార్కెట్‌లో గిట్టుబాటు ధర కోసం ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయి. కాగా వేరుశనగ తరువాత ఎక్కువగా పండించే టమోట పంట గిట్టుబాటు ధర లేక రోడ్లపైనే పడేసే పరిస్థితులు ఇక్కడ సర్వసాధారణం. ఎపుడో పదేళ్లకొకసారి గిట్టుబాబుధర దొరికితే లక్షాధికారులు అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి ధర కోసమే అలుపెరగకుండా రైతులు నష్టాలను ఓర్చుకుని ధర వస్తుందనే అశతో టమోట సాగు చేస్తూనే ఉన్నారు.ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు, పేద, బడుగు, బలహీన మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే కాస్త ఊరట పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నా, రాజకీయంగా మాత్రం విజ్ఞతతో విలక్షణగా వ్యవహరించే ఓటర్లుకు కళ్యాణ దుర్గం పేరుందనేందుకు గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులే అద్దం పడుతున్నాయి. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.లక్ష్మిదేవి 15,721 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978లో జనతా పార్టీ హిందీ నరసప్ప 3,427 ఓట్లతో గెలుపొందారు. 1983లో టిడిపి అవిర్భావం తరువాత టిడిపి అభ్యర్థి టి.సి.మారెప్ప 21,779 ఓట్లతో గెలుపొందారు. 1985లో జరగిన ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి సిపిఐ అభ్యర్థి బి.టి.ఫక్కీరప్ప 25,020 మెజారిటీతో గెలుపొందారు. 1987 ఉప ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా బి.సి గోవిందప్ప 3,021 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మిదేవి 4,742 ఓట్లతో విజయం సాధించారు. 1994లో టిడిపి అభ్యర్థి బి.సి గోవిందప్ప 56,072 భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి శారదాంబ 22.882 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు.2004లో టిడిపి బిసి గోవిందప్ప 9652 ఓట్లతో గెలుపొందారు.2009లో జనరల్ క్యాటగిరీగా మారడంతో తొలిసారిగా జరగిన ఎన్నకల్లో కాంగ్రెస్‌అభ్యర్థి నీలకంఠాపురం రఘువీరారెడ్డి 4388 ఓట్లతో గెలుపొంది అభివృద్ధికి బాటలు వేసారు. 2014లో విభజన రాష్ట్రంలో టిడిపి అభ్యర్థి హనుమంత



రాయచౌదరి 22,319 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిసి అభ్యర్థి ఉషశ్రీచరణ్ 19,896 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ విజయాలను పరిశీలిస్తే జనతాపార్టీ, సిపిఐ,కాంగ్రెస్, టిడిపి, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీలను కూడా అదరించిన తీరు స్పష్టం అవుతుంది. 2024 ఎన్నికల్లో టిడిపి-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**హోరాహోరీగా పోటీ :**

వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలతో సాగించిన సంక్షేమ పథకాల పాలన తరువాత 2024లో జరుగుతున్న ఎన్నికలు టిడిపి-వైకాపాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో హోరాహోరీగా సాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా స్థానికేతరుడు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు పోటీ చేస్తుండగా, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా స్థానికేతరుడు బి.సి వర్గానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గ నాయకుడు తలారి రంగయ్య పోటీ పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఓటర్లుగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉండటంతో అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించనున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో బి.సి సామాజిక వర్గం అధికంగా ఉండటంతో బిసిలు ఆదరిస్తే గెలుపు సాధ్యమనే ఈక్వేషన్‌తో బిసికి టిక్కెట్టు ఇచ్చినట్లు వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఐఎఎస్ స్థాయి అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తలారి రంగయ్య అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు వెనుకబడిన కళ్యాణదుర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని, రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తీ చేసి 114 చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తారు రోడ్డుల నిర్మాణాలు, మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, యవతకు ఉపాధి ఉద్యోగాల అజెండాతో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంభూపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నా అయన ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రధానంగా టిడిపి-వైఎస్అర్‌కాంగ్రెస్ పార్టీల మధ్యే యుద్ధం సాగుతోంది. ఇరువర్గాలు పోటా పోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అన్ని పార్టీలను అదిరించిన కళ్యాణదుర్గం ప్రజలు ఎవరిని ఆదిరిస్తారో వేచి చూడాల్సి ఉంది. కళ్యాణదుర్గం కరవు నివారణకు ప్రాధాన్యత ఇచ్చే పథకాలపై విజయావకాశాలు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## బనగానపల్లె బాద్‌షా పట్టం కోసం పోటాపోటీ

(ప్రభాతవార్త / బనగానపల్లె) దేశంలో 1951 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైనప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1967లో ఏర్పడిన పాణ్యం అసెంబ్లీలో బనగానపల్లె ఒకభాగంగా ఉండేది. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తరువాత ఏరాసు అయ్యపు రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అప్పటికే ఫ్యాక్షన్ కుటుంబ సభ్యుల పోగొట్టుకున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1985లో తమ ప్రత్యర్థి బిజ్జం సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. నాటి నుంచి రాజకీయ రణరంగానికి బనగానపల్లె వేదికగా మారింది. ఈతరుణంలో 1993లో ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కోసం జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి పై కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తిరిగి కాటసాని ప్రత్యర్థి కుటుంబం బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పై విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత బిజ్జం తండ్రి సత్యనారాయణరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చడం జరిగింది. 2004లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాటసాని, బిజ్జం వర్గాల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు సయోధ్య కుదర్చడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయ ప్రత్యర్థిగా పోటీ చేయకూడదని కూడా ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతో బిజ్జం పార్థసారథిరెడ్డి రాజకీయాలను వదిలి వ్యాపారం వైపు వెళ్లడం జరిగింది. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె కొత్త నియోజక వర్గంగా ఏర్పడింది. 2009లో జరిగిన ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య పోటీ నడిచింది. కాని ఈ పోటీలో చల్లా, కాటసానిల మధ్యనే హోరాహోరీగా పోటీ కొనసాగినప్పటికి కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో మొట్టమొదటిసారి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి నిలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి బీసీ జనార్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నుంచి కాటసాని రామిరెడ్డి తలపడ్డారు. ఇందులో బీసీజనార్దన్‌రెడ్డి 17,341 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతగా రాజకీయ మూలాలు లేకపోయిన్పటికి బీసీ జనార్ధన్‌రెడ్డి జనంలో రాణించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 2014లో తలపడిన బీసీ, కాటసానిలు మరోమారు అదే పార్టీలో బరిలో దిగారు. ఈ ఎన్నికల హోరాహోరీ పోటీల్లో కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యర్థి



బిజ్జం వర్గంతో సయోధ్య కుదిరినప్పటి నుంచి అటు బిజ్జం వర్గంతో రాజకీయ మిత్రులుగా ఉంటూ కాటసాని ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి



చేస్తూ గతానికి ఎంతో భిన్నంగా ప్రజలతో మమేకమైతూ ముందుకు కొనసాగుతున్నారు. అలాగే బీసీ సైతం తనదైన శైలిలో ప్రజల్లో రాణిస్తూ వస్తున్నారు.

## ఉదయగిరి పీఠం ఎవరిని వరించునో!

(ప్రభాతవార్త / వింజమూరు) ఉదయగిరినగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది. ఇది ఒడిశాలోని గజపతులలకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీ.శ 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాల దుర్భేధ్యంగా ఉండేది. కృష్ణదేవ రాయలు 18నెలల పాటు కొనసాగించి దుర్భేధ్యమైన కోటను వశపరచుకున్నాడు. గజపతులు, విజయ



నగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరించబడింది. నగరం చుట్టుప్రక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది. కోట 13భవనాలనుకలిగి వాటిలో 8కొండపైన, 5కొండ కిందిభాగాన ఉండేవి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం అబ్దుల్ అరాఫత్ సుల్తాన్ అహ్మద్ ప్రాక్షసే పాలించబడింది. 1682లో అబ్దుల్ అరాఫత్ అతని వారసులు 1859 వరకు నియంత్రించగలిగారు. పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రనదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలుదాదాపు పూర్తిగా కనుమరుగై పోయాయి.1955లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్ కాంగ్రెస్‌పార్టీ తరపున, 1962లో కాసిం వెంకటరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ), 1967లో స్వతంత్ర అభ్యర్థిగా ఎం.ధనేకుల నర్సింహం, 1972లో పొన్నుబోయిన చెంచురామయ్య (కాంగ్రెస్), 1978, 1983లలో జనతాపార్టీ తరపున పుప్పవరపు వెంకయ్యనాయుడు, 1985లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), 2004లో మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్). 2009లో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్, 2012 ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, 2014లో తెలుగు దేశం అభ్యర్థిగా బొల్లినేని వెంకట రామారావ్, 2019వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వైసిపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి





వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగాబరిలో నిలిచి ఉండగా టిడిపి అభ్యర్థిగా ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బరిలో నిలిచారు. ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి రాజకీయ అనుభవం, చతురత కలిగిన వ్యక్తి. గతంలో తన సోదరులు గెలుపుకోసం పరోక్షంగా రాజకీయంగా సూచనలు, సలహాలు అందించి విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకటరామారావు ను అధిగమించి తను టిక్కెట్ సంపాదించుకున్నాడు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కలిగిరికి చెందిన సోము అనిల్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం కొత్త అయినా తన విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి పార్టీ అభ్యర్థిగా నల్లపునేని వెంకటేశ్వర్లు పార్టీకి అభ్యర్థిగా పైడి మనోహర్, ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. స ఒతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. ఉదయగిరిలో పురుష ఓటర్లు 118869, స్త్రీలు 120641, ట్రాన్స్ జజెండర్ 9 ఉన్నారు. మొత్తం 239519 ఓటర్లు ఉన్నారు. గిరి పీఠం ఎవరిని వరిస్తుందో ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది.




## పుంగనూరులో త్రిబుల్ ఆర్..

(ప్రభాతవార్త / పుంగనూరు) రాష్ట్ర రాజకీయాలలో పుంగనూరు నియోజక వర్గం దివంగత ఎన్టీఆర్ కాలం నుంచే ఎపుడూ కొత్త వివాదాలకు తెర తీస్తూనే ఉంటుంది. ఇదే సాంప్రదాయం ఇపుడుకూడా వివాదాస్పద, సమస్యాత్మక నియోజక వర్గంగా మారింది. ప్రస్తుతం ఆందోళనకర ఎన్నికల వాతావరణం చోటు చేసుకోవడంతో ఈదఫా ఎన్నికలను కేంద్ర బలగాల బందోబస్తుతో, నిఘా కెమెరాల మధ్య నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. పుంగనూరు నియోజవకర్గం 1951నుంచి చారిత్రాత్మక ప్రాధాన్యతను సాధించింది. ఇక్కడి జమీందారి వారసులను కాదని,తొలిసారిగా ప్రజలు 1951 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బాడాల కృష్ణమూర్తిరావు జోలె పట్టుకుని ఓటర్లను అభ్యర్థిస్తే, ఆయనను గెలిపించడమే కాకుండా, ఆయనకు ప్రతి కుటుంబమూ విరాళాలు కూడా అందచేశారు. అప్పట్లో ఓడిపోవడం జమీందారి వారసులవంతైంది. ఈ క్రమంలో 1983లో తెలుగుదేశం నుంచి ఎన్నికయిన బగ్గిడి గోపాల్ ఎన్టీఆర్‌తో విభేదించి వార్తల్లోకి ఎక్కారు. 1985 నుంచి 1996వరకు తెలుగుదేశానికి ఈ నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.శ్రీధర్ రెడ్డి, 2004లో ఎన్.అమరనాథరెడ్డి తెలుగుదేశం నుంచి ఎన్నికయ్యారు. 2009 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసార్లు కాంగ్రెస్‌నుంచి, ఒకదఫా వైకాపా నుంచి ఎన్నికయ్యారు. 2024 ఎన్నికలలో ప్రధానంగా ముగ్గరిమధ్యన పుంగనూరులో ఎన్నికల పోరుసాగనుంది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి వైకాపా తరపున పోటీలో ఉండగా, తెలుగుదేశం నుంచి చల్లా రామచంద్రారెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరితో పాటూ తనే స్వంతంగా భారతీయ చైతన్య యువజన పార్టీని స్థాపించిన బిసివై నాయకుడు బోడేరామచంద్రయాదవ్ కూడా బిసి గళం వినిపిస్తూ వీరిద్దరితో పోటీ పడుతున్నారు. ఇలా ఒకే పేరున్న ముగ్గరు రామచంద్రుల మధ్యన పోరు ఇపుడు ప్రధానంగా మారింది. తొలినుంచి ఈనియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ ఉంటుండగా, ఇపుడు బిసివై పార్టీ పెట్టిన బోడే రామచంద్రయాదవ్, పెద్దిరెడ్డిపై పోరాడుతూ వెనుకబడిన పుంగనూరుకు తానుఅండగా నిలబడుతానని కోరుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడుసార్లు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి జరిగిన సంఘటనలకు ముగ్గరూ కారకులుగా నిలబడ్డారు. గతంలో మంత్రి స్వంత మండల కేంద్రం సదుంలో రైతుభేరీ నిర్వహించేందుకు యాదవ్ చేసిన పోరాటం,ఆయన ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఇదే క్రమంలో గతేడాది చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన రాళ్ళదాడుల ఘటనలు దుమారం రేపాయి. మరోసారి మొన్నటికి మొన్న మంత్రి స్వగ్రామంలో ప్రచారానికి వెళ్ళిన యాదవ్, సదుం పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన యాదవ్ వాహనాల కాల్చివేత ఘటనలలో ఏకంగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్, డిఐజి అమ్మిరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం విధులనుంచి తప్పించింది. ఇదే సంఘటనలో పలమనేరు డిఎస్పీ,సదుం ఎస్ఐలను విధులనుంచి తప్పించింది. ఇలా పుంగనూరులో వరుసగా జరుగుతున్న అల్లర్లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల రణంలో నిలిచిన ముగ్గరు అభ్యర్థులూ బాధ్యులు. ఎన్నికలలో ముగ్గరు ప్రధాన అభ్యర్థులున్నప్పటికీ గెలుపు ఓటముల అంచనాలో ఎవరెవరి ధీమా వారికుంది. 2014 నుంచి తాను చేసిన కృషి, 2019 నుంచి చేసిన పుంగనూరుకు చేసిన అభివృద్ధిలను పెద్దిరెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే, 1989లో పీలేరులో ఇదే పెద్దిరెడ్డిపై ఓటమి పాలైన చల్లా రామచంద్రా రెడ్డి ఇపుడు పుంగనూరు నుంచి ఇదే పెద్దిరెడ్డిపై పోటీకు దిగారు. తొలినుంచి తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పుంగనూరులో మరోసారి పార్టీ జెండా పాతేందుకు తాను సిద్దంగా ఉన్నానని, దౌర్జన్యాలు,అరాచకాలకు చెక్‌పెట్టేందుకు తనకు మద్దతివ్వాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. వీరిద్దరితో పాటూ బరిలో ఉన్న బోడే రామచంద్రయాదవ్ 2019 ఎన్నికలలో జనసేన తరపున పోటీచేసి 17వేలవరకు ఓట్లు సాధించారు. ఆయన ఇపుడు రెండు ప్రధాన పార్టీలు ప్రజల ఆస్తులను,మనశ్శాంతిని కొల్లగొడుతున్నాయని, సుస్థిర అభివృద్ధికి తనకు మద్దతివ్వాలని కోరుతూ,దెబ్బమీద దెబ్బలు తినేందుకు కూడా సిద్ధపడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇపుడు ఈ ఎన్నికలు ఈముగ్గరు రామచంద్రులకూ ఎంతో ముఖ్యం కాగా, ప్రజలకు కూడా అంతే ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. ఎవరికి ధీమాలో వారుండగా, ఎంత మెజార్టీ సాధించాలని పెద్దిరెడ్డి రామచంద్రుడు, ఎలాగైనా గెలుపు సాధించాలని చల్లా రామచంద్ర, ప్రజల మద్దతు పొంది అసెంబ్లీలో అడుగుపెట్టాలని బోడే రామచంద్రలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎపుడూలేనిది పెద్దిరెడ్డి ప్రతి వర్గాన్నికలసి ఓటేయాలంటున్నారు. బిజెపి, జనసేన వర్గాలను నాయకులను కలిపి ప్రజల్లో మద్దతు పొందాలని చల్లా కోరుతున్నారు. ప్రజలకోసం ఆస్తులు పోగొట్టుకుని అవస్థలు పడుతూ బోడే రామచంద్ర వెనక్కు తగ్గక ప్రజలను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.







# టి20లో పసికూన చేతిలో పాక్ చిత్తు

## వరల్డ్ కప్ ముందు బిగ్ షాక్



**న్యూ ఢిల్లీ:** బాబర్ అజామ్, మహ్మద్ రిజవాన్ లాంటి టీ 20 స్పెషలిస్ట్‌లతో పాటు, షహీన్ ఆఫ్రిది, నజీమ్ షా లాంటి ప్రపంచ స్థాయి పేసర్లు పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో ఉన్నా పసికూన చేతిలో ఊహించని ఘోర పరాజయం ఎదురైంది. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి టీ 20 టోర్నీలో ఐర్లాండ్,పాకిస్థాన్ మధ్య జరిగినమ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు బ్యాటింగ్‌లో పర్వా లేదనిపించినా, బౌలిం గ్‌లో మాత్రం తేలిపో యింది. మరోవైపు సమి ష్టిగా రాణించిన ఐర్లాండ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో మట్టి కరిపిం చింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకి స్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ బాబర్ అజం 57 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఆయూబ్ 45 పరుగులు, ఇఫ్తికర్ అహ్మద్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలకంగా వ్యవహ రించారు. ఐర్లాండ్ బౌలింగ్‌లో యంగ్ రెండు వికెట్లు పడగొట్టగా, ఏడెర్, వైట్ తలో వికెట్ తీసుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ జట్టు ఓటమి ఖాయమనుకున్న సమ యంలో బ్యాటర్లు సమిష్టిగా రాణించి అద్భుత విజయాన్ని అందిం చారు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో 5 వికెట్లు నష్టపోయిన ఐర్లాండ్ జట్టు 19.5 ఓవర్లలో భారీ స్కోరును చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఆండ్రీవ్‌బల్బర్నీ 55 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యారీటెక్టర్ 36 పరుగులతో అతనికి సహకరిం చాడు. చివరల్లో మ్యాచ్ ఉత్కంఠ నెలకొన్నా కాంప్ హశ్రీ ర్ 15 పరుగులు, డెలానీ 10 పరుగులు చేసి మ్యాచ్‌ను పూర్తిచేసి పాకిస్థాన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. కాగా వచ్చే నెలలో ప్రారంభం కాబోతున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ముందు ఈ మ్యాచ్‌లో ఓటమి చెందడం పాకిస్థాన్ జట్టు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని క్రికెట్ ప్రియులు భావిస్తున్నారు.



## డైమండ్ లీగ్‌లో
# భారత్‌కు రజతం

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో భారత్‌కు త్రుటిలో స్వర్ణం చేజారింది. దీంతో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారత్ జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా స్వర్ణాన్ని చేజార్చుకున్నాడు. డైమండ్ లీగ్‌లో ఈ స్టార్ ప్లేయర్ కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జవెలిన్ విసిరిన నీరజ్ రతజాన్ని సాధించాడు.
ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాడ్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానానిన కైవలసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84, 93, 86, 18, 82, 228 మీటర్ల దూరానాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు శక్తినంతా కూడదీసు కున్నాడు. ఈ క్రమంలో బల్లాన్ని విరిసిన నీరజ్, వాడ్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. ఈ విధంగా నీరజ్ స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తంగా 76.31 మీటర్ల మేర వసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. గ్రెనెడాకు చెందిన మరో ప్లేయర్ అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంలో కాంస్య పతాకాన్ని అందుకున్నాడు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు...
# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు గైర్హాజరు



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను ముగింపునకు మరో రెండు వారాల సమయమే మిగిలి ఉంది. వారంలో లీగ్ మ్యాచ్‌ల తర్వాత వారంలో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. అయితే ఈ మెగా లీగ్‌కు పలువురు క్రికెటర్లు గైర్హాజరవు తున్నారు. ప్లే ఆఫ్‌కు వెళ్లే జట్ల ఫ్రాంచైజీ లకు ప్రధానంగా దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ క్రికెటర్లు బిగ్ షాక్ ఇవ్వనున్నారు. వెస్టిండీస్ స్వదేశంలో టీ 20 సిరీస్‌ను నిర్వహిస్తోంది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో వెస్టిండీస్ మూడు టీ 20 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 23న టీ 20 తొలి మ్యాచ్, 25న రెండో మ్యాచ్, 26న సిరీస్‌లో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ మూడు మ్యాచ్‌లు జమైకాలోని సబీనా పార్క్‌లో జరుగుతాయి. అదే సమయంలో ఈ నెల 21న ఐపీఎల్ క్వాలిఫైయర్ మ్యాచ్, 22న ఎలిమినేటర్ జరుగు తుంది. ఇక 24న క్వాలిఫయర్ 2 జరగనుండగా, 26న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో వీటికి వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ప్లేయర్లు హాజరు కావడం లేదు.



# శుభమన్‌కు రూ.24 లక్షల ఫైన్

**న్యూ ఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు 24 లక్షల రూపాయల మేర ఫైన్ పడింది. స్లోగా బౌలింగ్ చేయడం వల్ల ఈ జరిమానా వేశారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడం వల్ల ఆ జట్టుకు ఈ ఐపీఎల్ 17వ సీజనులో ఫైన్‌కు గురి కావడం ఇది రెండో సారి. కెప్టెన్‌తో సహా 11 మంది ప్లేయర్లకు కూడా ఫైన్ వేశారు. అంతే కాకుండా వీరితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. జట్టులోని 11 మంది క్రికెటర్లకు 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే దాన్ని ఫైన్‌గా వేస్తారు.

## వాణిజ్యం

# మసాలా వివాదంపై స్పైసెస్ బోర్డు చర్యలు..

**ముంబై, మే 11:** ప్రపంచంలో స్వాతంత్ర్యానికి ముందునుంచే ఇండియా సుగంధద్రవ్యాలకు పెట్టింది. పేరు. అయితే తాజాగా దేశీయ స్పైస్ ఉత్పత్తి కంపెనీ లపై వచ్చిన వరుస ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా గతంలో స్పందించిన విషయం విదితమే. తాము అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అనుమతులు అందిస్తున్నట్లు ఆరోపణలను ఖండిస్తూ వివ రణ ఇచ్చింది. ఇటీవల కొన్ని దేశాల్లో భారత్ నుంచి ఎగుమతి చేయబడిన మసాలా ఉత్పత్తుల్లో కేన్సర్ కారక రసాయనం ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు వచ్చిన ఆరోపణలతో స్పైస్ బోర్డ్ అప్రమత్తమైంది. రసాయన పూరిత మైన ఉత్పత్తుల ఎగుమతిని నివారించేందుకు ఎగుమతి దారులకు సమగ్రమార్గదర్శకాలను విడుదల చేసింది. మార్గదర్శకాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడకాన్ని నివారించడం, కాలుష్యంకోసం పరీక్షించడం, సరఫరా గొలుసు అంతటా నివారణచర్యలను అమలుచేయడం వంటివి ఉన్నాయి. దీనితోపాటు రవాణా,నిల్వ, గిడ్డంగి, ప్యాకేజింగ్ మెటీ రియల్‌లో సరఫరాదారులు ఈ రసాయనాన్ని ఏస్థాయి లోనూ ఉపయోగిం చకుండా చూసుకోవాలి. సరఫరా గొలుసులోని సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల్లో ఇటిఒ, దాని మెటాబోలైట్ లేకపోవడాన్ని నిర్ధా రించడానికి ఎగుమతిదారులు తగినచర్యలు తీసుకోవాలనిపేర్కొంది. ఎగుమతిదారులు ప్రత్యా మ్నాయ స్టెరిలైజేషన్‌పద్ధతులను ఉపయోగించమని ప్రోత్స హించారు. ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తింపు కారణంగా హాంకాంగ్, సింగపూర్ ప్రసిద్ధ మసాలా బ్రాండ్‌లను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు వచ్చాయి. హాంకాంగ్, సింగపూర్‌లోని ఆహార భద్రత సంస్థలు ప్రముఖ మసాలా బ్రాండ్లు ఎండిహెచ్, ఎవరెస్ట్ విక్రయాలను నిషేధించిన తర్వాత ఈ మార్గ దర్శకాలు జారీచేయబడ్డాయి. కార్సినోజెనిక్ కెమికల్ ఇథిలీన్ఆక్సైడ్ ఉత్పత్తుల్లో గుర్తించడంతో ఉత్పత్తులను స్టోర్ల నుంచి రీకాల్‌చేశారు. ఎండిహెచ్ బ్రాండ్‌కు చెందిన మద్రాస్‌కర్రీపౌడర్, సాంబార్ మసాలా మిక్స్‌డ్ మసాలాపౌడర్, ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా ఉత్పత్తు లను ప్రజలు కొనుగోలు చేయవద్దని హాంకాంగ్‌లోని సెంటర్‌ఫర్ ఫుడ్‌సేఫ్టీ వినియోగదారు లకు ఇప్పటికే సూచించింది.

# ఓపెన్‌ఏఐతో ఆపిల్ జట్టు!

**వాషింగ్టన్, మే 11:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అన్ని పరికరాల్లోకి చేరుతోంది. ఇప్పటికే కొన్ని దిగ్గజ సంస్థలు తమ పరికరాల్లో ఏఐ సాంకేతికతను తీసుకొచ్చాయి. అనేక కంపెనీలు కొత్తగా లాంచ్ చేసిన మొబైల్‌నసలో ఏఐ ఫీచర్లను అందించాయి. తాజాగా ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ కూడా కొత్తగా తీసుకు రానున్న ఐఒఎస్ 18లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా చాట్‌జిపిటి సంస్థ ఓపెన్‌ఏఐతో ఒప్పందం కుదుర్చుకో నుంది. ఈ యేడాది చివరికి ఆపిల్ ఆవిష్కరించనున్న ఐఫోన్ 16 సిరీస్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. మార్కెట్లోకి విడుదలైన గూగుల్ పిక్సెల్ 8, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్‌లు ఏఐ ఆధారిత టూల్స్, యాప్‌లతో వచ్చాయి. ఆపిల్ మాత్రం ఈ విషయంలో వెనుకంజలో ఉంది. ఐఒఎస్ 18తో ఆ లోటు తీర్చనుంది. దీని కోసం ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ తాజా ఒప్పందం దాదాపుగా ఖరారైనట్లు విషయం తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ ఒక కథనం వెలువడింది. గూగుల్ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమినికి లైసెన్స్ ఇవ్వాలని




ఆల్ఫాబెట్‌తో చర్చలు జరిపింది. అయితే చర్చలు ఇంకా కొనసాగు తూనే ఉన్నాయి. ఒప్పందానికి దారి తీయలేదు. ఇక త్వరలో ఏఐ ఫీచర్ల ను ప్రవేశ పెట్టాలన్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐతో ఒప్పందం ఖరార య్యేందుకు అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఆపిల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టిమ్ కుక్ తాను కూడా వ్యక్తిగతంగా చాట్‌జిపిటిని ఉపయోగిస్తానని గతంలో చెప్పిన విష యం విదితమే. రానున్న రోజుల్లో ఆపిల్ ఉత్పత్తుల్లో ఏఐ ఆధారిత

# అక్షయ తృతీయ అదుర్స్..

**రికార్డు స్థాయి ధరలు ఉన్నా తగ్గని పసిడి సేల్స్**

**ముంబై, మే 11:** బంగా రం ధరలు రికార్డుస్థాయిలో పలుకుతున్నా, అక్షయతృతీయ అమ్మకాలు మాత్రం ప్రభావితం కాలేదు. గత యేడాదితో పోలిస్తే గోల్డ్ రేటు 15-17శాతం ఎక్కువ గా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు బాగానే జరిగాయని దేశీయ రిటైల్ నగల వ్యాపారు లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ సారి అక్షయ తృతీయకు గోల్డ్ సేల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని, ముఖ్యంగా తెలంగాణ తది తర దక్షిణాది రాష్ట్రాల్లో పుత్తడి విక్రయాలు పెద్దఎత్తున నమోదై నట్లు అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా తెలిపారు. ఈ సారి తులం పసిడి రూ.71వేలు పలుకగా, గత యేడాది ఇదే సమయంలో రూ.60వేలుగానే ఉన్నది. కాగా గురువారం నుంచి చూస్తే బంగారం ధర 10 గ్రాములు రూ.800 పెరిగిందని, ఇది అమ్మకాలను 5-7 శాతం దెబ్బ తీసిందన్న అభిప్రాయాన్ని మెహ్రా వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఓవరాల్‌గా ఈ సారి సేల్స్ అంచనాలకు మించే జరిగాయని మెజారిటీ వ్యాపారులు చెబుతుండ డం విశేషం. అయితే ఉత్తరాది, మిగతా రాష్ట్రాల్లో తేలికపాటి ఆభరణాలకు ఆదరణ ఉన్నదన్నారు. ఈ సారి అమ్మకాలపై ధరల ప్రభావం లేదని అన్నారు. ఇదిలా ఉండ గా, శనివారం ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,850గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710కి చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. విజయవాడలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. చెన్నైలో బంగారం ధర రూ.73,860గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710గా ఉంది. ముంబైలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700లుగా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. ఈ నేపథ్యంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. శనివారం ఏకంగా రూ.2500 పెరిగి రూ.87,800లకు చేరుకున్నాయి. క్రితం ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.85,300లుగా ఉండ గా, ఈ పెరుగుదలతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.87,800 లుగా ఉంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.91,300 లుగా, ముంబైలో రూ.87,800లుగా, బెంగళూరులో రూ.87,100గా, కోల్‌కతాలో రూ.87,800లుగా, చెన్నైలో రూ.91,300లుగా ఉన్నాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.